మాయ తన ప్రభావము చేత బలాత్కారముగా
మోహ పెట్టుచున్నది. సృష్టించుచున్నది. ॥౫౬॥ ఆమె నే
ప్రసన్నయయి మనుష్యులకు ముక్తికై వరము నిచ్చుచున్నది ఆమె నే
సనాతనమైనది ఆమె నే పరబ్రహ్మ జ్ఞానమునకు హేతురాలు ॥ ౫౭॥
సంసారబంధమునకు హేతురూపమైన సర్వేశ్వరేశ్వరియు నామెయై
యున్నది॥౫౮॥(సురథ)రాజుపలికెను॥ ౫౯॥హే భగవన్ యెవరిని మీరుమ
హామాయయని చెప్పుచున్నారో ఆదేని యెవరు॥౬౦॥హే ద్విజ ఆమెయె







మూలమ్.

తయావిసృజ్యతే విశ్వంజగదేతచ్చరాచరం - ఓం.........||౫౬||
ఓం.........సైషాప్రసన్నావరదా - నృణాంభవతి ముక్తయే -
సావిద్యాపరమాముక్తేర్హేతుభూతాసనాతనీ-ఓం......||౫౭||
ఓం.........సంసారబంధహేతుశ్చసైవసర్వేశ్వరేశ్వరీ-ఓం...||౫౮||
ఓం.........రాజోవాచ - ఓం.........||౫౯|| ఓం.........భ
గవన్కాహిసాదేవి - మహామాయేతియాంభవాన్-ఓం......||౬౦||
ఓం.........బ్రవీతికథముత్పన్నాసాకర్మాస్యాశ్చకింద్విజ - య
త్ప్రభావాచసాదేవీ - యత్స్వరూపాయదుద్భవా-ఓం ......||౬౧||
ఓం......... తత్సర్వంశ్రోతుమిచ్ఛామిత్వత్తోబ్రహ్మవిదాంవర -
ఓం.........||౬౨|| ఓం.........ఋషిరువాచ-ఓం......||౬౩||
ఓం.........నిత్యైవసాజగన్మూర్తి స్తయాసర్వమిదంతతమ్ -
ఓం.........||౬౪|| ఓం.........తథాపితత్సముత్పత్తిర్బహుధా
శ్రూయతాంమమ - దేవానాంకార్యసిద్ధ్యర్థమావిర్భవతిసాయదా -
ఓం......... ||౬౫|| ఓం.........ఉత్పన్నేతితదాలోకేసానిత్యా
ప్యభిధీయతే - యోగనిద్రా యదావిష్ణుర్జగత్యేకార్ణవీకృతే

తాత్పర్యము.

టులనుత్పన్నమైనది ఆమెపనియేమియెటువంటి ప్రభావముగలదేని ఆమె స్వరూపమెట్టిది యెక్కడనుండి యుద్భవమయినది||౬౧|| హే బ్రహ్మవిద శ్రేష్ఠా అదిసంపూర్ణముగా నీవల్లవినగోరుచున్నాను||౬౨|| ఋషిపలికెను||౬౩|| ఆమెనిత్యురాలు ఆమెనుండి యీజగత్తయావత్తున్న (సృష్టించబడినది) ||౬౪|| అయినను ఆమెయొక్క యుత్పత్తిని పలువిధములుగా నావల్లవినుము. దేవతుల కార్యసిద్ధికొరకుపుట్టుచున్నది||౬౫|| లోకమున నామెపుట్టినను నామె నిత్యురాలు కల్పాంతమున (జల) ప్రళయసమయమందువిస్తీర్ణమైన శేషతల్పమున భగవంతుడైన విష్ణుమూర్తినిద్రించుచుండగా యిద్దరుఘోరరాక్షసులు మధుకైటభనామములతోవిఖ్యాతిజెందినవారలు||౬౬||౬౭|| విష్ణుదేవునికర్ణమలమునబుట్టి బ్రహ్మదేవునిచంపుటకై యత్నించిరి - బ్రహ్మదేవుడు విష్ణునాభికమలమునన్నవాడయి||౬౮|| భయంకరమయిన యారాక్షసులనున్ను - నిద్రించుచున్న విష్ణుమూర్తినిన్ని చూచి నిశ్చలమనస్సుతో యోగనిద్రారూపమైన మహామాయను (విష్ణుమూర్తియొక్క మేలుకొనకొరకు) స్తుతించెను||౬౯|| విష్ణుమూర్తినేత్రములే ఆలయముగా చేసు







మూలమ్.

ఓం.........||౬౬|| ఓం.........అస్త్రీర్య శేషమభజత్కల్పాంతేభగనాత్ప్రభుః - తదాద్వావ సురౌఘోరౌవిఖ్యాతౌమధుకైటభౌ ఓం......... ||౬౭|| ఓం.........విష్ణుకర్ణమలోద్భూతౌహంతుం బ్రహ్మాణముద్యతౌ - సనాభికమలేవిష్ణోస్థితో బ్రహ్మాప్రజాపతిః ఓం.........||౬౮|| ఓం.........దృష్ట్వాతావసురావుగ్రౌప్రసుప్తంచజనార్దనం - తుష్టావయోగనిద్రాంతామేకాగ్రహృదయస్థితః - ఓం.........||౬౯|| ఓం......... విబోధనార్థాయహరేర్హరి నేత్రకృతాలయాం - విశ్వేశ్వరీంజగద్ధాత్రీంస్థితిసంహారకారిణీం- ఓం .... ||౭౦|| ఓం ....స్తౌతినిద్రాంభగవతీంవిష్ణోరతులతేజసః ఓం.........||౭౧|| ఓం .... ****బ్రహ్మో వాచ - ఓం .... |౭౨| ఓం......... త్వంస్వాహాత్వంస్వధాత్వంహివషట్కారఃస్వరాత్మికా- ఓం.........||౭౩||ఓం...... సుధాత్వమక్షరేనిత్యేత్రిధామాత్రాత్మికాస్థితా - అర్ధమాత్రాస్థితానిత్యాయానుచ్చార్యావిశేషతః- ఓం...... ||౭౪|| ఓం...... త్వమేవసంధ్యా సావిత్రీ -త్వందేవీ జననీపరా - త్వయైతద్ధార్యతేవి

తాత్పర్యము.

వున్నటువంటిన్ని జగత్తునుధరించినటువంటిన్ని - పాలించుటకు - సంహరించుటకు హేతువైనటువంటిన్ని - యోగనిద్రయనుసమాన రహితమైన తేజస్సునుగల విశ్వేశ్వరిని (స్తుతించెననియన్వయము) ||౭౦||౭౧| బ్రహ్మపలికెను|౭౨| యాగాదులయందు మంత్రరూపిణివైన స్వాహాదేవివినీవు - శ్రాద్ధాదులయందు స్వధారూపిణివి (నీవు) యజ్ఞములలో దేవతలయాహ్వానము చేయుటకు మంత్రరూపమైన వషట్కారమునీవ - స్వరాత్మికవునీవ - అర్ధమాత్రాత్మికవునీవ |౭౩| నీవమృతరూపిణివి - క్షరరహితవు - నిత్యవు - త్రిమాత్రస్వరూపిణివి - నిన్నువర్ణించ యెవరికశక్యమగును|౭౪| సంధ్యాస్వరూపిణివి నీవ - సావిత్రీరూపిణివీవి - హేదేవి - నీవు పరాజననివి - యీజగత్తు నీచేత నేధరించబడుచున్నది నీవల్లనేయీజగత్తు సృష్టించబడుచున్నది ||౭౫|| సర్వకాలములయందును - యిదినీచేతనే పాలించబడుచున్నది - నీవుఅంతమునలయమునుచేయుచున్నావు - సృష్టికాలమున సృష్టిరూపిణివి - పాలనసమయమున స్థితిరూపిణివినీవ ||౭౬|| అప్రకా ...లయస్వరూపిణివి - హేజగన్మయి - మహా




మూలమ్.

త్వయైతత్సృజ్యతేజగత్ - ఓం......... ॥౭౫॥ ఓం.........
త్వయైతత్పాల్యతేదే విత్వమత్స్యంతేచ సర్వదా-విసృష్టౌసృష్టిరూపా
త్వంస్థితిరూపాచపాలనే - ఓం......... ॥౭౬॥ ఓం.........
తథాసంహృతిరూపాంతే - జగతోస్యజగన్మయె - మహావిద్యా మహా
మాయా - మహామేధామహాస్మృతిః- ఓం................ ॥
౭౭ ॥ ఓం.........మహామోహా చభవతి మహాదేవీ మహాసురీ-ప్రకృతి
స్త్వంచసర్వస్య గుణత్రయవిభావినీ- ఓం .... ॥ ౭౮ ॥
ఓం.........కాళరాత్రి మహారాత్రి మోహరాత్రిశ్చదారుణా-
త్వంశ్రీస్త్వమీశ్వరీత్వంహ్రీ స్త్వంబుద్ధిర్బోధలక్షణా- ఓం......
॥౭౯॥ ఓం.........లజ్జాపుష్టి స్తథాతుష్టిః త్వంశాంతిః క్షాంతిరేవచ-
ఖడ్గినీశూలినీఘోరా - గదినీచక్రిణీతథా- ఓం .... ॥ ౮౦ ॥
ఓం.........శంఖినీచాపినీ బాణ భుశుండీపరిఘాయుధా- సౌమ్యా
సౌమ్యతరాశేష సౌమ్యేభ్య స్త్వతిసుందరీ- ఓం......... ॥ ౮౧ ॥
ఓం.........పరాపరాణాంపరమాత్వ మేవపరమేశ్వరీ - యచ్చకించి
త్క్వచిద్వస్తు సదసద్వాఖిలాత్మకే - ఓం .... ॥ ౮౨ ॥

తాత్పర్యము.

విద్యవు - మహామాయవు - మహామేధవు - మహాస్మృతివినీవ ॥౭౭।
మహామోహవు - మహాదేవివి - మహాసురివి - సమస్తమైన వారిప్ర
కృతిరూపిణివినీవ - త్రిగుణాత్మికవునీవ ॥౭౮॥ కాళరాత్రి - మహా
రాత్రి - మోహరాత్రి - దారుణరాత్రులునీవ - నీవులక్ష్మీరూపిణివి-
ఈశ్వరివినీవు - లజ్జారూపిణివినీవు - మంత్రస్వరూపిణివినీవు - బుద్ధి
యుబోధ లక్షణములునీవ ॥౭౯॥ శిగ్గు - పుష్టి - తుష్టి - శాంతి
క్షాంతులునీవ - ఖడ్గము శూలము - భయంకరమైనగదా చక్రములు
ధరించినదానవు ॥౮౦॥ శంఖము - ధనస్సు - బాణ - భుశుండీ-
పరిఘాయుధములు ధరించినదానవు - సుందరవేంగ్యరూపిణివినీవు -
సంపూర్ణ సుందరవస్తువులలో అతిసుందరరూపిణివినీవ ॥౮౧॥ పరాశక్తి
వినీవు - పరాశక్తులలో శ్రేష్టురాలవునీవు- పరమేశ్వరివినీవు - హేఅ
ఖిలాత్మకేసదసత్తులలో కించిన్మాత్రమైనను నఖిలరూపిణివినీవ ॥౮౨॥
అసదసద్వస్తువులకేశక్తిగలదో నాశక్తివి నీవుగన్కు దేనిని స్తుతిచేయ
నగును - యేనిచేతయెవడు జగత్సృష్టి - స్థితి- లయకారణభూతుడో
వాడు నీవగుదువు ॥౮౩॥ ఆ (విష్ణుమూర్తిన్ని) నిద్రావశుడయ్యెను-





మూలమ్.

ఓం......... తస్యసర్వస్యయాశక్తిః సాత్వంకింస్తూయసేసదా - యయాత్వయా జగత్స్రష్టా జగత్పాత్యత్తియోజగత్ - ఓం......... ॥౭౩॥ ఓం......... సోపినిద్రావశంనీతః - కస్త్వాంస్తోతుమిహేశ్వరః విష్ణుః శరీరగ్రహణమహమీశానఏవచ - ఓం.........॥౭౪॥ ఓం.........కారితాస్తేయతోతస్త్వాం కస్తోతుం శక్తిమాన్భవేత్ - సాత్వమిత్థంప్రభావైస్వై- రుదారైర్దేవిసంస్తుతా - ఓం.........౭౫ ఓం.........మోహయైతౌ దురాధర్షా- వసురౌమధుకైటభౌ - ప్రబోధంచ జగత్స్వామీ-నీయతామచ్యుతోలఘు - ఓం......౭౬॥ ఓం.........బోధశ్చక్రియ తామస్య హంతుమేతౌ మహాసురౌ ఓం.........* * * * ॥ ౭౮ ॥ ఓం.........ఋషిరువాచ - ఓం.........॥ ౭౭ ॥ ఓం.........ఏవంస్తుతాతదాదేవీ తామసీ తత్రవేధసా - ఓం.........॥ ౭౯॥ ఓం.........విష్ణోః ప్రబోధ నార్థాయ నిహంతుంమధుకైటభౌ - నేత్రాస్య నాసికాబాహు హృదయేభ్యస్తథోరసః - ఓం.........॥ ౮౦॥ ఓం.........నిర్గమ్యదర్శనేతస్థౌ బ్రహ్మణోవ్యక్తజన్మనః - ఉత్తస్థౌచ జగన్నాథస్త

తాత్పర్యము.

గన్క-నీ స్తుతిచేయుటకు యెవరుసమర్థులు - విష్ణుమూర్తియు - నేను - ఈశ్వరుడును - శరీరధారులము - నిన్ను స్తుతించుటకు యెవరికిశక్తిగలదు నీయొక్క- మహాత్మ్య ప్రభావముచే యీ స్తుతిచేయబడెను ॥౭౪॥౭౫॥ అసాధ్యులయిన యీమధుకైటభరాక్షసులను మోహపెట్టుము - జగత్కర్తయైనవిష్ణుమూర్తిని శీఘ్రముగా మేలుకొలుపుము ॥ ౭౬ ॥ యీ రాక్షసులను చంపుటకై పురికొలుపుము ॥ ౭౮ ॥ ఋషిపలికెను ॥౭౭॥ యీ ప్రకారము యోగనిద్రామహామాయ బ్రహ్మచేత స్తుతి చేయబడినదై ॥౭౯॥ విష్ణుమూర్తిని మేలుకొలుపుటకును - మధుకైటభులను చంపుటకును - నేత్ర - ఆస్య - నాసికా - బాహు హృదయ - వక్షస్థలములనుండి ॥ ౮౦ ॥ తనపుట్టువుతనకు తెలియని బ్రహ్మకు దర్శనమిచ్చుటకై బైలువెడలినిలిచెను - ఆమహామాయ వలన విడువబడినవాడయి విష్ణుమూర్తి మేలుకొనెను ॥౮౧॥ అతివీర్య పరాక్రమవంతులై - దుష్టులైనమధుకైటభులను - జలప్రళయముననే తనశయ్యనుంచిచూచెను ॥ ౮౨ ॥ క్రోధముచే రక్తనేత్రములు గలిగి బ్రహ్మదేవుని భక్షించుటకై యత్నించెడువారిని (చూచి) లేచిపిమ్మట




మూలమ్.

యామున్తో జనార్దనః - ఓం.........॥ ౯౧ ॥ ఓం.........ఏకార్ణ
వేహిశయనాత్తతః సదదృశేచతౌ - మధుకైటభౌ దురాత్మానా వతి
వీర్యపరాక్రమౌ-ఓం.........॥౯౨॥ ఓం.........క్రోధర క్తేక్షణా
వత్తుం - బ్రహ్మణంజనితోద్యమౌ - సముత్థాయతతస్తాభ్యాంయు
యుధేభగవాన్ హరిః - ఓం.........॥ ౯౩ ॥ ఓం.........పంచ
వర్షసహస్రాణి బాహుప్రహరణో విభుః - తావప్యతిబలోన్మత్తా
మహామాయావిమోహితౌ - ఓం.........॥ ౯౪॥ ఓం.........
ఉక్తవంతౌవరోస్మత్తో వ్రియతా మితికేశవం-ఓం.........॥ ౯౫॥
ఓం...........శ్రీభగవానువాచ ఓం - ....॥ ౯౬॥
ఓం......భవేతామద్యమేతుష్టౌమమవధ్యావుభావపి - ఓం...॥౯౭॥
ఓం......కిమన్యేనవరేణాత్ర ఏతావద్ధివృతంమయా - ఓం...॥౯౮॥
ఓం.........ఋషిరువాచ - ఓం.........॥౯౯॥ ఓం.........
వంచితాభ్యామితితదా - సర్వమాపోమయంజగత్-ఓం...॥౧౦౦॥
ఓం.........విలోక్యతాభ్యాంగదితో భగవాన్ కమలేక్షణః - ఆ
వాంజహినయత్రోర్వీసలిలేనపరిప్లుతా ఓం .... ॥౧౦౧॥

తాత్పర్యము.

వారిరువురతో విష్ణుమూర్తి యుద్ధముచేసెను ॥౯౩॥ అయిదువేల సం
వత్సరములు విష్ణుమూర్తి బాహు యుద్ధముచేసెను బలముచేత నున్మత్తు
లయిన మధుకైటభులు మహామాయచే మోహింపబడిన వారలయి
॥౯౪॥ మావద్దవరముగోరుమని విష్ణుమూర్తినిగూర్చి పలికిరి ॥ ౯౫॥
విష్ణుమూర్తి పలికెను ॥౯౬॥ మీరుసంతోషించినవారలయితిరేని -
నాచేమీరువధింపబడుదురుగాక ॥౯౭॥ యింతమాత్రమునాచేకోరబడి
నది - యితరవరముచే నాకయేమిప్రయోజనము ॥౯౮॥ ఋషిపలికెను
॥౯౯॥ అప్పుడువిష్ణుమూర్తిచేవంచింపబడినవారలయి- జగత్తుసర్వము
న్ను - జలమయమగుటచూచివిష్ణుమూర్తితో జలములేనిచోట మ
మ్మును చంపుమనిపలికిరి ॥౧౦౦-౧౦౧॥ ఋషిపలికెను ॥౧౦౨॥ శంఖ
చక్రగదాధరుడయిన భగవంతునిచేన రేయని పలుకబడి) వారిరువురిశిర
స్సులను - తనతొడయందు - చక్రముచే ఛేదించెను ॥౧౦౩॥ యీప్ర







మూలమ్.

ఓం.........ఋషిరువాచ - ఓం...... ॥౧౦౨॥ ఓం.........
తథేత్యుక్త్వాభగవతాశంఖచక్రగదాభృతా - కృత్వాచక్రేణవైఛిన్నే జఘనేశిరసీతయోః - ఓం .... ॥౧౦౩॥ ఓం.........
ఏవమేషాసముత్పన్నాబ్రహ్మణాసంస్తుతాస్వయమ్ - ప్రభావమస్యాదేవ్యాస్తుభూయఃశృణువదామితే - ఓం .... ॥౧౦౪॥
ఇతిశ్రీ.........॥ఉవాచ॥ ౧౪ ॥ అర్థాణి ౨౪ - శ్లోకాని-౬౬-
ఏవం ౧౦౪ ఆద్యతః॥

తాత్పర్యము.

కారము బ్రహ్మచేస్తుతించబడి- దేవిస్వయముత్పన్నమైనది - దేవియొక్క ప్రభావము - యింకనుచెప్పుచున్నానువినుము॥౧౦౪॥

అథ మధ్యమ చరితమ్

ఓం నమశ్చణ్డికాయై ॥ అస్యశ్రీమహాలక్ష్మీ ద్వితీయచరిత్రస్య - విష్ణుఋషిః - ఉష్ణిక్ఛందః - శ్రీమహాలక్ష్మీదేవతా - శాకంబరీశక్తిః - దుర్గాబీజం - వాయుస్తత్వం - మహాలక్ష్మీప్రీత్యర్థేజపేవినియోగః - ఓం విష్ణ్వృషయేనమః శిరసి - ఓం ఉష్ణిక్ఛందసేనమః ముఖే - ఓం మహాలక్ష్మీదేవతాయైనమః హృదయే - ఓం శాకంబరీశక్త్యైనమః దక్షిణస్తనే - ఓం దుర్గాబీజాయనమః వామస్తనే




శ్లో॥ అక్షస్రక్పరశూగదేషుకులిశం - పద్మంధనుఃకుండికాం - దం
డంశక్తిమసించచర్మజలజం ఘంటాసురాభాజనం - శూలంపాశ
సుదర్శనంచదధతీం - హస్తైఃప్రవాళప్రభాం - సంసేవేదిభమ
ర్దనీమిహసదా - లక్ష్మీంసరోజస్థితాం॥

శ్రీ మహాలక్ష్మి.

శ్లో॥ శ్రియంసమస్తైరధివాసభూతాం - మహానులక్ష్మీంధరణీంధరా
ణాం - అనాదిమాదింపరమార్థరూపాం - త్వాంసర్వయోనిం
శరణంప్రపద్యే॥ సర్వాశ్రయాం సర్వజగన్నివాసాం - శ్రీమన్మ
హాలక్ష్మిమనాదిదేవీం - శక్తిస్వరూపాంచశివస్వరూపాం - త్వాం
సర్వయోనిం శరణంప్రపద్యే॥




ఓం వాయుతత్త్వాయనమః హృది - న్యసేత్ । అక్షస్రక్పరశూగదేషుకులిశం పద్మంధనుఃకుండికాం - దండంశక్తిమసించచర్మజలజం ఘంటాంసురాభాజనమ్ - శూలంపాశసుదర్శనంచదధతీం - హస్తైఃప్రవాళప్రభాం - సంసేవేదిభమర్దినీమిహసదా లక్ష్మీంసరోజస్థితామ్॥

ఓం నమశ్చండికాయై॥

మూలమ్.

ఓం.........ఋషిరువాచ - ఓం.........॥౧॥ ఓం.........
దేవాసురమభూద్యుద్ధం పూర్ణమబ్దశతంపురా - మహిషేఽసురా
ణామధిపే దేవానాంచపురందరే - ఓం......... ॥౨॥
ఓం......... తత్రాసురైర్మహావీర్యైర్దేవసైన్యంపరాజితం -
జిత్వాచ సకలాన్దేవానింద్రోఽభూన్మహిషాసురః - ఓం......... ॥౩॥
ఓం.........తతఃపరాజితాదేవాః - పద్మయోనింప్రజాపతిం - పుర
స్కృత్యగతాస్తత్ర - యత్రేశగరుడధ్వజౌ - ఓం.........॥ ౪ ॥
ఓం.........యథావృత్తంతయోస్తద్వన్మహిషాసురచేష్టితం - త్రి
దశాఃకథయామాసు ర్దేవాభిభవవిస్తరమ్ ॥ ఓం......... ॥ ౫ ॥
ఓం.........సూర్యేంద్రాగ్న్యనిలేందూనాం యమస్యవరుణస్యచ -
అన్యేషాంచాధికారాన్సస్వయమేవాధితిష్ఠతి - ఓం......... ॥౬॥

తాత్పర్యము.

ఋషి పలికెను ॥౧॥ పూర్వము నిండునూరు సంవత్సరములు రాక్ష
సాధిపతియైన మహిషాసురునకును దేవాధిపతియైన యింద్రునకును
యుద్ధముజరిగెను ॥౨॥ ఆయుద్ధమున మహాబలవంతులయినరాక్షసుల
చేత దేవతాసైన్యము గెలువబడెను-మహిషాసురుడుసకలదేవతులను గెలచి
ఇంద్రత్వము వహించెను॥౩॥ పిమ్మట ఓడిపోయిన దేవతులు పద్మసం
భూతుడయిన బ్రహ్మదేవునిముందిడుకొని శివమాధవులుండు స్థలము
నకరిగిరి ॥ ౪ ॥ మహిషాసురుని చేష్టలును - అక్కడజరిగిన వృత్తాంత
మును- సవిస్తరముగా దేవతలునుడివిరి (గద్య) ॥ ౫ ॥ సూర్య- ఇంద్ర
అగ్ని- వాయు- చంద్రమా- యమవరుణులయొక్కయు - యితర
యధికారములన్ని - తానే పొందియున్నవాడు ॥ ౬ ॥ దురా
త్ముడయిన మహిషాసురునిచే దేవగణములు యావత్తున్ను - స్వర్గము




మూలమ్.

ఓం........స్వర్గాన్నిరాకృతాస్సర్వే తేనదేవగణాభువి- విచరం
తియథామర్త్యా మహిషేణదురాత్మనా - ఓం........ ॥ ౬ ॥
ఓం........ఏతద్వఃకథితంసర్వమమరారివిచేష్టితం - శరణంవః ప్ర
పన్నాస్మో వధస్తస్యవిచింత్యతాం - ఓం........ ॥ ౭ ॥
ఓం........ఇత్థంనిశమ్యదేవానాం వచాంసిమధుసూధనః - చకార
కోపంశంభుశ్చ భృకుటీకుటిలాననౌ - ఓం........ ॥ ౮ ॥
ఓం........తతోతికోపపూర్ణస్య చక్రిణోవదనాత్తతః - నిశ్చకార
మహత్తేజోబ్రహ్మణః శంకరస్యచ - ఓం........ ॥ ౧౦ ॥
ఓం........అన్యేషాంచైవదేవానాం శక్రాదీనాంశరీరతః - నిర్గ
తంసుమహత్తేజ స్తచ్చైక్యంసమగచ్ఛత - ఓం........ ॥ ౧౧ ॥
ఓం........అతీవతేజసఃకూటం జ్వలంతమివ పర్వతం - దదృ
శుస్తే సురాస్తత్రజ్వాలా వ్యాప్త దిగంతరం - ఓం........ ॥ ౧౨ ॥
ఓం........అతులంతత్రతత్తేజః సర్వదేవశరీరజం - ఏకస్థంత
దభూన్నారీ - వ్యాప్తలోకత్రయంత్విషా - ఓం........ ॥ ౧౩ ॥
ఓం........యదభూచ్ఛాంభవం తేజస్తే నాజాయతతన్ముఖం -

తాత్పర్యము.

నుంచి వెళ్లగొట్టబడినవారయి భూమియందు సంచరించుచున్నారు ॥ ౬ ॥ అమరారియైన మహిషాసురునిచేష్టలు యావత్తును మీతోచెప్పకొంటిమి - మేము శరణుచొచ్చియున్నాము - గనుక వానివధచింతించతగ్గది ॥ ౭ ॥ యీప్రకారముగా దేవతులవచనములు శివమాధవులు విని బొమలుముడివేసిన ముఖముతో క్రోధులయిరి ॥ ౮ ॥ అప్పుడతి కోపపూర్ణులయిన-శివ- మాధవ- బ్రహ్మ- ముఖములనుండి మహత్తరమైన తేజస్సొకటి ప్రభవించెను ॥ ౧౦ ॥ ఇంద్రుడు మొదలయిన యితరదేవతుల శరీరమునుండి దివ్యమైన ఒకతేజస్సు వెడలి ఆమహత్తరమైన తేజస్సు నంమైక్యమయ్యెను ॥ ౧౧ ॥ అతిజ్వాలలచే సర్వదిశలు వ్యాపించి పర్వతసమముగావెలిగెడు తేజఃపుంజమును దేవతులుచూచిరి ॥ ౧౨ ॥ సమస్త దేవతాశరీరములనుంచి యుద్భవించిన యీ తేజస్సు సమానరహితమైనదిగా నుండి త్రిలోకములయందు వ్యాపించిన కాంతితో ఒక స్త్రీరూపమయ్యెను । ౧౩ ॥ శంభునివల్లబుట్టిన తేజస్సుచే నాస్త్రీయొక్క ముఖముగలిగెను-యమ తేజస్సుచే కేశములును - విష్ణుతేజస్సుచే బాహువులును - (గలిగెను)

మూలమ్.

యామ్యేనచాభవన్కేశా బాహవో విష్ణుతేజసా-ఓం........||౧౪|
ఓం......... సౌమ్యేన స్తనయోర్యుగ్మం మధ్యంచైంద్రేణచా
భవత్ - వారుణేనచజంఘోరూనితంబస్తేజసాభువః - ఓం...||౧౫||
ఓం.........బ్రహ్మణస్తేజసా పాదౌ తదంగుళ్యోర్కతేజసా -
వసూనాంచ కరాంగుళ్యః కౌబేరేణచనాసికా - ఓం......||౧౬||
ఓం........తస్యాస్తుదంతాః సంభూతాః ప్రాజాపత్యేనతేజసా-
నయనత్రితయంజజ్ఞే తథా పావకతేజసా - ఓం.........|| ౧౭||
ఓం.........భ్రువౌచసంధ్యయోస్తేజః శ్రవణావనిలస్యచ - అన్యే
షాంచైవ దేవానాం సంభవస్తేజసాంశివా - ఓం.........||౧౮|
ఓం.........తతస్సమస్తదేవానాం తేజోరాశిసముద్భవామ్- తాం
విలోక్యముదంప్రాపు రమరామహిషార్దితాః-ఓం......||౧౯||
ఓం.........శూలంశూలాద్వినిష్కృష్యదదౌతస్యైపినాకధృత్ -
చక్రంచదత్తవాన్కృష్ణః సముత్పాట్యస్వచక్రతః-ఓం......||౨౦||
ఓం.........శంఖంచవరుణశ్శక్తిందదౌ తస్యైహుతాశనః- మారు
తోదత్తవాన్ చాపం బాణపూర్ణేతథేషుధీ ......||౨౧||

తాత్పర్యము.

||౧౪|| చంద్రుని తేజస్సుచే నడుమును - వరుణతేజస్సుచే జానుజంఘ
లును - పృథ్వితేజస్సుచే పిరుదులును గలిగెను ||౧౫|| బ్రహ్మతేజ
స్సుచే పాదములును సూర్యతేజస్సుచే పాదాంగుళములును - దిక్పా
లకతేజస్సుచే కరాంగుళములును - కుబేరతేజస్సుచే నాసికయును
(గలిగెను) ||౧౬|| ప్రజాపతితేజస్సుచే నాపెదంతములును-పిమ్మట
అగ్ని తేజస్సుచే నేత్రములు - పుట్టెను ||౧౭|| సంధ్యలయొక్క తేజ
స్సుతే కనుబొమలును - వాయుతేజస్సుచే - చెవులును - యితర
దేవతులయొక్క తేజస్సులతో దేవియుత్పన్నమయ్యెను ||౧౮||
పిమ్మట సమస్తదేవతా సముద్భవమైన తేజఃపుంజముచే నుద్భవించిన
(దేవిని) చూచి మహిషాసురునిచే ఓడిపోయిన దేవతలు సంతోషిం
చిరి ||౧౯|| శంభుడు తనత్రిశూలమువల్ల త్రిశూలము పుట్టించి యా
దేవికనిచ్చెను - విష్ణుమూర్తి తనచక్రమువల్ల చక్రముపుట్టించి
యిచ్చెను|| ౨౦ || వరుణుడు శంఖమునున్ను-అగ్ని శక్తియను యాయు
ధము - వాయువు ధనస్సును- తూణీరద్వయమును యిచ్చెను | ౨౧ ||
...ండి వజ్రాయుధమును - సహస్రాక్షుడు




మూలమ్.

ఓం........వజ్రమింద్రః సముత్పాట్య కులిశాదమరాధిపః - దదౌ
తస్యై సహస్రాక్షో ఘంటామైరావతాద్గజాత్ - ఓం........॥౨౨॥
ఓం........ కాలదండాద్యమోదండం పాశంచాంబుపతిర్దదౌ -
ప్రజాపతిశ్చాక్షమాలాం దదౌ బ్రహ్మకమండలుమ్-ఓం......॥౨౩॥
ఓం........సమస్తరోమకూపేషు నిజరశ్మీన్దివాకరః - కాలశ్చదత్త
వాన్ఖడ్గం తస్యాశ్చర్మచనిర్మలం - ఓం .... ॥ ౨౪ ॥
ఓం........క్షీరోదశ్చామలంహారమజరేచతథాంబరే - చూడా
మణింతథాదివ్యం కుండలేకటకానిచ - ఓం .... ॥ ౨౫ ॥
ఓం........అర్ధచంద్రంతథాశుభ్రం కేయూరాన్సర్వబాహుషు -
నూపురౌవిమలౌతద్వద్గ్రైవేయకమనుత్తమం - ఓం........ ॥౨౬॥
ఓం........అంగులీయకరత్నానిసమస్తాస్వంగులీషుచ - విశ్వక
ర్మాదదౌతస్యై పరశుంచాతినిర్మలం - ఓం........ ॥ ౨౭ ॥
ఓం........ అస్త్రాణ్యనేకరూపాణితథాఽభేద్యంచదంశనమ్ - అ
మ్లానపంకజమాలాంశిరస్యురసిచాపరాం - ఓం........ ॥౨౮॥
ఓం........అదదజ్జలధిస్తస్యైపంకజంచాతిశోభనం - హిమవా

తాత్పర్యము.

ఐరావతముసుండి ఘంటయును యిచ్చిరి ॥ ౨౨ ॥ యమధర్మరాజు
కాలదండమునుండి కాలదండమును - వరుణుడుత్రాడును - ప్రజాపతి
జపమాలయును బ్రహ్మదేవుడు కమండలువును యిచ్చిరి ॥ ౨౩ ॥
సూర్యుడు తనతేజస్సును దేవియొక్క- సమస్తరోమకూపములయందు
నిలిపెను కాలుడుఖడ్గమును - నిర్మలమయిన డాలునుయిచ్చిరి ॥ ౨౪ ॥
పాలసముద్రుడు ముత్యాలహారమును - దివ్యమైన నూతనవస్త్రయుగ్మ
మును - యిచ్చెను - ఆప్రకారముగానే దివ్యమైన రాగిణి - కమ్మలు
కంకణములు - శుభ్రమైనచంద్రవంక - సర్వబాహువులకు దివ్యమైన
భుజబందులును - సుందరమైన పాంజేబులు - అనుపమమైన కంఠహార
మును - సమస్తవేళ్లకు రత్నమయమయిన వుంగరములును - నిర్మల
మైన గండ్రగొడ్డలియును - విశ్వకర్మయాదేవికినిచ్చెను ॥౨౫॥౨౬॥౨౭॥
అనేకరూపములయిన యస్త్రములును - ఆప్రకారమే - భేదించశక్య
ముగాని కవచమున్ను యెన్నటికినివాడిపోవనిపద్మమాలలును శిరస్సున
వక్షమునధరించుటకు అతిశోభాయమానమయిన పద్మమును హస్త
మునధరించుటకు సముద్రుడునాదేవికియిచ్చెను- హిమవంతుడుయొక్క-







మూలమ్.

న్యావహనం సింహంరత్నానివివిధానిచ - ఓం......... ॥ ౨౯ ॥
ఓం.........దదావశూన్యంసురయాపానపాత్రం ధనాధిపః - శేష
శ్చసర్వనాగేశోమహామణివిభూషితం - ఓం......... ॥ ౩౦ ॥
ఓం......... నాగహారందదౌతస్యైధత్తేయః పృధివీమిమాం -
అన్యైరపిసురైర్దేవి - భూషణైరాయుధైస్తథా-ఓం.........౩౧॥
ఓం......... సమ్మానితాననాదోచ్చైః సాట్టహాసంముహుర్ముహు
హుః - తస్యానాదేనఘోరేణకృత్స్నమాపూరితంనభః- ఓం......
॥౩౨॥ ఓం.........అమాయతాతిమహతా ప్రతిశబ్దోమహానభూత్
చుక్షుభుః సకలాలోకాస్సముద్రాశ్చచకంపిరే-ఓం......... ॥ ౩౩॥
ఓం.........చచాలవసుధాచేలుఃసకలాశ్చమహీధరాః -జయేతిచము
దాదేవాస్తాముచస్సింహవాహినీం-ఓం.........॥ ౩౪॥ఓం......
తుష్టువుర్మునయశ్చైనాం - భక్తినమ్రాత్మమూర్తయః - దృష్ట్వా
సమస్తం సంక్షుబ్ధం త్రైలోక్యమమరారయః - ఓం.........
॥౩౫॥ ఓం.........సన్నద్ధాఖిలసైన్యాస్తేసముత్తస్థురుదాయుధాః-
ఆఃకిమేతదితిక్రోధాదాభాష్యమహిషాసురః - ఓం.........॥ ౩౬ ॥

తాత్పర్యము.

టను సింహమును - అన్యరత్నములనుయిచ్చెను ॥౨౮॥౨౯॥ కుబే
రుడు సురపూరితమైన పానపాత్రనిచ్చెను - తక్కిన సర్వనాగాధి
పతియై యీభూమినిధరించిన శేషుడు మహామణివిభూషితమైన నాగహా
రము నాదేవికియిచ్చెను - యితరదేవతులచేయాయత్తు ఆయుధములతో
భూషణములతో సన్మానించబడినదయి ॥ ౩౦ ॥ ౩౧ ॥ యిట్లుసన్మా
నించబడినదై దేవి పదేపదే అట్టహాసముగా గొప్పధ్వనిని చేసెను -
నాఘోరమైన నాదముచేత ఆకాశమండలము దట్టముగానిండింపబ
డెను ॥ ౩౨ ॥ అసంభవమైన ఒక ప్రతిధ్వని పుట్టినందున సకలలోక
ములుక్షోభించెను - సప్తసముద్రములు కంపముజెందెను ॥ ౩౩ ॥
భూమియదిరెను - సమస్తపర్వతములుచలించెను - జయ జయ - యని
దేవతలు సింహవాహనయైన దేవినిపొగడిరి ॥ ౩౪॥ మునీశ్వరులు
నమ్రత్వమువహించి దేవిని స్తుతించిరి - త్రిలోకములు సమస్తము
క్షోభించుటను రాక్షసులుచూచి ॥౩౫॥ అఖిలసైన్యమున్న యెత్తబడిన
యాయుధములుగలిగి సిద్ధమై-ఆహా! యిదియేమని మహిషాసురుడు
క్రోధయుక్తుడయి - పలికె ॥౩౬॥ సమస్తరాక్షసులతో కూడుకొని




మూలమ్.	తాత్పర్యము.
ఓం........అభ్యధావత తం శబ్దమశేషైరసురైర్వృతః - సదదర్శ తతో దేవీం - వ్యాప్తలోకత్రయాం త్విషా - ఓం........॥ ౩౬ ॥	ఆ (దేవిచే చేయబడిన) నినదమునుగూర్చి పరుగెత్తి పిమ్మట తన కాంతిచే లోకత్రయమును వ్యాపించి వెలుగుచున్న దేవిని మహిషాసురుడు చూచెను ॥౩౬॥
ఓం........పాదాక్రాన్త్యా నతభువం - కిరీటోల్లిఖితాంబరాం - క్షోభితాశేషపాతాళాం - ధనుర్జ్యానిస్వనేన తాం - ఓం......॥౩౭॥	పాదఘట్టనచేత వంగుచున్న భూమిగలదియు - కిరీటముచేత యెత్తిపట్టిన ఆకాశమండలము గలదియు - వింటిత్రాటి స్వనముచే సమస్త పాతాళలోకమును క్షోభింపచేసినదియు ॥౩౭॥
ఓం........దిశో భుజసహస్రేణ సమంతాద్వ్యాప్య సంస్థితాం - తతః ప్రవవృతే యుద్ధం తయా దేవ్యా సురద్విషాం - ఓం........ ॥ ౩౮ ॥	తన సహస్రభుజములచే సమస్తదిశలను వ్యాపించిన (దేవిని చూచెను) పిమ్మట ఆ దేవితో రాక్షసులకు యుద్ధము జరిగెను ॥౩౮॥
ఓం........శస్త్రాస్త్రైర్బహుధా ముక్తైరాదీపితదిగంతరం - మహిషాసురసేనానీశ్చిక్షురాఖ్యో మహాసురః - ఓం........ ॥ ౪౦ ॥	బహువిధములుగా విడువబడిన శస్త్రాస్త్రములతో దిగంతరములు ప్రకాశించెను- మహిషాసురుని సేనానాయకుడయిన చిక్షురాఖ్యుడు యుద్ధము చేసెను ॥౪౦॥
ఓం. ...... యుయుధే చామరశ్చాన్యైశ్చతురంగబలాన్వితః - రథానామయుతైః షడ్భిరుదగ్రాఖ్యో మహాసురః - ఓం........॥౪౧॥	చామరుడను రాక్షసుడు చతురంగబలములతో నున్న ఉదగ్రాఖ్య రాక్షసుడు ౬౦ వేల రథములతో నున్న - యుద్ధము చేసిరి ॥ ౪౧ ॥
ఓం........అయుధ్యతాయుతానాం చ సహస్రేణ మహాహనుః - పంచాశద్భిశ్చ నియుతైరసిలోమా మహాసురః - ఓం .... ॥౪౨॥	మహాహనువను రాక్షసుడు వెయ్యియుత (రథములతో నున్న) అసిలోముడను రాక్షసుడు ౫ వందలయుత (రథములతో) నున్న - యుద్ధము చేసిరి ॥౪౨॥
ఓం........అయుతానాం శతైః షడ్భిర్బాష్కలో యుయుధే రణే - గజవాజిసహస్రౌఘైరనేకైః పరివారితః ఓం .... ॥ ౪౩॥	భాష్కలుడను రాక్షసుడు ౬ వందలయుత (రథములతో) నున్న - అనేక గజాశ్వములతో కూడుకున్న వాడయి - యుద్ధము చేసె
ఓం........వృతో రథానాం కోట్యా చ యుద్ధే తస్మిన్నయుధ్యత - బి	

మూలమ్.	తాత్పర్యము.
ఢాలాఖ్యోయుతానాంచపంచాశద్భిరథాయుతైః ఓం...... ॥౪౪॥	ను॥౪౩॥ బిడాలాఖ్యరాక్షసుడు-కోటిరథములతో ఆయుద్ధమందుయుద్ధ
ఓం........యుయుధేసంయుగేతత్రరథానాంపరివారితః - అన్యే	ము చేసెను-పిమ్మటతరిగి ౫ వందలయుతరథములతో(యుద్ధముచేసెను)
చత్రాయుతశోరథనాగహయైర్వృతాః - ఓం .... ॥౪౫॥	॥౪౪॥ (యితరరాక్షసులు) అనేకాయుతసంఖ్యల రథగజాశ్వావృతు
ఓం......... యుయుధుస్సంయుగేదేవ్యాసహతత్రమహాసురాః -	లయి యుద్ధమున యుద్ధముచేసిరి॥౪౫। యీమహారాక్షసులు కోట్యా
కోటికోటిసహస్రైస్తురథానాందంతినాంతథా - ఓం...... ॥౪౬॥	ది రథగజములతో యుద్ధరంగమున దేవితో యుద్ధముచేసిరి ॥౪౬।
ఓం......... హయానాంచవృతోయుద్ధేతత్రాభూన్మహిషాసురః -	అటుపిమ్మట - గుఱ్ఱములతో - తోమర భిందివాల - శక్తి - ముస
తోమరైర్భిండిపాలైశ్చ - శక్తిభిర్ముసలైస్తథా-ఓం......॥౪౭॥	లములతో కూడుకొన్నవాడయి - యుద్ధరంగమున మహిషాసురుడు
ఓం......... యుయుధుస్సంయుగేదేవ్యాఖడ్గైః పరశుపట్టిశైః -	వచ్చినిలిచె॥౪౭॥ ఖడ్గ - పరశు - పట్టిశములచేతను - కొందరు (రా
కేచిచ్చచిక్షుపుః శక్తీః - కేచిత్పాశాంస్తథాపరే-ఓం.........॥౪౮॥	క్షసులు) శస్త్రలను - మరికొందరు - పాశములనున్న విడిచిరి॥౪౮॥
ఓం......... దేవీంఖడ్గప్రహారైస్తు తేతాంహంతుంప్రచక్రముః -	ఆరాక్షసులు దేవిని ఖడ్గములచే కొట్టుటకు వెళ్ళిరి- చండికాదేవి నాశ
సాపిదేవీతతస్తానిశస్త్రాణ్యస్త్రాణిచణ్డికా-ఓం .... ॥౪౯॥	స్త్రాస్త్రములపై తనశస్త్రాస్త్రవర్షముగురిపించి దేవతలు మునులు స్తుతిం
ఓం.........లీలయైవప్రచిచ్ఛేదనిజశస్త్రాస్త్రవర్షిణీ - అనాయస్తా	చుచుండ అలసట లేనిముఖముతో నవలీలగా వాటినిఛేదించెను॥౪౯॥
ననాదేవీస్తూయమానాసురర్షిభిః - ఓం .... ॥౫౦॥	॥౫౦। దేవిశస్త్రాస్త్రములను రాక్షసులయందు ప్రయోగించెను। దేవి
ఓం......... ముమోచాసురదేహేషుశస్త్రాణ్యస్త్రాణిచేశ్వరీ - సోపి	వాహనమైన సింహమున్న - కోపముచేసటలెత్తుకొని ॥౫౧॥
కృద్ధోధుతసటో దేవ్యావాహనకేసరీ - ఓం........... ॥౫౧॥	అడవులయందగ్నిహోత్రుసివలె రాక్షససేనయందు సంచరించెను-

మూలమ్.	తాత్పర్యము.
ఓం.........చచారాసురసైన్యేషువనేష్వివహుతాశనః - నిఃశ్వా	దేవియునురణరంగమున యుద్ధముచేయుచు నిశ్వాసములనువిడిచెను౫౨
సాన్ముముచేయాంశ్చయుధ్యమానారణేంబికా - ఓం.........౫౨॥	ఆనిశ్వాసములే తత్క్షణమున నూర్లకొలది - వేలకొలదిగణములయి -
ఓం.........తఏవసద్యః సంభూతాగణాః శతసహస్రశః - యుయు	పరశు - భిందిపాల - కత్తి - పట్టసములచే యుద్ధముచేసిరి ॥ ౫౩ ॥
ధుస్తే పరశుభిర్భిండిపాలాసిపట్టిశైః - ఓం......... ॥ ౫౩ ॥	దేవి నిశ్వాసములయందు పుట్టిన గణములురాక్షస సమూహమును -
ఓం......... నాశయంతోఽసురగణాన్దేవీ శక్త్యుపబృంహితాః -	నాశముచేయుచు - మరికొందరు (గణములు) శంఖములనుపూరించుచు
అవాదయంతపటహాన్గణాః శంఖాంస్తథాపరే-ఓం.........౫౪॥	డప్పులనువాయించిరి ॥ ౫౪ ॥ మరికొందరాయుద్ధరంగమున మృదం
ఓం.........మృదంగాంశ్చతథైవాన్యేతస్మిన్ యుద్ధమహోత్సవే-	గమును (వాయించిరి) - పిమ్మటదేవి - త్రిశూల - గదా - శక్తి -
తతోదేవీత్రిశూలేనగదయాశక్తిఋష్టిభిః - ఓం......... ౫౫॥	ఋష్టి - ఖడ్గములచేరాక్షసులను - శతధాఖండించెను - మరికొందరి
ఓం.........ఖడ్గాదిభిశ్చశతశో నిజఘానమహాసురాన్ - పాతయా	రాక్షసులను - ఘంటానాదముచే మోహపరచి పడవేసెను ॥౫౫॥౫౬॥
మాసచైవాన్యాన్ ఘంటాస్వనవిమోహితాన్ - ఓం...... ॥౫౬॥	మరికొందరిని పాశముచేబంధించి భూమిమీదపడవేసెను - మరికొం
ఓం......... అసురాన్భువిపాశేన బధ్వాచాన్యానకర్షయత్ -	దరువాడిగలఖడ్గప్రహారములచే రెండుగాచేయబడిరి ॥౫౭॥ (మరికొం
కేచిద్ద్విధాకృతాస్తీక్ష్ణైః ఖడ్గపాతైస్తథాపరే - ఓం.........॥౫౭॥	దరు) గదాప్రహారములచే పృథివీశయనులయిరి - (మరికొందరు)
ఓం......... విపోథితానిపాతేనగదయాభువిశేరతే - వేముశ్చకే	ముసలముచేలెస్సగా కొట్టబడిరక్తము గ్రక్కిరి ॥ ౫౮ ॥ కొందరు
చిద్రుధిరంముసలేనభృశంహతాః - ఓం.. ......॥౫౮॥ ఓం......	త్రిశూలముచే వక్షము ఛేదించబడి భూశయనులయిరి - కొందరు రణరం
కేచిన్నిపతితాభూమౌభిన్నాః శూలేనవక్షసి - నిరంతరాశ్శరౌఘేణ	గమున ఒడలుతెగనిబాణసమూహముచే ఛేదించబడిరి ॥౫౯॥ కొందరు




మూలమ్.

కృత్తాః కేచిద్రణాజిరే - ఓం.........॥౫౯॥ ఓం.........సేనా
నుకారిణః ప్రాణాన్ముముచుస్త్రిదశార్దనాః - కేషాంచిద్బాహవశ్ఛి
న్నాశ్ఛిన్నగ్రీవాస్తథాపరే - ఓం.........॥౬౦॥ ఓం.........
శిరాంసి పేతురన్యేషామన్యే మధ్యేవిదారితాః - విచ్ఛిన్నజంఘాస్త్వ
పరే పేతురుర్వ్యాం మహాసురాః - ఓం.........॥౬౧॥
ఓం.........ఏకబాహ్వక్షిచరణాః కేచిద్దేవ్యాద్విధాకృతాః - ఛి
న్నేపిచాన్యేశిరసిపతితాః పునరుత్థితాః - ఓం.........॥౬౨॥
ఓం.........కబంధాయుయుధుర్దేవ్యాగృహీతపరమాయుధాః -
ననృతుశ్చాపరేతత్రయుద్ధేతూర్యలయాశ్రితాః-ఓం.........॥౬౩॥
ఓం.........కబంధాశ్ఛిన్నశిరసః ఖడ్గశక్త్యృష్టిపాణయః - తిష్ఠ
తిష్ఠేతిభాషంతో దేవీ మన్యేమహాసురాః - ఓం.........॥౬౪॥
ఓం.........పాతితైరథనాగాశ్వైరసురైశ్చవసుంధరా - అగమ్యా
సాభవత్తత్రయత్రాభూత్సమహారణః - ఓం.........॥౬౫॥
ఓం.........శోణితౌఘామహానద్యస్సద్యస్తత్రవిసుస్రువుః - మధ్యే
చాసురసైన్యస్య వారణాసురవాజినాం - ఓం......

తాత్పర్యము.

రాక్షససేనాధిపతులు (బాణసమూహముచే) ప్రాణములనువిడిచిరి -
కొందరిబాహువులును - మరికొందరి కంఠములును తెగిన వారైరి॥౬౦॥
కొందరు శిరములుఖండించబడిరి - మరికొందరు నడుములు ఖండించ
బడిరి-మరికొందరు రాక్షసులు జంఘలుఛేదించబడి భూమిపైపడిరి॥౬౧॥
కొందరు దేవిచే రెండుగాచేయబడిన వారలయి - ఒకచెయ్యి - ఒక
కన్ను - ఒకపాదముగలవారలయిరి - మరికొందరు శిరస్సులు ఖండిం
చబడినవారయి పడినను - తిరిగిలేచినవారలయిరి ॥౬౨॥ మొండె
ములు తత్ప్రాప్తాయుధములు ధరించినవయి దేవితో యుద్ధము చేసిన
వాయెను- మరికొన్ని (మొండెములు) యుద్ధమున లయనాశ్రయించి
నృత్యముచేసెను ॥౬౩॥ మరికొందరు మహారాక్షసులు శిరస్సుతెగి
మొండెములయ్యెను - ఖడ్గ - శక్తి - ఋష్టిపాణులయి - తిష్ఠ తిష్ఠ
యని దేవినిభాషించిరి ॥౬౪॥ ఆ రణరంగమున పడిపోయిన రథగ
జాశ్వరాక్షసులచే నిండినదైభూమి నడుచుటకు వీలులేనిదైయా
యెను॥౬౫॥ రాక్షససైన్య గజాశ్వాదులమధ్యనుండి రక్తముచే మహా
... ప్రవహించెను॥౬౬॥ క్షణకాలమున రాక్షససేనను -







మూలమ్.

ఓం........క్షణేనతన్మహాసైన్యమసురాణాం తథాంబికా - నిన్యే
క్షయంయథావహ్ని స్తృణదారుమహాచయం - ఓం........ ॥౬౭॥
ఓం........సచసింహోమహానాద ముత్సృజన్ధుతకేసరః - శరీ
రేభ్యోమరారీణామసూనివవిచిన్వతి - ఓం........ ॥ ౬౮ ॥
ఓం........దేవ్యాగణైశ్చతైస్తత్ర కృతంయుద్ధంతథాసురైః - య
థైపాంతుతుష్టువుర్దేవాః పుష్పవృష్టిముచోదివి- ఓం........॥౬౯ ॥
ఇతిశ్రీ...ద్వితీయ ఉవాచ ॥౧॥ శ్లోకాః ॥౬౮॥ ఏవం ॥౬౯॥ఏవమా
దితః॥ ౧౭౩

తాత్పర్యము.

తృణకాష్ఠముల నగ్నియేరీతిని క్షయింపచేసునో యారీతిని నంబికనశింప
చేసెను ॥ ౬౭ ॥ రాక్షసుల ప్రాణములకై వెదుకుచున్న దాని
వలె సింహము సటలెత్తుకొని మహానాద మొకటి విడిచెను
॥ ౬౮॥ దేవగణములు రాక్షసులతో యుద్ధముచేసిన సమ
యమున దేవతులు సంతుష్టులయి పుష్పవృష్టిని కురిపించిరి ॥ ౬౯ ॥

ఓం........ఋషిరువాచ - ఓం........॥౧॥ ....
ఓం........నిహన్యమానంతత్సైన్యమవ లోక్యమహాసురః -సేనా
నీశ్చిక్షురః కోపాద్యయౌ యోద్ధుమథాంబికామ్- ఓం........॥౨॥
ఓం........సదేవీంశరవర్షేణ వవర్షేసమరేసురః - యథామేరు
గిరేశ్శృంగం తోయవర్షేణతోయదః - ఓం........ ॥ ౩ ॥
ఓం........తస్యచ్ఛిత్వాతతోదేవీ లీలయైవశరోత్కరాన్ - జఘా

. ఋషిపలికెను। ౧॥ రాక్షససేనానాయకుండయిన చిక్షురాఖ్యుడు-
హతమైన సేననుచూచి కోపముతో నంబికనుగూర్చి యుద్ధముచేయు
టకు వెళ్ళెను ॥ ౨ ॥ మేఘమువర్షముచే మేరుగిరిశృంగమున వర్షించి
నట్లు- యుద్ధమున రాక్షసుడు బాణవర్షమును దేవిపైకురిపించెను ॥౩॥
ఆరాక్షసుని బాణసమూహమును దేవీ యవలీలగా ఛేదించి పిమ్మట
నశ్వములను వాటిని తోలెడు వానిని బాణములచే సంహరించెను॥౪॥







మూలమ్.

నతురగాన్బాణైర్యన్తారం చైవవాజినామ్ - ఓం........॥ ౪॥
ఓం........చిచ్ఛేదచ ధనుః సద్యో ధ్వజం చాతి సముచ్ఛ్రితం -
వివ్యాధచైవగాత్రేషు ఛిన్నధన్వానమాశుగైః - ఓం........॥౫॥
ఓం........సచ్ఛిన్నధన్వావిరథో హతాశ్వో హతసారథిః - అభ్య
ధావత తాందేవీం - ఖడ్గచర్మధరోసురః - ఓం........॥ ౬ ॥
ఓం........సింహమాహత్యఖడ్గేన - తీక్ష్ణధారేణమూర్ధని -
ఆజఘాన భుజేసవ్యే దేవీమప్యతివేగవాన్ - ఓం........ ॥ ౭ ॥
ఓం........తస్యాఃఖడ్గోభుజం ప్రాప్య పఫాలనృపనందన - తతో
జగ్రాహశూలంసకోపాద రుణలోచనః - ఓం........ ॥ ౮ ॥
ఓం........చిక్షేపచతత స్తత్తుభద్రకాళ్యాం మహాసురః - జాజ్వ
ల్యమానంతేజోభీ రవిబింబమివాంబరాత్ - ఓం........॥ ౯ ॥
ఓం........దృష్ట్వాతదాపతచ్ఛూలం దేవీశూలమముంచత - త
చ్ఛూలంశతధా తేన నీతంసచమహాసురః - ఓం........ ॥ ౧౦ ॥
ఓం........హతేతస్మిన్మహావీర్యే మహిషస్యచమూపతౌ - ఆజగా
మగజారూఢశ్చామర స్త్రిదశార్దనః - ఓం........ ॥౧౧॥

తాత్పర్యము.

తత్కాలముననే ధనస్సును-అత్యంతోన్నతమైన ధ్వజమును ఛేధించెను- చాపవిహీనుడైన రాక్షసుని యవయవములయందు బాణములతో నొప్పించెను. ॥ ౫ ॥ (చిక్షురాఖ్య) రాక్షసుడు చెడినధనస్సు - రథము- గుఱ్ఱములు, - సారధీగలవాడయి - కత్తియు డాలును ధరించి దేవినిగూర్చి పరుగెత్తెను॥ ౬ ॥ ఖడ్గపు తీక్ష్ణధారచే సింహమస్తకమునకొట్టినవాడయి యతివేగమునదేవిని యెడమభుజముపైకొట్టెను ॥ ౭॥ హేరాజ - నాఖడ్గము దేవిభుజస్పర్శనుపొంది విరిగిపోయెను - పిమ్మటనారాక్షసుడు కోపముచే యెఱ్ఱని నేత్రములుగలవాడయి శూలమును పుచ్చుకొనెను ॥ ౮ ॥ నారాక్షసుడు - ఆకాశమండలమునుంచి వచ్చెడు సూర్యబింబమువలె కాంతులచే ప్రజ్వలించెడు శూలమును దేవిపై ప్రయోగించెను ॥ ౯ ॥ ఆవచ్చెడు శూలమును దేవి చూచి తన త్రిశూలమును విడువగా నారాక్షసశూలమున్ను రాక్షసుడున్ను - శతవిధములుగా - ఛేదించబడిరి. ॥ ౧౦ ॥ మహావీర్యవంతుడయిన మహిషాసుర సేనానాయకుడు సంహరించబడగా - చామరాఖ్యరాక్షసుడు - గజారూఢుడయివచ్చెను ౧౧। ఆరా







మూలమ్.

ఓం .... సోపి శక్తిం ముమోచాథ దేవ్యాస్తామంబికాద్రుతం –
హుంకారాభిహతాం భూమౌ పాతయామాస నిష్ప్రభామ్ –
ఓం.........॥౧౨॥ ఓం.........భగ్నాం శక్తిం నిపతితాం దృష్ట్వా
క్రోధసమన్వితః – చిక్షేప చామర శ్శూలం బాణై స్తదపి సాచ్ఛినత్ –
ఓం......... ॥౧౩॥ ఓం.........తతః సింహః సముత్పత్య గజ
కుంభాంతరేస్థితః – బాహుయుద్ధేన యుయుధే తేనోచ్చై స్త్రిదశారి
ణా – ఓం.........॥౧౪॥ ఓం ....యుధ్యమానౌ తత
స్తౌ తుతస్మాన్నాగాన్మహీంగతౌ – యుయుధాతేఽతిసంరబ్ధౌ ప్రహా
రై రతిదారుణైః – ఓం......... ॥౧౫॥ ఓం ....తతో వేగా
త్సముత్పత్యనిపత్యచమృగారిణా – కరప్రహారేణశిర శ్చామరస్యపృథ
క్కృతం – ఓం......... ॥౧౬॥ ఓం .... ఉదగ్రశ్చరణే దే
వ్యాశిలావృక్షాదిభిర్హతః – దన్తముష్టితలై శ్చైవ కరాళశ్చనిపాతి
తః – ....॥౧౭॥ ఓం.........దేవీక్రుద్ధా గదాపాతైశ్చూర్ణయా
మాసచోద్ధతం – భాష్కలంభిండిపాలేనబాణైస్తామ్రంతథాంధ
కమ్ – ఓం——॥౧౮॥ ఓం—— ఉగ్రాస్యముగ్రవీర్యంచతథైవచ

తాత్పర్యము.

క్షసుడు శక్తిని దేవిపైనిడువ – అంబికయొక్క హుంకారమువల్ల కాంతి
విహీనమైనదయి త్వరలోభూమిపైపడెను ౧౨। విరిగిపడిపోయిన శక్తి
నిచూచి క్రోధయుక్తుడయి చామరుడు శూలమును విడువగా దేవి – బా
ణములచేత దానినిన్ని ఛేదించెను ౧౩। పిమ్మట సింహము చామరుని గ
జకుంభాంతరాళమున కెగిరి కూర్చుండి – (అంతరాళమన మెడ) రాక్ష
సునితో బాహుయుద్ధముసలిపెను ౧౪। వారిద్దరును బాహుయుద్ధము
చేయుచు ఆగజమునుంచి భూమిపైకి వచ్చినవారయి యతిభయంకర
మయిన ప్రహారములచే యుద్ధముసలిపిరి ౧౫। పిమ్మట సింహమతి
త్వరగా భూమిపైయెగిరి గ్రుమికి చామరాఖ్యరాక్షసుని – శిరస్సు – చే
చరుపుచే వేరుగాచేసెను ౧౬। ఉదగ్రాఖ్యరాక్షసుడు యుద్ధమున దే
విచే శిలావృక్షాదులతో హతము జేయబడెను – కరాళాఖ్యరాక్షసుడు
వానిసైన్యమును (చకారముసైన్యపరము)ముష్టిపాతములచేదంతక్షతము
లచే పడవేయబడెను ౧౭। ఉద్ధతాఖ్య రాక్షసునిన్ని వానిసేననున్ను
(చకారముసేనాపరము)–దేవిక్రుద్ధురాలయిగదాపాతములచే చూర్ణము
చేసెను – భాష్కలాఖ్యరాక్షసుని భిండిపాలము చేతనున్న– తామ్రా







మూలమ్.

మహాహనుం- త్రినేత్రాచత్రిశూలేనజఘానపరమేశ్వరీ-శ్లో ...॥౧౯॥
శ్లో.........బిడాలస్యాసినా కాయాత్పాతయామాసవైశిరః -
దుర్ధరందుర్ముఖంచోభౌశరైర్నిన్యేయమక్షయం-శ్లో......॥౨౦॥
శ్లో.........ఏవంసంక్షీయమాణేతుస్వసైన్యేమహిషాసురః - మా
హిషేణస్వరూపేణ త్రాసయామాసతాన్ గణాన్ -శ్లో .....॥౨౧॥
శ్లో......... కాంశ్చిత్తుండప్రహారేణ ఖురక్షేపైస్తథాపరాన్ -
లాంగూలతాడితాంశ్చాన్యాన్ శృంగాభ్యాంచవిదారితాన్ శ్లో......
॥౨౨॥ శ్లో..........వేగేనకాంశ్చిదపరాన్నాదేనభ్రమణేనచ- నిఃశ్వా
సపవనేనాన్యా న్పాతయామాస భూతలే - శ్లో.........॥ ౨౩ ॥
శ్లో.........నిపాత్యప్రమథానీకమభ్యధావతసోఽసురః - సింహం
హంతుంమహాదేవ్యాః కోపంచక్రేతతోంబికా-శ్లో.........॥ ౨౪ ॥
శ్లో.........సోఽపికోపాన్మహావీర్యః ఖురక్షుణ్ణమహీతలః - శృం
గాభ్యాంపర్వతానుచ్చాం శ్చిక్షేపచననాదచ - శ్లో.........।౨౫।
శ్లో.........వేగభ్రమణవిక్షుణ్ణా మహీతస్యవ్యశీర్యత - లాం
గూలేనాహతశ్చాబ్ధిః ప్లావయామాససర్వతః-శ్లో.........।౨౬।

తాత్పర్యము.

ఖ్య - అంధకాఖ్య - రాక్షసులను బాణములచే (చూర్ణముచేసెను)
।౧౮। ఆప్రకారమే - ఉగ్రాస్యుని - ఉగ్రవీర్యుని - మహాహనువు
ను త్రినేత్రిణియైన పరమేశ్వరి త్రిశూలముచే చంపెను ॥౧౯।
బిడాలాఖ్యరాక్షసుని ఖడ్గముచేతనున్న- దుర్ధరాఖ్య- దుర్ముఖాఖ్య-
రాక్షసులను - బాణములచేతను యక్షయమైన యమలోకమున కని
పెను ।౨౦। తనసైన్య మీప్రకారముగా నశించినందున మహిషా
సురుడు మహిషరూపముతో గణములను భయపెట్టెను ॥ ౨౧ ।
కొన్ని (గణములను) ముట్టెపోటుపూలచేతను - మరికొన్ని గణములను
గిట్టెత్రొక్కులచేతను - మరికొన్నిగణములను తోకదెబ్బలచేతను -
కొమ్ములుచేతనున్న - నశింపచేసెను ।౨౨। కొందరిని పరుగువేగము
చేతనున్న - మరికొందరిని నాదముచేతనున్న - మరికొందరిని నిశ్వాస
ములచేతనున్న - భూమిపై పడవేసెను । ౨౩ । ఆమహిషాసురుడు
ప్రమథగణములను పడవేసి మహాదేవియొక్క సింహమును - చంపు
టకు - పరుగిడినప్పుడంబిక క్రోధపడెను । ౨౪ । మహావీర్యవంతు
డయిన మహిషాసురుడు కోపమువల్ల గిట్టెలచేత భూమిత్రవ్వుచు -







మూలమ్.

ఓం.........శృంగవిభిన్నాశ్చ ఖండంఖండంయయుర్ఘనాః -
శ్వాసానిలాస్తాశ్శతశో నిపేతుర్నభసోచలాః - ఓం.........।౨౭।
ఓం.........ఇతిక్రోధసమాధ్మాతమాపతంతం మహాసురం -
దృష్ట్వాసాచండికాకోపం తద్వధాయతదాకరోత్ ఓం......।౨౮।
ఓం.........సాక్షిప్త్వాతస్యవై పాశం తం బబంధ మహాసురం -
తత్యాజమాహిషంరూపం సోఽపిబద్ధోమహామృధే-ఓం......।౨౯।
ఓం.........తతస్సింహోఽభవత్సద్యో యావత్తస్యాంబికాశిరః -
ఛినత్తితావత్పురుషః ఖడ్గపాణిరదృశ్యత - ఓం.........॥ ౩౦॥
ఓం.........తతఏవాశుపురుషం దేవీచిచ్ఛేదసాయకైః - తంఖ
డ్గచర్మణాసార్ధం తతఃసోఽభూన్మహాగజః ఓం.........॥౩౧॥
ఓం.........కరేణచమహాసింహం తంచకర్షచగర్జచ - కర్ష
తస్తుకరందేవీ ఖడ్గేన నిరకృంతత - ఓం.........। ౩౨ ॥
ఓం.........తతోమహాసురోభూయో మాహిషంవపురాస్థితః -
తథైవక్షోభయామాసత్రైలోక్యంసచరాచరం- ఓం.........॥౩౩॥
ఓం.........తతఃక్రుద్ధాజగన్మాతా చండికాపానముత్తమం -

తాత్పర్యము.

కొమ్ములచేత గొప్పపర్వతములను పడవేసెను - నాదముచేసెను।౨౫।
మహిషాసురునివడిగలపరువుచేత భూమిపగిలెను-సముద్రములుత్రోకత్రో
క్కబడి సర్వత్ర తేలుచుండెను ।౨౬। యెత్తబడిన కొమ్ములచే
మేఘములు తునకలుగా చేయబడెను - వానినిశ్వాసవాయువులచే
ఆకాశమునుండి పర్వతములు నూర్లకొలదికూలెను ।౨౭। యీప్రకా
రము క్రోధముచే నరచుచువచ్చుచున్నమహాసురునిచూచి ఆచండికాదేవి
అప్పుడువానిని చంపుటకు కోపముచేసెను ।౨౮। ఆమె
తనపాశమునువేశి యామహాసురుని కట్టివేసెను - వాడుయుద్ధమున
కట్టుబడినవాడయ్యెను - మహిషరూపమును విడిచినవాడయి ।౨౯।
పిమ్మటవెంటనే సింహరూపమును ధరియించెను - అంబిక సింహశిర
స్సును ఖండించినవెంటనే పురుషరూపమున ఖడ్గపాణియైకనబడెను
।౩౦। ఆతక్షణమున దేవిబాణములచే డాలుకత్తితోనున్న పురుషుని
ఖండించెను - పిమ్మటవాడు ఒకగొప్పయేనుగరూపము ధరించెను।౩౧
తనతుండముచే సింహమును యీడ్చుచుగర్జించెను - యిట్లీడ్చుచున్న
తుండమును దేవి ఖడ్గముచేత తెగవేసెను ।౩౨। తిరిగి మహిషాసుర







మూలమ్.

పపౌ పునః పునశ్చైవ జహాసారుణలోచనా - ఓం.........॥ ౩౪॥
ఓం.........ననర్ద చాసురః సోఽపి బలవీర్యమదోద్ధతః - విషా
ణాభ్యాం చ చిక్షేప చణ్డికాం ప్రతి భూధరాన్ - ఓం.........॥౩౫॥
ఓం.........సా చ తాన్ప్రహితాంస్తేన చూర్ణయన్తీ శరోత్కరైః -
ఉవాచ తం మదోద్ధూతముఖరాగాకులాక్షరం - ఓం.........॥౩౬॥
ఓం.........దేవ్యువాచ - ఓం.........॥ ౩౭। ఓం.........
గర్జ గర్జ క్షణం మూఢ మధు యావత్పిబామ్యహం - మయా త్వయి హతేఽత్రైవ
గర్జిష్యన్త్యాశు దేవతాః - ఓం...।౩౮।ఓం....ఋషిరువాచ - ఓం.....
౩౯।ఓం.........ఏవముక్త్వా సముత్పత్య సాఽఽరూఢా తం మహాసురం -
పాదేనాక్రమ్య కణ్ఠే చ శూలేనైనమతాడయత్ - ఓం.........॥౪౦॥
ఓం.........తతః సోఽపి పదాక్రాన్తస్తయా నిజముఖాత్తతః -
అర్ధనిష్క్రాన్త ఏవాసీద్దేవ్యా వీర్యేణ సంవృతః - ఓం.........॥౪౧॥
ఓం.........అర్ధనిష్క్రాన్త ఏవాఽసౌ యుధ్యమానో మహాసురః -
తయా మహాసినా దేవ్యా శిరశ్ఛిత్త్వా నిపాతితః - ఓం.........॥౪౨॥
ఓం.........తతో హాహాకృతం సర్వం దైత్యసైన్యం ననాశ తత్ - ప్రహ

తాత్పర్యము.

డుగొప్పమహిషాకృతి ధరించి త్రిలోకములయందు చరాచరములను క్షోభింపజేసెను । ౩౩ । అప్పుడు జగన్మాతయయిన చండిక క్రుద్ధురాలయిన్ని ఉత్తమమైన సురాపానము పదేపదే పుచ్చుకున్నదయి నేత్రములు యెర్రనచేసి నవ్వినదాయెను । ౩౪ । ఆమహిషాసురుడును మద - బలములచే కూడుకొన్నవాడై గర్జించి కొమ్ములచేత పర్వతములను చండికాదేవిపై వేసెను । ౩౫ । ఆ దేవియును వానిచే వేయబడిన పర్వతములను బాణములచే చూర్ణముచేయుచు సురాపానమత్తతచే తొట్రుపాటున వానిని గూర్చిపలికెను । ౩౬ । దేవి పలికెను । ౩౭ । హేమూఢ - నేను సురాపానము చేయువరకు క్షణకాలం గర్జించుము గర్జించుము - నేను యిక్కడ నిన్ను - చంపుటలో దేవతలు శీఘ్రముగా గర్జించెదరు।౩౮। ఋషిపలికెను।౩౯। యీప్రకారము పలికి మహిషాసురుని పైకియెగిరి కూర్చుండి పాదముచే కంఠమును త్రొక్కిపట్టి త్రిశూలముచే పొడిచెను॥ ౪౦ ॥ అప్పుడా రాక్షసుడు దేవికాలిచే త్రొక్కి పట్టబడినందున సఖము ప్రాణములు పోయినవాడయిన్ని - ధైర్యవంతుడయి ॥ ౪౧ ॥ మహిషాసురుడు సఖ




మూలమ్.

షణ్ణంచపరంజగ్ముః సకలా దేవతాగణాః - ఓం......... ॥ ౪౩ ॥
ఓం.........తుష్టువుస్తాంసురాదేవీం సహదివ్యైర్మహర్షిభిః -
జగుర్గంధర్వపతయో ననృతుశ్చాప్సరోగణాః-ఓం.........॥ ౪౪ ॥
ఇతిశ్రీ.........తృతీయోఽధ్యాయ ఉవాచ ॥౩॥ శ్లోకాః ॥ ౪౧ ॥
ఏవం ॥ ౪౫ ॥ ఏవమాదితః ॥ ౨౧౬ ॥

తాత్పర్యము.

మున్ను ప్రాణములు పోయినవాడయ్యును - దేవితో యుద్ధముచేయగా నామహాదేవి ఖడ్గముచే శిరస్సును ఖండించి పడవైచెను ॥ ౪౨ ॥ పిమ్మట హాహాశబ్దముచేయుచు రాక్షససైన్యము పరిగెత్తిపోయెను సకలదేవతా గణములు తృప్తులైన సంతోషమును జెందిరి ॥ ౪౩ ॥ దేవతలు మునిశ్రేష్ఠసహితులయి దేవినిగూర్చిస్తోత్రముచేసిరి - గంధర్వపతులు పాడిరి - అప్సరసగణములు నృత్యముచేసిరి ॥ ౪౪ ॥

ఓం.........**** - ఋషిరువాచ - ఓం......... ॥ ౧ ॥
ఓం.........శక్రాదయఃసురగణానిహతేఽతివీర్యే తస్మిన్దురాత్మని సురారిబలేచదేవ్యా - తాంతుష్టువుః ప్రణతినమ్రశిరోధరాంసావాగ్భిః ప్రహర్షపులకోద్గమచారుదేహాః - ఓం......... ॥ ౨ ॥ ఓం ....దేవ్యాయయాతతమిదం జగదాత్మశక్త్యా నిశ్శేష దేవగణ శక్తి సమూహమూర్త్యా - తామంబికా మఖిల దేవ మహర్షి పూజ్యాంభక్త్యానతాఃస్మవిదధాతుశుభాని సా నః ఓం.........॥ ౩ ॥
ఓం.........యస్యాఃప్రభావమతులం భగవాననంతో బ్రహ్మహరశ్చ నహివక్తుమలంబలంచ - సాచండికాఖిల జగత్పరిపాలనాయ నాశాయ

ఋషి పలికెను ॥ ౧॥ దేవతులనిరోధమై మహావీర్యవంతుడయిన దురాత్ముని - దేవిచంపగా - నాపైనుఇంద్రుడు మొదలయిన దేవతలు సంతోషముచే పులకాంకిత సుందర శరీరులయి వంచబడిన శిరములు గలవారయి ప్రణామముచేసి వాక్యులతో స్తుతించిరి ॥ ౨ ॥ యేదేవి తనశక్తిచే యీ ప్రపంచము కలుగజేసెనో మరియేదేవి గణసమూహమునకు - మూర్తిరూపిణియో - సమస్త దేవతులచేత మహామునులచేత పూజింపబడు నాయంబికను - భక్తిచేత నమస్కరించెదను - ఆమె మాకుశుభములను యిచ్చుగాత ॥ ౩ ॥

మూలమ్.

చాశుభభయస్యమతింకరోతు - ఓం........॥౪॥ ఓం.........
యాశ్రీస్స్వయంసుకృతినాంభవనేష్వలక్ష్మీః పాపాత్మనాంకృతధి
యాం హృదయేషుబుద్ధిః - శ్రద్ధాసతాంకులజనప్రభవస్యలజ్జాతాం
త్వాంనతాః స్మపరిపాలయదేవివిశ్వం- ఓం.......... ॥౫॥
ఓం........కింవర్ణయామతవరూప మచిన్త్యమేతత్కించాతివీర్యమ
సురక్షయకారిభూరి - కించాహవేషుచరితానితవాద్భుతాని సర్వేషు
దేవ్యసురదేవగణాదికేషు - ఓం.........॥౬॥ ఓం.........హేతు
స్సమస్తజగతాంత్రిగుణాపిదోషైర్నజ్ఞాయసే హరిహరాదిభిరప్యపా
రా- సర్వాశ్రయాఽఖిల మిదంజగదంశ భూతమవ్యాకృతా హిపర
మాప్రకృతిస్త్వమాద్యా - ఓం.........॥౭॥ఓం.........య
స్యాస్సమస్తసురతాసముదీరణేనతృప్తిం ప్రయాతిసకలేషుమఖేషుదేవి-
స్వాహాఽసివైపితృగణస్యచతృప్తిహేతు రుచ్చార్యసేత్వమతఏవజనైః
స్వధాచ- ఓం.........॥౮॥ ఓం.........యాముక్తిహేతురవిచి
న్త్యమహావ్రతాచ అభ్యస్యసేసునియతేంద్రియతత్వసారైః - మోక్షా
ర్థిభిర్మునిభిరస్తసమస్తదోషైర్విద్యాఽసిసాభగవతీపరమా హి దేవి

తాత్పర్యము.

యేదేవియొక్క - సమానరహితమైన ప్రభావబలములనుభగవంతులయిన
విష్ణు బ్రహ్మ శివులువచించశక్తులుగారో యాచండికసమస్తజగత్తును
పరిపాలించుటకును - అశుభసంబంధభయమును నశింపచేయుటకును
బుద్ధినిస్ఫురించుగాక ॥౪॥ యేదేవి పుణ్యాత్ములయిండ్లయందుస్వయం
లక్ష్మీస్వరూపమో - పాపాత్ములయందలక్ష్మియో - శుద్ధాంతఃకర
ణుల హృదయములయందు బుద్ధిరూపిణియో - శ్రేష్టాచారముగలవార
లకు శ్రద్ధారూపిణియో మంచికులమున బుట్టినవారికి లజ్జారూపిణియో -
యాదేవీరూపమైననిను నమస్కరించుచున్నాము - హేదేవి విశ్వమును
పాలించుము ॥౫॥ మేమునీయొక్క యచింత్యరూపము నేవిధమునవర్ణ
చేతుము - అతివీర్యవంతులయిన రాక్షసులచంపుటకన్నను - యె
క్కువయేది - హేదేవి - సమస్తదేవదానవుల యుద్ధమందునీకన్న
యెక్కువయిన చరిత్రముగలవారెవరు ॥౬॥ త్రిగుణాత్మకురాలవయినను -
సమస్తలోకములకు హేతుభూతురాలవు - హరిహరాదులచేతకూడా
తెలుసుకొనుటకు వీలుకానిదానవు - సమస్తమునకు ఆశ్రయభూతురా
లవు - [illegible] ఆదిశక్తివినీవ ॥౭॥ హేదేవి - సమస్తయ

మూలమ్.

ఓం........ ॥ ౯ ॥ ఓం........శబ్దాత్మికాసువిమలర్గ్యజుషాం
నిధానముద్గీథరమ్యపదపాఠవతాంచ సామ్నాం - దేవీత్రయీ భగవతీ
భవభావనాయ వార్తాచసర్వ జగతాంపరమార్తిహంత్రీ - ఓం
.... ॥ ౧౦ ॥ ఓం .... మేధాసిదేవివిదితాఖిలశాస్త్ర
సారా దుర్గాఽసిదుర్గభవసాగరనౌరసంగా - శ్రీః కైటభారిహృదయైక
కృతాధివాసా గౌరీత్వమేవశశిమౌళికృతప్రతిష్ఠా - ఓం........॥
౧౧ ॥ ఓం........ఈషత్సహాసమమలం పరిపూర్ణ చంద్రబింబాను
కారికనకోత్తమ కాంతికాంతం - అత్యద్భుతం ప్రహృతమాత్తరు
షాతథాపి। వక్త్రం విలోక్యసహసామహిషాసురేణ........॥౧౨॥
ఓం........దృష్ట్వాతుదేవికుపితంభ్రుకుటీకరాళముద్యచ్ఛశాంకసదృ
చ్ఛవియన్న సద్యః - ప్రాణాన్ముమోచమహిషస్తదతీవ చిత్రం కైర్జీ
వ్యతేహి కుపితాన్తకదర్శనేన - ఓం........॥ ౧౩ ॥ ఓం........
దేవిప్రసీదపరమా భవతీ భవాయసద్యో వినాశయసికోపవతీకులాని-
విజ్ఞాతమేత దధునైవయ దస్తమేతన్నీతంబలం సువిపులం మహిషా
సురస్య - ఓం........ ॥ ౧౪ ॥ ఓం........తేసమ్మతా

తాత్పర్యము.

జ్ఞములయందు మంత్రమూలకముగా సర్వదేవతలనుతుష్టినిచెందించే
స్వాహారూపిణివినీవ - సమస్తపితృగణములను తృప్తిచేయుటకుసర్వ
జనులచే నుచ్చరించబడు స్వధాయను మంత్రరూపిణివినీవ ॥౯॥ హేదే
వి- ముక్తికిహేతుభూతురాలవు - యచింత్యమైన బ్రహ్మజ్ఞాన
స్వరూపిణివినీవయని యింద్రియనిగ్రహులైన జ్ఞానవంతులచే నభ్యసించ
బడుచున్నావు- సమస్తమోక్షార్థులైన మునులచేత ధ్యానముచేయబడు
విద్యాస్వరూపిణివినీవ ॥ ౯ ॥ శబ్దాత్మకమై నిర్మలమయిన ఋగ్య
జుర్వేదములకు మూలమునీవ - సంగీతరూపమయిన సామవేదమునకు
మూలమునీవ - హేదేవి - మూడువేదములును నీవ - భగవతివినీవ -
సంసారమునకు హేతురాల నీవ సర్వజగత్తులయం దుత్కృష్టమ
యిన యాపదలను దూరముచేయు దానవునీవ ॥ ౧౦ ॥ హేదేవిబు
ద్ధిస్వరూపిణివి - సమస్త శాస్త్రసారములను తెలిసినదానవు -
దుర్గారూపిణివి దుర్గమమయిన సంసారసాగరమును - యీదు
టకునౌకాస్వరూపిణివి - అసంగురాలవు - లక్ష్మివి - కైట
భారిహృదయమున వాసముచేయుదానవు - గౌరివి శివుని




మూలమ్.

జనపదేషుధనాని తేషాం - తేషాంయశాంసినచసీదతిధర్మవర్గః-ధన్యా స్తఏవనిభృతాత్మజభృత్యదారాయేషాంసదాఽభ్యుదయదాభవతీ ప్రసన్నా - ఓం........॥ ౧౫ ॥ ఓం........ధర్మ్యాణిదేవిసకలాని సదైవకర్మాణ్యత్యాదృతః ప్రతిదినంసుకృతీకరోతి - స్వర్గంప్రయాతిచతతోభవతీ ప్రసాదాల్లోకత్రయేపిఫలదాననుదేవి తేన-ఓం........ ౧౬ ॥ ఓం........దుర్గేస్మృతాహరసిభీతి మశేషజంతోఃస్వస్థైః స్మృతామతిమతీవశుభాందదాసి - దారిద్ర్యదుఃఖ భయహారిణికాత్వదన్యా సర్వోపకారకరణాయసదార్ద్రచిత్తా - ఓం........॥ ౧౭ ॥ ఓం........ ఏభిర్హతైర్జగదుపైతిసుఖంతథైతే కుర్వంతునామనరకాయ చిరాయపాపం - సంగ్రామమృత్యుమధిగమ్యదివంప్రయాంతు మత్వేతినూనమహితాన్వినిహంసిదేవీ - ఓం........॥ ౧౮ ॥ ఓం........ దృష్ట్వైవకింనభవతీప్రకరోతిభస్మసర్వాసురానరిషుయత్ప్రహిణోషిశస్త్రం- లోకాన్ప్రయాంతురిపవోఽపిహిశస్త్రపూతాఇత్థం మతిర్భవతి తేష్వపి తేషుసాధ్వీ- ఓం........౧౯॥ ఓం........ ఖడ్గప్రభానికరవిస్ఫురణైస్తథోగ్రైః శూలాగ్రకాన్తినివహేనదృశోఽ

తాత్పర్యము.

వామపార్శ్వమున నిలిచినదానవునివ ॥ ౧౧ ॥ చిరునగవుతో నిర్మలమయిన పూర్ణచంద్రునిబోలెడు ముఖమునున్న - ఉత్తమభంగారు కాంతినిగల శరీరమునుచూచియు మహిషాసురుడు (మోహపడక) కోపము తోకొట్టుట అతిఆశ్చర్యకరముగదా ॥ ౧౨ ॥ హేదేవి క్రోధయుక్తమైన భృకుటీకరాళము - పూర్ణచంద్రోదయకాంతివలె వెలుగుటచూచి మహిషాసురుడు తత్క్షణముప్రాణములు విడువకపోవుటయతివిచిత్రము- కోపయుక్తుడయిన యమధర్మరాజుయొక్క దర్శనము వల్ల యెవరుజీవింతురు॥ ౧౩॥ హేదేవి - ప్రసన్నురాలవుగమ్ము (నీవు ప్రసన్నురాలవయితివేని) సంసారమున నుత్కృష్టమైన లక్ష్మీరూపిణివాదువు - కోపవంతురాలవైతివేని తత్క్షణమున కులమును సంహరింతువు - గన్కయీసంగతి అతివిస్తారమయిన మహిషాసుర సేనాబలమును సంహరించుటచేయిప్పుడే తెలిసెను॥౧౪ ॥యెవరియందునీవుప్రసన్నురాలవగుదువో వారలేమనుష్యులలో ప్రతిష్ఠనుజెందుదురు - వారికేధనయశస్సులుగలుగును - వారలధర్మము చెడదు - వారలేధన్యులగుదురు - వారలే స్త్రీపుత్రసేవకులతోనుందురు ॥ ౧౫॥ హేదేవి నీప్రసాదము




మూలమ్.

సురాణాం-యన్నాగతావిలయమంశుమదిందుఖణ్డయోగ్యాననంతవవి
లోకయతాంతదేతత్ ।- ఓం........॥ ౨౦ ॥ ఓం.........
దుర్వృత్తవృత్తశమనంతవదేవిశీలం రూపంతథైతదవిచిన్త్యమతుల్య
మన్యైః - వీర్యంచహంతృహృతదేవపరాక్రమాణాం వైరిష్వ
పిప్రకటితైవదయాత్వయేత్థమ్ - ఓం .... ॥ ౨౧ ॥
ఓం.........కేనోపమాభవతుతేఽస్యపరాక్రమస్యరూపంచ శత్రు
భయకార్యతిహారికుత్ర - చిత్తేకృపాసమర నిష్ఠురతాచదృష్టా త్వయ్యే
వదేవివరదే భువనత్రయేపి - ఓం.........॥ ౨౨ ॥ ఓం.........
త్రైలోక్యమేతదఖిలం రిపునాశనేన త్రాతంత్వయాసమరమూర్ధని
తేఽపిహత్వా - నీతాదివంరిపుగణా భయమప్యపాస్తమస్మాకము
న్మదసురారిభవంనమస్తే - ఓం......... ॥ ౨౩ ॥ ఓం.........
శూలేనపాహినోదేవి పాహిఖడ్గేనచాంబికే - ఘంటాస్వనేననః
పాహి చాపజ్యానిఃస్వనేనచ - ఓం........... ॥ ౨౪ ॥
ఓం...........ప్రాచ్యాంరక్షప్రతీచ్యాంచ చణ్డికేరక్షదక్షిణే -
భ్రామణేనాత్మశూలస్య ఉత్తరస్యాంతథేశ్వరీ-ఓం.........॥ ౨౫॥

తాత్పర్యము.

వలన - పుణ్యశీలురయిన మనుష్యులు సర్వదా ఆదరపూర్వకమైన
ధర్మకార్యము చేయుచున్నారు - హేదేవి - నీప్రసాదమునల్లస్వర్గము
ను పొందుచున్నారు త్రిలోకములలో శుభమునుయిచ్చు దానవు
నీవ ॥ ౧౬ ॥ హేదుర్గే - స్మరించినమాత్రమున సమస్తజంతువుల
భీతినిపోగొట్టుచున్నావు - స్వస్థచిత్తముతో నిన్నుస్మరించినవారికి
మిక్కిలిశుభములనిచ్చుచున్నావు - దారిద్ర్యదుఃఖభయమును పోగొట్టు
వారునీకన్నమరియెవరు (గనుక) సమస్తోపకారములు జేయుటకు
దయాళువు నీవగానే ॥ యీరాక్షసులు సంహరించబడుటచేజగత్తునకు
సుఖముగలిగెను - వీరలునరకముపొందుటకై బహుకాలము పాపము
చేయని యనితలంచియు - హేదేవి(దయాళువుగనుక) విరోధులనుస్వర్గ
మునకుపంపుటకయి - యుద్ధమునవారినివధించుచున్నావు ॥ ౧౭ ॥
హేపతివ్రతే-శత్రువులయిన సమస్తరాక్షసులనుచూపుచేతనే భస్మము
చేయలేనిదానవారేమి - అయినను - శత్రువులయందు శస్త్రములను
ప్రయోగించి పుణ్యాత్ములనుగాజేసి స్వర్గస్థులను జేయుటనీయుచితకర్మ
గాదే ॥౧౮ ॥ ఉగ్రమైన ఖడ్గకాంతులయొక్క-ప్రకాశము చేతనున్న-







మూలమ్.

ఓం.........సౌమ్యానియానిరూపాణి త్రైలోక్యేవిచరంతితే — యానిచాత్యర్థఘోరాణి తైరక్షాస్మాంస్తథాభువమ్—ఓం......॥ ౨౬॥ ఓం............ఖడ్గశూలగదాదీని యానిచాస్త్రాణితేంబికే — కరపల్లవసంగీని తైరస్మాన్ రక్షసర్వతః ఓం.........* * * *॥౨౭॥ ఓం.........ఋషిరువాచ — ఓం.........॥ ౨౮॥ ఓం...... ఏవంస్తుతాసురైర్దివ్యైః కుసుమైర్నందనోద్భవైః — అర్చితా జగతాంధాత్రీ తథాగంధానులేపనైః — ఓం......... ॥ ౨౯ ॥ ఓం.....భక్త్యాసమస్తైస్త్రిదశైర్దివ్యైర్ధూపైఃసుధూపితా—ప్రాహ ప్రసాదసుముఖీ సమస్తాన్ప్రణతాన్సురాన్. — ఓం......॥ ౩౦ ॥ ఓం.........దేవ్యువాచ— ఓం......... ॥ ౩౧ ॥ ఓం......... వ్రియతాంత్రిదశాఃసర్వేయదస్మత్తోభివాంఛితం—ఓం.........॥౩౨॥ ఓం.........దేవాఊచుః— ఓం.........॥౩౩॥ ఓం.........భగవత్యాకృతం సర్వంనకించిదవశిష్యతే — యదయంనిహతఃశత్రు రస్మాకంమహిషాసురః — ఓం.........॥౩౪। ఓం......... యదిచాపివరోదేయస్త్వయాఽస్మాకంమహేశ్వరీ — సంస్మృతాసంస్మృతాత్వం

తాత్పర్యము.

త్రిశూలాగ్రకాంతి పుంజముచేతనున్నా రాక్షసుల దృష్టి నశించనిహేతువ యేమనగా చంద్ర ఖండస మమైన నీము ఖావలోకనయేగదా ॥ ౨౦ ॥ హేదేవి — దుష్టులనురాచారములు నాశము జేయుటనీమస్వభావము — రూపమైతెనోయన్యులచే చింతించ శక్యముగానిది — బలమైతెనోదేవతుల పరాక్రమమునుహరించినవారిని (అనగారాక్షసులను) సంహరించగలది — శత్రువులయందును దయా ప్రసరించెడుదానవు ॥౨౧ ॥ నీపరాక్రమము దేనికిసరిబోలును —నీసుందరరూపము శత్రువులభయపెట్టుటరెక్కడ — మనస్సున దయయును యుద్ధమునకఠోరతయును — హేదేవి — త్రిభువనములకు వరప్రదానవైన నీయందేచూచితిమి ॥ ౨౨ ॥ యుద్ధరంగమున శత్రుసంహారము చేసి త్రిలోకములను యావత్తురక్షించితివి — రిపుసమూహములను — స్వర్గలోకమున కనిపితివి — ఉన్మత్తుడయిన మహిషాసురునిచే మాకు గలిగినభయమును — పోగొట్టితివిగనుక నీకు నమస్కరించుచున్నాము ॥ ౨౩ ॥ హేదేవి — త్రిశూలముచే మమ్మురక్షించుము — హేయంబికే ఖడ్గముచే మమ్ము రక్షింపుము — ఘంటాధ్వనిచేతనున్న — అల్లె




మూలమ్.

నోహింసేథాః పరమాపదః- ఓం.........॥ ౩౫ ॥ ఓం.........
యశ్చమర్త్యః స్తవైరేభిస్త్వాంస్తోష్యత్యమలాననే - తస్యవిత్తర్ధివిభ
వైర్ధనదారాదిసంపదామ్ - ఓం.........॥౩౬। ఓం.........
వృద్ధయేఽస్మత్ప్రసన్నాత్వంభవేథాఃసర్వదాంబికే - ఓం......॥౩౭॥
ఓం.........ఋషిరువాచ- ఓం.........॥౩౮॥ ఓం.........
ఇతిప్రసాదితాదేవైర్జగతోఽర్థేతథాత్మనః - తథేత్యుక్త్వాభద్రకా
ళీబభూవాన్తర్హితానృప - ఓం.........॥౩౯॥ ఓం.........
ఇత్యేతత్కథితంభూప సంభూతాసాయథాపురా - దేవీదేవశరీరేభ్యో
జగత్త్రయహితైషిణీ- ఓం.........॥౪౦॥ ఓం.........పునశ్చగౌరీ
దేహాత్సాసముద్భూతా యథాఽభవత్ - వధాయ దుష్టదైత్యా
నాంతథా శుంభనిశుంభయోః - ఓం............... ॥౪౧॥
ఓం.........రక్షణాయచలోకానాం దేవానాముపకారిణీ -తచ్ఛృ
ణుష్వమయాఖ్యాతం యథావత్కథయామితే-ఓం.........॥౪౨॥

తాత్పర్యము.

త్రాటిధ్వనిచేతనున్న - మమ్మురక్షింపుము ॥ ౨౪ ॥ హేఈశ్వరీ
హేచండికే - నీయొక్కత్రిశూలమునుత్రిప్పి - ప్రాక్పశ్చిమోత్తర
దక్షిణములయందు రక్షింపుము ॥౨౫॥ త్రిలోకములయందు నీయొక్క
యేయేసౌమ్య ఘోరరూపములు సంచరించుతూ నుంటున్నవో యవి
మమ్మును యీభూమిని పాతాళమును (చకారగము పాతాళపరము)
రక్షించుగాక ॥ ౨౬ ॥ హేఅంబికే - నీహస్తపల్లవములయందుగల
ఖడ్గశూలగదాద్యస్త్రములచే మమ్మ-యల్లప్పుడును రక్షించుము॥౨౭॥
ఋషి పలికెను ॥ ౨౮ ॥ జగద్ధాత్రియైన దేవిని యీప్రకారము దేవ
తులు స్తుతించి సుగంధద్రవ్యలేపనము చేతనున్న- నందనోద్భవమయిన
దివ్యపుష్పములచేతనున్న-పూజించి ॥౨౯॥సమస్తదేవతులు భక్తిపూర్వ
కముగాదివ్యమైన ధూపవస్తువులచే ధూపమువేసినందున ప్రసన్నురా
లయి నమస్కరించుచున్న సమస్తదేవతలనుగూర్చి దేవిపలికెను ॥౩౦॥
దేవి పలికెను ॥౩౧॥ (మీరు) సమస్తదేవతులు- నానుంచి మీమనోభీ
ష్టమైన వరమును కోరుడు ॥౩౨॥ దేవతులు పలికిరి ॥౩౩॥ యీమాత్ర
త్రమైన మహిషాసురుడు చంపబడుటచే నీవల్ల సర్వమును జేయబడెను-




మూలమ్.

ఇతి శ్రీ... చతుర్థోధ్యాయః - ఉవాచ ॥౫॥ అర్ధ॥ ౨॥

శ్లో ॥ ౩౫ ॥ ఏవం ॥ ౪౨ ॥ ఆది ॥ ౨౫౮॥

తాత్పర్యము.

యిఖనేమియులేదు ॥౩౪॥ హేమహేశ్వరి - మాకేదైనను వరమిచ్చె దవేని మేముసంస్మరించిన మాత్రమున మాయొక్కసకలాపదలను నశింపజేయుదునని వరమొసగుము ॥౩౫। హేఅమలాననే-యేమనుష్యుడీస్తోత్రములచేనిన్ను స్తుతించునోవాని- విత్తవృద్ధియు- ధనదారాది సంపద్వృద్ధియుచేసి హేయంబికే యల్లప్పుడును మాకుప్రసన్నురాలవుగమ్మా ॥ ౩౬ ॥ ౩౭ ॥ ఋషిపలికెను ॥౩౮॥ హేరాజా- యీప్రకారముదేవతులచేత- తమకొరకును- జగత్తుకొరకును ప్రార్థించబడినదయి- మంచిదని వరములొసగి భద్రకాళియంతర్ధానమయ్యెను ॥౩౯॥ హేరాజ- పూర్వకాలమున త్రిలోకోపకారార్థమయి-దేవతుల శరీరమునుండి పుట్టినవిధమునీకు చెప్పితిని ॥౪౦॥ తిరిగిదుష్టరాక్షసులయిన శుంభనిశుంభులను వధించుటకున్ను - లోకములనురక్షించుటకున్ను - దేవతుల కుపకారమొనరించెడు (అంబిక) - గౌరీదేహమునుండి యేరీతి నుద్భవమయ్యెనో అది సవిస్తరముగా నీకు చెప్పుచున్నాను వినుము ॥ ౪౧ ॥ ౪౨ ॥

ఇతి మధ్యమచరితమ్.




ఓం

శ్లో॥ ఘంటాశూలహలానిశంఖముసలే చక్రంధనుస్సాయకాం -
హస్తాబ్జైర్దధతీంఘనాంతవిలసచ్ఛీతాంశుతుల్యప్రభాం -
గౌరీదేహసముద్భవాం త్రిజగతామాధారభూతాంమహా -
పూర్వామత్రసరస్వతీ మనుభజే శుంభాదిదైత్యార్దనీం ॥

శ్రీ మహాసరస్వతీ.

శ్లో॥ అజాంపురాణీమమరాంసనాతనీం - చతుర్భుజాంపుస్తకమక్షధారి
ణీం - వరాభయాభ్యాం మనుశోభిహస్తాం నమామితాం - జా
డ్యజరావినాశినీం - సరస్వతీంత్వామనునౌమివాచం - వాచం
ప్రదా హంసవరాధిరూఢాం - ముక్తామణిద్యోతితకంఠహారాం-
భాగ్యైకలభ్యాం పరమాంపవిత్రాం ॥




అథ ఉత్తరచరితమ్

అస్యశ్రీ ఉత్తరచరిత్రస్య - రుద్రఋషిః - మహాసరస్వతీదేవతా - అనుష్టుప్ఛందః భీమాశక్తిః - భ్రామరీబీజం - సూర్యస్తత్వమ్ - సామవేదోమూర్తిః - మహాసరస్వతీప్రీత్యర్థే ఉత్తరచరిత్రపాఠేవినియోగః ॥ ఘంటాశూలహలానిశంఖముసలేచక్రం ధనుః సాయకాన్ । హస్తాబ్జైర్దధతీంఘనాంతవిలసచ్ఛీతాంశు తుల్యప్రభాం - గౌరీదేహసముద్భవాం త్రిజగతా మాధారభూతాంమహా - పూర్వామత్రసరస్వతీ మనుభజేశుంభాదిదైత్యార్దినీమ్॥

మూలమ్.

ఓం.........ఋషిరువాచ - ఓం............ ॥ ౧ ॥

ఓం.........పురాశుంభనిశుంభాభ్యామసురాభ్యాం శచీపతేః - త్రైలోక్యంయజ్ఞభాగాశ్చహృతామదబలాశ్రియాత్ - ఓం......॥౨

ఓం.........తావేవసూర్యతాం తద్వదధికారం తథైందవం - కౌబేరమథయామ్యంచ చక్రాతేవరుణస్యచ - ఓం.........॥ ౩ ॥

ఓం......... తావేవపవనర్ధించ చక్రతు వహ్నికర్మచ - తతోదేవావినిర్ధూతా భ్రష్టరాజ్యాఃపరాజితాః-ఓం.........॥౪॥

ఓం.........హృతాధికారాస్త్రిదశాస్తాభ్యాం సర్వేనిరాకృతాః - మహాసురాభ్యాంతాందేవీం సంస్మరంత్యపరాజితాం-.........॥౫॥

తాత్పర్యము.

ఋషిపలికెను. ॥ ౧ ॥ పూర్వకాలమున శుంభనిశుంభులనురాక్షసులు బలముచేమదించి శచీపతియైనయింద్రుని త్రిలోకములను యజ్ఞభాగములను హరించిరి ॥ ౨ ॥ వారిద్దరే సూర్యచంద్రాధికారములనున్ను - కుబేర- యమ- వరుణులయధికారమును వహించిరి ॥ ౩ ॥ వారిద్దరే వాయ్వగ్నియధికారములనున్ను పొందిరి- అప్పుడు దేవతులు ఓడినవారయి - వెళ్ళగొట్టబడిరాజ్యభ్రష్టులయిరి । ౪ ॥ ఆమహాసురులచే సమస్తదేవతలు తమయధికారములను తీసికొబడి వెళ్ళగొట్టబడినవారయి - పరాజయము పొందనటువంటి దేవినిసంస్మరించిరి ॥ ౫ ॥ సమస్తమయినయాపదలను స్మరించినతక్షణము - నశింపజేయుదునని




మూలమ్.

ఓం........తయాస్మాకం వరో దత్తో యథాపత్సుస్మృతాఖిలాః -
భవతాం నాశయిష్యామి తత్క్షణాత్పరమాపదః - ఓం........॥ ౬ ॥
ఓం........ఇతికృత్వామతిం దేవాహిమవంతం నగేశ్వరం - జగ్ముః
స్తత్ర తతో దేవీం విష్ణుమాయాం ప్రతుష్టువుః - ఓం........॥ ౭ ॥
ఓం........ * * * * - దేవా ఊచుః ఓం........॥ ౮ ॥
ఓం........నమో దేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమః - నమః
ప్రకృత్యై భద్రాయై నియతాః ప్రణతాః స్మతాం - ఓం........॥౯
ఓం........రౌద్రాయై నమో నిత్యాయై గౌర్యై ధాత్ర్యై నమో నమః -
జ్యోత్స్నాయై చేందురూపిణ్యై సుఖాయై సతతం నమః - ఓం......॥౧౦॥
ఓం........కల్యాణ్యై ప్రణతాం వృద్ధ్యై సిద్ధ్యై కుర్మో నమో నమః నైఋ
త్యై భూభృతాం లక్ష్మ్యై శర్వాణ్యై తే నమో నమః - ఓం........॥౧౧॥
ఓం .... దుర్గాయై దుర్గపారాయై సారాయై సర్వకారిణ్యై -
ఖ్యాత్యై తథైవ కృష్ణాయై ధూమ్రాయై సతతం నమః -ఓం......॥౧౨॥
ఓం........అతిసౌమ్యాతిరౌద్రాయై నతా స్తస్యై నమో నమః -
నమో జగత్ప్రతిష్ఠాయై దేవ్యై కృత్యై నమో నమః - ఓం........॥౧౩॥

తాత్పర్యము.

యాదేవి వరములొసగియున్నది ॥ ౬ ॥ అని-మనస్సునయోచించి -
దేవతులు పర్వతరాజైన హిమవంతునిగూర్చి -వెళ్ళిఅక్కడ విష్ణుమా
యయైన దేవినిగూర్చిస్తోత్రముచేసిరి ॥ ౭ ॥ దేవతులు పలికిరి ॥ ౮ ॥
దేవికి నమస్కారము - మహాదేవికి - మంగళస్వరూపిణికి యెల్లప్పు
డునమస్కారము - ప్రకృతికొరకు నమస్కారము - భద్రయైన దే
వికి నేమవంతులమయి నమస్కరించుచున్నాము॥ ౯ ॥ రౌద్రస్వరూ
పిణికి నమస్కారము- నిత్యయై - ధాత్రియై - వెన్నెలరూపిణియై
చంద్రరూపిణియైసుఖరూపిణియైనగౌరికినమస్కరించుచున్నాము॥ ౧౦
కల్యాణికినమస్కారము - వృద్ధిరూపిణికి సిద్ధిరూపిణికి నమస్కారము-
నిఋఋతిస్వరూపిణికి - రాజుల లక్ష్మికి - శర్వాణికి నమస్కా-
రము ॥౧౧॥ దుర్గాదేవికి- కష్టములను దాటించెడుదానికి సారస్వరూ
పిణికి సర్వకారిణికి - ఖ్యాతిరూపిణికి - కృష్ణరూపిణికి -
ధూమ్రవతికి- యల్లప్పుడును నమస్కారములు ॥౧౨॥ అతిసౌమ్య -
యతిరౌద్రరూపిణికి వినయపూర్వక నమస్కారము- నమస్కారము-
జగత్ప్రతిష్టారూపిణికి నమస్కారము - కార్యరూపిణియైనదేవికి నమ




మూలమ్.

ఓం.........యాదేవీసర్వభూతేషు విష్ణుమాయేతిశబ్దితా- నమస్తస్యై
ఓం......... ॥౧౪॥ ఓం.........నమస్తస్యై -ఓం......॥౧౫॥
ఓం.........నమస్తస్యై నమోనమః - ఓం......... ॥౧౬॥
ఓం.........యాదేవీసర్వభూతేషుచేతనేత్యభిధీయతే - నమస్తస్యై
ఓం.........॥౧౭॥ ఓం.........నమస్తస్యై - ఓం......॥౧౮॥
ఓం.........నమస్తస్యైనమోనమః - ఓం......... ॥౧౯॥
ఓం.........యాదేవీసర్వభూతేషుబుద్ధిరూపేణసంస్థితా- నమస్తస్యై
ఓం.........॥౨౦॥ ఓం.........నమస్తస్యై- ఓం......॥౨౧॥
ఓం......... నమస్తస్యైనమోనమః - ఓం......... ॥ ౨౨ ॥
ఓం......యాదేవీసర్వభూతేషు నిద్రారూపేణసంస్థితానమస్తస్యై-
ఓం...... ॥౨౩॥ ఓం.........నమస్తస్యై - ఓం...... ॥౨౪॥
ఓం......నమస్తస్యైనమోనమః-ఓం......॥౨౫॥ఓం......యాదేవీ
సర్వభూతేషుక్షుధా రూపేణసంస్థితా - నమస్తస్యై ఓం.........
॥ ౨౬ ॥ ఓం.........నమస్తస్యై - ఓం .... ॥ ౨౭ ॥
ఓం.........నమస్తస్యై నమోనమః - ఓం......... ॥ ౨౮ ॥

తాత్పర్యము.

స్కారము - నమస్కారము ॥౧౩॥ యేదేవి సర్వభూతములయందు
విష్ణుమాయయని పలుకబడుచున్నదో - ఆదేవికి నమస్కారము॥౧౪॥
ఆదేవికి నమస్కారము ॥౧౫॥ ఆదేవికి నమస్కారము-నమస్కారము
నమస్కారము ॥౧౬॥ యేదేవి సర్వభూతముల యందును - చేతన
(చిత్తవృత్తి) యనిపలుకబడుచున్నదో ఆదేవికినమస్కారము ॥౧౭॥
ఆదేవికి నమస్కారము ॥౧౮। ఆదేవికి నమస్కారము- నమస్కారము
నమస్కారము ॥౧౯॥ యేదేవి సర్వభూతములయందును - బుద్ధిరూప
ముచేత నివసించియున్నదో ఆదేవికి నమస్కారము ॥ ౨౦ ॥ ఆదేవికి
నమస్కారము ॥ ౨౧ ॥ ఆదేవికి నమస్కారము నమస్కారము
నమస్కారము ॥౨౨॥ యేదేవి సర్వభూతములయందు నిద్రా
రూపముచే నివసించియున్నదో - ఆదేవికి నమస్కారము ॥ ౨౩ ॥
ఆదేవికి నమస్కారము ॥౨౪॥ ఆదేవికి నమస్కారము - నమస్కా
రము - నమస్కారము ॥ ౨౫ ॥ యేదేవి సర్వభూతములయందు
ఆకలిరూపముతో నివసించియున్నదో - ఆదేవికినమస్కారము ॥౨౬॥
ఆదేవికి నమస్కారము ॥౨౭॥ ఆదేవికి నమస్కారము - నమస్కా







మూలమ్.

ఓం.........యాదేవీసర్వభూతేషుఛాయా రూపేణసంస్థితా - నమస్తస్యై - ఓం.........॥ ౨౯ ॥ ఓం......... నమస్తస్యై - ఓం......... ॥ ౩౦ ॥ ఓం......... నమస్తస్యైనమోనమః - ఓం.........॥౩౧॥ ఓం.........యాదేవీసర్వభూతేషుశక్తి రూపేణసంస్థితా - నమస్తస్యై - ఓం.........॥౩౨॥ ఓం.........నమస్తస్యై- ఓం.........॥౩౩॥ ఓం.........నమస్తస్యైనమోనమః॥ ఓం.........॥౩౪॥ ఓం.........యాదేవీసర్వభూతేషు తృష్ణా రూపేణసంస్థితా - నమస్తస్యై - ఓం......... ॥ ౩౫ ॥ ఓం......... నమస్తస్యై - ఓం......... ॥ ౩౬ ॥ ఓం......... నమస్తస్యైనమోనమః - ఓం......... ॥ ౩౭ ॥ ఓం.........యాదేవీసర్వభూతేషు శాంతిరూపేణసంస్థితా - నమస్తస్యై - ఓం.........॥ ౩౮ ॥ ఓం.........నమస్తస్యై - ఓం.........॥ ౩౯ ॥ ఓం.........నమస్తస్యై నమోనమః - ఓం.........॥ ౪౦ ॥ ఓం.........యాదేవీసర్వభూతేషు జాతి రూపేణసంస్థితా - నమస్తస్యై - ఓం.........॥౪౧॥ ఓం.....

తాత్పర్యము.

రము - నమస్కారము ॥౨౮॥ యేదేవి సర్వభూతములయందును ఛాయా (ప్రతిబింబ) రూపముతో నివసించియున్నదో - ఆదేవికి నమస్కారము ॥౨౯॥ ఆదేవికి నమస్కారము ॥౩౦॥ ఆదేవికి నమస్కారము - నమస్కారము - నమస్కారము ॥౩౧॥ యేదేవి సర్వభూతములయందును శక్తి (సామర్థ్య) రూపముచే నివసించియున్నదో - ఆదేవికినమస్కారము ॥౩౨॥ ఆదేవికి నమస్కారము ॥౩౩॥ ఆదేవికి నమస్కారము - నమస్కారము - నమస్కారము ॥౩౪॥ యేదేవి సర్వభూతములయందును ఆశా (దాహ) రూపముచే నివసించియున్నదో- ఆదేవికినమస్కారము ॥ ఆదేవికి నమస్కారము ॥ ౩౬ ॥ ఆదేవికి నమస్కారము - నమస్కారము - నమస్కారము ॥ ౩౭ ॥ యేదేవి సర్వభూతములయందును - సహనరూపముచే నివసించియున్నదో - ఆదేవికి నమస్కారము ॥౩౮॥ ఆదేవికి నమస్కారము॥౩౯॥ ఆదేవికి నమస్కారము - నమస్కారము - నమస్కారము ॥ ౪౦ ॥ యేదేవి సర్వభూతములయందునుజాతిరూపముచే నివసించుచున్నదో - ఆదేవికి నమస్కారము ॥ ౪౧ ॥ ఆదేవికి నమస్కారము ॥ ౪౨ ॥







మూలమ్.

నమస్తస్యై - ఓం............ ॥ ౪౨ ॥ ఓం............
నమస్తస్యై నమోనమః - ఓం.........॥ ౪౩ ॥ ఓం.........
యాదేవీసర్వభూతేషు లజ్జారూపేణసంస్థితా - నమస్తస్యై -
ఓం.........॥ ౪౪ ॥ ఓం.........నమస్తస్యై - ఓం...॥౪౫॥
ఓం.........నమస్తస్యైనమోనమః - ఓం............॥ ౪౬॥
ఓం.........యాదేవీసర్వభూతేషు శాంతిరూపేణసంస్థితా - నమ
స్తస్యై - ఓం.........॥౪౭॥ ఓం............నమస్తస్యై -
ఓం.........॥ ౪౮ ॥ ఓం.........నమస్తస్యై నమోనమః -
ఓం......॥౪౯॥ ఓం......యాదేవీసర్వభూతేషు శ్రద్ధారూపేణసం
స్థితా-నమస్తస్యై-ఓం......॥౫౦॥ఓం......నమస్తస్యై-ఓం....॥
౫౧॥ఓం.........నమస్తస్యైనమోనమః - ఓం......... ॥ ౫౨ ॥
ఓం......... యాదేవీసర్వభూతేషు కాంతిరూపేణసంస్థితా -
నమస్తస్యై - ఓం......... ॥౫౩॥ ఓం.........నమస్తస్యై -
ఓం.........॥ ౫౪ ॥ ఓం .... నమస్తస్యైనమోనమః ॥
ఓం.........॥౫౫॥ ఓం.........యాదేవీసర్వభూతేషు లక్ష్మీరూ

తాత్పర్యము.

ఆదేవికి నమస్కారము - నమస్కారము - నమస్కారము ॥ ౪౩ ॥
యేదేవి సర్వభూతములయందును శిగ్గురూపముచేనివసించియున్నదో -
ఆదేవికి నమస్కారము ॥౪౪॥ ఆదేవికి నమస్కారము ॥౪౫॥ ఆదేవికి
నమస్కారము - నమస్కారము- నమస్కారము ॥౪౬॥ యేదేవి
సర్వభూతములయందును శాంతిరూపముచేత వసించియున్నదో -
ఆదేవికి నమస్కారము ॥౪౭॥ ఆదేవికి నమస్కారము ॥౪౮॥ ఆదేవికి
నమస్కారము - నమస్కారము- నమస్కారము ॥౪౯॥ యేదేవి
సర్వభూతములయందును శ్రద్ధారూపముచే నివసించియున్నదో -
ఆదేవికి నమస్కారము ॥౫౦॥ ఆదేవికి నమస్కారము ॥౫౧॥
ఆదేవికి నమస్కారము- నమస్కారము- నమస్కారము॥౫౨॥ యేదే
విసర్వభూతములయందును కాంతిరూపముచే నివసించియున్నదో -
ఆదేవికి నమస్కారము ॥౫౪॥ ఆదేవికి నమస్కారము-నమస్కారము
నమస్కారము॥౫౫॥యేదేవి సర్వభూతములయందును (లక్ష్మీసంపత్తి)
రూపముచే నివసించియున్నదో - ఆదేవికి నమస్కారము - ఆదే
వికి నమస్కారము॥౫౬॥ఆదేవికినమస్కార-నమస్కారము-నమస్కా







మూలమ్.

షేణసంస్థితా - నమస్తస్యై - ఓం.........||౧౬|| ఓం.........
నమస్తస్యై - ఓం.........||౧౭|| ఓం.........నమస్తస్యైనమో
నమః - ఓం.........||౧౮|| ఓం.........యాదేవీసర్వభూతేషు
వృత్తి రూపేణసంస్థితా - నమస్తస్యై - ఓం.........||౧౯||
ఓం.........నమస్తస్యై - ఓం.........||౨౦||ఓం.........నమ
స్తస్యైనమోనమః - ఓం.........||౨౧|| ఓం.........యాదేవీ
సర్వభూతేషు స్మృతిరూపేణసంస్థితా-నమస్తస్యై- ఓం.........||౨౨||
ఓం.........నమస్తస్యై - ఓం......... ౨౩ || ఓం.........
నమస్తస్యైనమోనమః - ఓం......... | ౨౪ || యాదేవీసర్వభూ
తేషు దయారూపేణసంస్థితా - నమస్తస్యై - ఓం......... ౨౫||
ఓం.........నమస్తస్యై - ఓం......... || ౨౬ || ఓం.........నమ
స్తస్యైనమోనమః - ఓం......... || ౨౭ || ఓం.........యాదే
వీసర్వభూతేషు తుష్టిరూపేణసంస్థితా-నమస్తస్యై ఓం.........|| ౨౮||
ఓం.........నమస్తస్యై ఓం.........|| ౨౯ || ఓం.........నమ
స్తస్యైనమోనమః- ఓం ....|| ౩౦ || ఓం.........యాదేవీసర్వ
భూతేషు మాతృరూపేణసంస్థితా-నమస్తస్యై - ఓం......... ||౩౧ ||

తాత్పర్యము.

రము||౧౮|| యేదేవి సర్వభూతములయందును జీవనోపాధిగా నున్నదో
ఆదేవికి నమస్కారము ||౧౯|| ఆదేవికి నమస్కారము||౨౦|| ఆదేవికి
నమస్కారము - నమస్కారము - నమస్కారము ||౨౧|| యేదేవి
సర్వభూతములయందును తెలివిరూపముతోనున్నదో - ఆదేవికి నమ
స్కారము||౨౨|| ఆదేవికి నమస్కారము ||౨౩||ఆదేవికి నమస్కారము
నమస్కారము - నమస్కారము ||౨౪|| యేదేవి సర్వభూతములయం
దునుదయారూపమునవసించియున్నదో-ఆదేవికినమస్కారము||౨౫||
ఆదేవికి నమస్కారము || ౨౬|| ఆదేవికి నమస్కారము - నమస్కా
రము- నమస్కారము || ౨౭ || యేదేవి సర్వభూతములయందును -
సంతోషరూపముతో నివసించియున్నదో ఆదేవికి నమస్కారము||౨౮
ఆదేవికి నమస్కారము || ౨౯ || ఆదేవికి నమస్కారము - నమస్కా
రము- నమస్కారము || ౩౦ || యేదేవి సర్వభూతములయందును -
తల్లిరూపముతో నివసించియున్నదో - ఆదేవికి నమస్కారము || ౩౧
ఆదేవికి నమస్కారము || ౩౨ || ఆదేవికి నమస్కారము- నమస్కా
రము- నమస్కారము || ౩౩ || యేదేవి సర్వభూతముల యందును







మూలమ్.

ఓం.........నమ స్తస్యై ఓం.........॥ ౨౨॥ ఓం.........నమ స్తస్యై నమోనమః - ఓం.........॥ ౨౩ ॥ ఓం.....యాదేవీసర్వభూతేషు భ్రాంతి రూపేణసంస్థితా-నమ స్తస్యై ఓం.....॥ ౨౪ ॥ ఓం.........నమ స్తస్యై- ఓం ....॥ ౨౫ ॥ ఓం......నమ స్తస్యైనమోనమః.........॥ ౨౬ ॥ ఓం.........ఇంద్రియాణామధిష్ఠాత్రీభూతానాంచాఖిలేషుయా - భూతేషు సతతంతస్యై వ్యాప్త్యైదేవ్యైనమోనమః ఓం.........॥౨౭॥ ఓం.....చితిరూపేణయాకృత్స్నమేతద్వ్యాప్యస్థితాజగత్ నమ స్తస్యై- ఓం......॥ ౨౮ ॥ ఓం.........నమ స్తస్యై - ఓం........ ॥ ౨౯ ॥ ఓం.........నమ స్తస్యైనమోనమః-ఓం.........॥౩౦॥ఓం......స్తుతాసురైః పూర్వమభీష్టసంశ్రయాత్తథా సురేంద్రేణదినేషుసేవితా కరోతుసానః-శుభహేతురీశ్వరీ - శుభానిభద్రాణ్యభిహన్తుచాపదః ఓం.........॥౩౧॥ ఓం.........యాసాంప్రతంచోద్ధత దైత్యతాపితైరస్మాభిరీశాచసురైర్నమస్యతే- యాచస్మృతాతత్క్షణమేవహన్తినః సర్వాపదోభక్తి వినమ్రమూర్తిభిః - ఓం.........॥౩౨॥

తాత్పర్యము.

మోహ (భ్రమ) రూపముచే నివసించియున్నదో-ఆదేవికి నమస్కారము॥ ౨౪॥ ఆదేవికి నమస్కారము॥ ౨౫॥ ఆదేవికి నమస్కారము-నమస్కారము నమస్కారము॥౨౬॥ యేదేవిసకలభూతములయింద్రియములకధిదేవతయో- యేదేవి సకలభూతములయందు వ్యాప్తిరూపకమైనదో ఆదేవికినమస్కారము నమస్కారము ॥ ౨౭ ॥ యేదేవి చిద్రూపముచే జగత్తును దట్టముగా వ్యాపించి యున్నదో ఆదేవికి నమస్కారము ॥ ౨౮ ॥ ఆదేవికి నమస్కారము ॥ ౨౯ ॥ ఆదేవికి నమస్కారము - నమస్కారము - నమస్కారము ॥ ౩౦ ॥ పూర్వకాలమున తమయభీష్టమునుపొందుటచే దేవతులమయిన యేమాచేతను - యేదేవిస్తుతించబడెనో - ఇంద్రునిచేత బహుకాలము (ప్రతిదినము) యేదేవియర్చించబడెనో శుభములకు హేతువయిన నాయీశ్వరీ (ఆదేవతులమైనమాకు) శుభములను క్షేమములను చేయుగాక-యాపదలను పోగొట్టుగాక ॥ ౩౧ ॥ ప్రచండదైత్యులచేత యల్లప్పుడును దుఃఖమునుపొందిన (దేవతులమైనమాచేత) యేదేవి నమస్కరించబడుచున్నదో -యేదేవిభక్తిచే నమ్రభావము గలవారమై

మూలమ్.

ఓం.........ఋషిరువాచ......... ॥౮౩॥ ఓం.........ఏవం
స్తవాదియుక్తానాం దేవానాంతత్రపార్వతీ - స్నాతుమభ్యాయయౌ
తోయేజాహ్నవ్యా నృపనందన - ఓం.. ......॥౮౪॥ ఓం......
సాఽబ్రవీత్తాన్సురాన్సుభ్రూర్భవద్భిస్స్తూయతేఽత్రకా - శరీరకోశత
శ్చాస్యాః సముద్భూతాఽబ్రవీచ్ఛివా-ఓం.........॥౮౫॥ ఓం......
స్తోత్రంమమైతత్క్రియతేశుంభదైత్యనిరాకృతైః - దేవైః సమే
తైః సమరేనిశుంభేన పరాజితైః-ఓం.........॥౮౬।ఓం.........
శరీరకోశాద్యత్తస్యాః పార్వత్యా నిఃసృతాంబికా - కౌశికీతి
సమస్తేషు తతోలోకేషు గీయతే ఓం .... ॥౮౭॥
ఓం.........తస్యాంవినిర్గతాయాంతు కృష్ణాఽభూత్సాపిపార్వ
తీ-కాళికేతిసమాఖ్యాతా హిమాచలకృతాశ్రయా - ఓం.........
॥౮౮॥ ఓం.........తతోఽంబికాంపరంరూపం బిభ్రాణాంసు
మనోహరం - దదర్శచండోముండశ్చ భృత్యౌ శుంభనిశుంభయోః -
ఓం......... ॥౮౯। ఓం.........తాభ్యాంశుంభాయచాఖ్యాతా
సాతీవసుమనోహరా - కాప్యాస్తే స్త్రీమహారాజ భాసయంతీహిమా

తాత్పర్యము.

స్మరించినమాత్రమున తత్క్షణం మాయాపదలను పోగొట్టుచున్నదో
(ఆదేవిమాపు శుభక్షేమములను నిచ్చుగాక॥౮౨ ఋషిపలికెను ॥౮౩॥
హేరాజ - యీప్రకారముస్తోత్రముచేయుచున్న దేవతులయెదుట
గంగాతోయమున స్నానముచేయుటకై పార్వతీదేవి వచ్చెను ॥౮౪॥
సుందరమైనభృకుటిచే శోభించెడు పార్వతి - మీరు యేదేవతనుగూ
ర్చిస్తోత్రముచేయుచున్నారని యాదేవతులనడుగచుండ - పార్వతీశరీర
మునుండి శివా (యనుశక్తి) పుట్టి పలికెను ॥౮౫॥ యుద్ధమున ని
శుంభునిచే నోడిపోయి శుంభదైత్యునిచేనిరాకరించబడిన యీదేవతులం
దరు నన్నుగూర్చి స్తోత్రము చేయుచున్నారు ॥౮౬॥ పార్వతీశరీరము
నుండి బైలువెడలినఅంబికసమస్తలోకములయందు కౌశికియని వాడు
కొనబడుచున్నది ॥౮౭॥ ఆకౌశికి బైలువెడలినందున పార్వతీదేవి
నల్లనిరూపమునుపొంది - కాళికయనిపిలువబడి హిమాచలపర్వతము
నాశ్రయించెను ॥౮౮॥ పిమ్మట శుంభనిశుంభులభృత్యులయిన చం
డముండులు కేవలమనోహరరూపమును ధరించి భ్రమింపజేసెడు యం
బిక (కౌశిక)ను చూచినవారలయి ॥౮౯॥ హేమహారాజ - మిక్కిలి




మూలమ్.

చలం - ఓం.........॥౯౦॥ ఓం.........నైవతాదృక్క్వచిద్రూ
పంద్దృష్టంకేనచిదుత్తమం - జ్ఞాయతాంకాప్యసౌదేవీ గృహ్యతాంచా
సురేశ్వర - ఓం.........॥౯౧। ఓం.........స్త్రీరత్నమతిచా
ర్వంగీద్యోతయంతీదిశస్త్విషా - సాతుతిష్ఠతిదైత్యేంద్ర తాంభవాన్ద్ర
ష్టుమర్హతి - ఓం.........॥౯౨॥ ఓం.........యానిరత్నాని
మణయోగజాశ్వాదీనివైప్రభో - త్రైలోక్యేతుసమస్తాని సాంప్రతం
భాంతితేగృహే - ఓం.........॥౯౩॥ ఓం.........ఐరావతః
సమానీతో గజరత్నంపురందరాత్ - పారిజాతతరుశ్చాయం తథైవో
చ్చైఃశ్రవాహయః - ఓం.........॥౯౪॥ ఓం.........విమానం
హంససంయుక్త మేతత్తిష్ఠతితేఽంగణే - రత్నభూతమిహానీతంయదాసీ
ద్వేధసోఽద్భుతం - ఓం.........॥౯౫॥ ఓం.........నిధిరేష
మహాపద్మః సమానీతోధనేశ్వరాత్ - కింజల్కినీందదావాబ్ధి ర్మా
లామమ్లానపంకజాం - ఓం.........॥౯౬। ఓం.........

తాత్పర్యము.

మనోహరమై యొకానొక స్త్రీ హిమాచలమున శోభించుచున్నదని
చండముండులు శుంభునితో చెప్పిరి ॥౯౦॥ హేయసురేశ్వర - అటు
వంటి ఉత్తమరూపవతిని యెవరును యెక్కడను చూచియుండరు -
ఆదేవియెవరో యెరుగతగ్గదియు గ్రహించతగ్గదియు యగును ॥ ౯౧ ॥
స్త్రీలలోరత్నమువంటిది- అతిసుందరమైన శరీరముగలదియయి దిక్కు-
లను వెలిగింపజేయుచు కూర్చుండియున్నది హేదైత్యేంద్రతమరుచూడ
దగినదియౌను ॥౯౨॥ హేమహారాజ - మూడులోకములయందుగల
శ్రేష్ఠములయిన మణులు గజాశ్వాదులు - సమస్తము మీగృహము
నందు యీసమయమున శోభించుచున్నవి ॥ ౯౩ ॥ గజరత్నమయిన
ఐరావతమును యీపారిజాతవృక్షమును - ఉచ్చైశ్శ్రవమను యశ్వ
(రత్న) మును ఇంద్రునివద్దనుండి తేబడినవి॥౯౪॥ బ్రహ్మదేవునియొక్క-
రత్నఖచితమై అత్యద్భుతమైన విమానశ్రేష్ఠము హంసయుక్తముగా
భూలోకమునకు తేబడి మీఅంగణమునయుంచబడియున్నది ॥ ౯౫ ॥
కుబేరునివద్దనుండి మహాపద్మమనుధనము తేబడినది సముద్రుడు
యెన్నటికిని వాడిపోవని కింజల్కినీపద్మమాలను యిచ్చెను ॥ ౯౬ ॥

మూలమ్.

ఛత్రంతేవారుణం గేహే కాంచనస్రావి తిష్ఠతి - తథాఽయంస్యం
దనవరో యఃపురాఽసీత్ప్రజాపతేః - ఓం......... ॥ ౯౭ ॥
ఓం.........మృత్యోరుత్క్రాంతిదా నామశక్తిరీశత్వయాఽహృ
తా - పాశఃసలిలరాజస్య భ్రాతుస్తవపరిగ్రహే - ఓం.........
॥ ౯౮ ॥ ఓం.........నిశుంభస్యాబ్ధిజాతాశ్చ సమస్తారత్నజాతయః-
వహ్నిశ్చాపిదదౌతుభ్యమగ్నిశౌచేచవాససీ - ఓం.........॥ ౯౯ ॥
ఓం.........ఏవందైత్యేంద్రరత్నాని సమస్తాన్యాహృతానితే- స్త్రీ
రత్నమేషాకల్యాణీత్వయాకస్మాన్నగృహ్యతే- ఓం.........॥౧౦౦

ఓం.........ఋషిరువాచ- ఓం.........॥౧॥ ఓం.........
నిశమ్యేతివచఃశుంభః సతదాచణ్డముణ్డయోః - ప్రేషయామాససుగ్రీ
వందూతందేవ్యామహాసురం - ఓం.........॥ ౨ ॥ఓం.........
ఇతిచేతిచవక్తవ్యా సాగత్వావచనాన్మమ - యథాచాభ్యేతిసంప్రీత్యా
తథాకార్యంత్వయాలఘు - ఓం.........॥ ౩ ॥ ఓం.........సత

తాత్పర్యము.

స్వర్ణమును స్రవించెడు వరుణఛత్రమును - పూర్వకాలమున బ్రహ్మ
వద్దనుండిన యీరథశ్రేష్ఠమును నీదు గృహమునయున్నవి ॥ ౯౭ ॥
హేరాజ- యముని ఉత్క్రాంతిదాయను శక్తిని (ఆయుధవిశేషము)
మీచేహరింపబడినది - సముద్రరాజుయొక్క ఆపాశమును నీతమ్ముని
కొరకు గ్రహింపబడినది ॥ ౯౮ ॥ సముద్రోత్పన్నమైన సమస్తరత్న
జాతులున్ను - నిశుంభుని (గృహమున)యున్నవి - అగ్నిహోత్రుడు
కొరకుతనవలె పరిశుద్ధమైన వస్త్రయుగ్మమును యిచ్చెను॥ ౯౯ ॥ హేదై
త్యేంద్రయీప్రకారము సమస్తరత్నములున్ను మీచే హరింపబడినవి -
కల్యాణములనుయిచ్చు యీ స్త్రీరత్నమును - మీరుయేలగ్రహించకపో
వలెను॥ ౧౦౦ ॥

ఋషిపలికెను ॥ ౧ ॥ శుంభుడాసమయమున చండముండుల
వచనములీప్రకారముగావిని - మహాసురుడయిన సుగ్రీవుని దూతగా
దేవివద్దికి పంపెను ॥ ౨ ॥ ఆదేవివద్దికివెళ్ళి నావచనములిట్లనిచెప్పి -
యేప్రకారమైతే సంతోషముతోవచ్చునో ఆప్రకారము శీఘ్రముగా
చేయుము ॥ ౩ ॥ అతిశోభాయమానమైన పర్వతముపై నెక్కడను

మూలమ్.

త్రగత్వాయత్రా స్తేశైలోద్దేశేఽతిశోభనే - సాదేవీతాంతతఃప్రాహ
శ్లక్ష్ణంమధురయాగిరా - ఓం.........॥౪॥ ఓం.........దూత ఉ
వాచ-ఓం......౫॥ ఓం......దేవిదైత్యేశ్వరఃశుంభస్త్రైలోక్యేపరమే
శ్వరః-దూతోఽహంప్రేషిత స్తేనత్వత్సకాశమిహాగతః-ఓం......౬॥
ఓం.........అవ్యాహతాజ్ఞఃసర్వాసుయఃసదాదేవయోనిషు- నిర్జి
తాఖిలదైత్యారిః సయదాహాశృణుష్వతత్ - ఓం.........॥ ౭ ॥
ఓం.........మమత్రైలోక్యమఖిలం మమదేవావశానుగాః - యజ్ఞ
భాగానహంసర్వాను పాశ్నామి పృథక్ పృథక్ - ఓం......॥౮ ॥
ఓం.........త్రైలోక్యేవరరత్నాని మమవశ్యాన్యశేషతః - తథై
వగజరత్నంచ హృతం దేవేంద్రవాహనం - ఓం.........॥ ౯ ॥
ఓం.........క్షీరోదమథనోద్భూత మశ్వరత్నం మమామరైః -
ఉచ్చైఃశ్రవససంజ్ఞం తత్ప్రణిపత్యసమర్పితం - ఓం.........॥౧౦॥
ఓం.........యానిచాన్యాని దేవేషు గన్ధర్వేషూరగేషుచ -
రత్నభూతానిభూతానితానిమయ్యేవశోభనే - ఓం.........॥ ౧౧ ॥
ఓం.........స్త్రీరత్నభూతాంత్వాందేవి లోకేమన్యామహేవయం

తాత్పర్యము.

న్నదో - అక్కడకువెళ్ళి నాదైత్యదూత దేవినిగూర్చి సలక్షణమైన
మధురవాక్యములతో పలికెను ॥ ౪ ॥ దూత పలికెను ॥ ౫ ॥ హేదేవి
త్రిలోకములకు పరమేశ్వరుడయి దైత్యరాజైన శుంభునిచే దూతగా
పంపబడినవాడనయి నీవద్దకిప్పుడువచ్చితిని ॥ ౬ ॥ యెవనియాజ్ఞ సమస్త
దేవతులయందు యెప్పుడును తప్పదో - సమస్త దేవతులను
ఓడించిన ఆ శుంభుడుపలికిన మాటలు వినుము ॥ ౭ ॥
త్రిలోకములు సమస్తమునావి - దేవతులు నావశులు - సమస్తయజ్ఞ
భాగములను వేరువేరుగ నేను భక్షించుచున్నాను ॥ ౮ ॥ మూడులోక
ములయందును శ్రేష్టమైన రత్నములు సమస్తము నావశమున నున్నవి.
ఆప్రకారమే-దేవేంద్రవాహనమైన ఐరావతగజరత్నమును కూడా నప
హరించితిని. ॥ ౯ । పాలసముద్రమథనకాలమున పుట్టిన ఉచ్చైశ్శ్రవ
సంజ్ఞగలయశ్వరత్నమునాకు దేవతులచేత వందనముచేసి సమర్పించ
బడినది । ౧౦ ॥ హేసుందరి- దేవ - నాగ- గంధర్వులలో యితర
ములయిన యేగొప్పరత్నములుండెనో యవియానట్టును నావద్దనే వు
న్నవి ॥౧౧ । హేదేవి లోకముననిన్ను స్త్రీరత్నముగా మేము

మూలమ్.

సాత్వమస్మానుపాగచ్ఛయతోరత్నభుజోవయం- ఓం......॥ ౧౨॥
ఓం.........మాంవామమానుజంవాఽపి నిశుంభమురువిక్రమం-
భజత్వం చంచలాపాంగిరత్నభూతాఽసివై యతః - ఓం......॥౧౩
ఓం.........పరమైశ్వర్యమతులం ప్రాప్స్యసేమత్పరిగ్రహాత్ -
ఏతద్బుద్ధ్యాసమాలోచ్య మత్పరిగ్రహతాంవ్రజ - ఓం......॥ ౧౪
ఓం........... ఋషిరువాచ - ఓం............ ॥ ౧౫ ॥
ఓం.........ఇత్యుక్తా సా తదా దేవీ గంభీరాంతస్స్మితా జగౌ -
దుర్గాభగవతీ భద్రా యయేదంధార్యతే జగత్ - ఓం......॥౧౬ ।
ఓం............దేవ్యువాచ - ఓం ....॥ ౧౭ ॥
ఓం .... సత్యముక్తంత్వయా నాత్రమిథ్యా కించిత్త్వయోది
తం - త్రైలోక్యాధిపతిః శుంభో నిశుంభశ్చాపి తాదృశః - ఓం
.... ॥ ౧౮ ॥ ఓం.........కింత్వత్ర యత్ప్రతిజ్ఞాతం
మిథ్యాతత్క్రియతే కథమ్ - శ్రూయతామల్పబుద్ధిత్వా త్ప్రతిజ్ఞా
యాకృతా పురా - ఓం.........॥ ౧౯ ॥ ఓం.........యో
మాంజయతి సంగ్రామేయోమేదర్పం వ్యపోహతి - యోమేప్రతి

తాత్పర్యము.

యెన్నుచున్నాము- మేమురత్నభాక్కులముగనుక నీవుమమ్మును పొందుము. ॥ ౧౨ ॥ హేచంచలనేత్రి- నీవు స్త్రీరత్నమవుగనుక -నన్నుగాని - మిక్కిలి పరాక్రమవంతుడయిన నా తమ్ముని శుంభుని గాని సేవించుము ॥ ౧౩ ॥ నన్ను వివాహమాడుటచే సమానరహితమైన ఉత్కృష్టైశ్వర్యమును పొందుచున్నావు - యిది మనస్సున తెన్నగా యాలోచించి - నన్ను వివాహము చేసికొనుము ॥ ౧౪ ॥ ఋషి పలికెను ॥౧౫॥ యీ జగత్తును ధరించెడు భగవత్స్వరూపిణియై క్షేమము నిచ్చు దుర్గాదేవి యీ ప్రకారము పలుకబడినదైఅంతస్సున గంభీరముతో నవ్వినదైపలికెను ॥ ౧౬ ॥ దేవి పలికెను ॥ ౧౭ ॥ నీవుసత్యముపలికితివి నీవుపలికినది కించిత్తైనను అబద్ధముకాదు - శుంభుడు త్రిలోకాధిపతియగును నిశుంభుడునుఅటువంటివాడెయగును॥౧౮ అయితే నేను చేసినప్రతిజ్ఞ యెట్లుతప్పుదును- పూర్వము బుద్ధిలోపముచే నొకప్రతిజ్ఞనుచేసితిని వినుము॥ ౧౯॥ యెవడునన్ను యుద్ధమున గెలుచునో- యెవడు నాయభిమానముపోగొట్టుచున్నాడో - యెవడు నాబలమునుయెదిరించునో - వాడునాకు భర్తయగుచున్నాడు (అని)॥

మూలమ్.

బలోలోకే సమేభర్తా భవిష్యతి - ఓం......... ॥ ౭౦ ॥ ఓం ....తదాగచ్ఛతు శుంభోఽత్ర నిశుంభో వా మహాసురః - మాంజిత్వా కిం చిరేణాత్ర పాణిం గృహ్ణాతు మేలఘు - ఓం .... ॥ ౭౧ ॥ ఓం......... దూత ఉవాచ - ఓం .... ॥ ౭౨ ॥ ఓం.........అవలిప్తాఽసి మైవం త్వందేవి బ్రూహిమమాగ్రతః - త్రైలోక్యేకఃపుమాన్తిష్ఠదగ్రే శుంభనిశుంభయోః - ఓం......... ॥ ౭౩ ॥ ఓం.........అన్యేషామపిదైత్యానాం సర్వేదేవానవై యుధి - తిష్ఠంతిసంముఖేదేవి కింపునః స్త్రీత్వమేకికా - ఓం......... ॥ ౭౪ ॥ ఓం.........ఇంద్రాద్యాః సకలాదేవా స్తస్థుర్యేషాం నసంయుగే - శుంభాదీనాంకథం తేషాం స్త్రీప్రయాస్యసి సంముఖం - ఓం......... ॥ ౭౫ ॥ ఓం.........సాత్వంగచ్ఛ మయైవోక్తాపార్శ్వం శుంభనిశుంభయోః - కేశాకర్షణ నిర్ధూతగౌరవా మాగమిష్యసి - ఓం ....॥ ౭౬ ॥ఓం.........దేవ్యువాచ-ఓం.........॥౭౭॥ ఓం.........ఏవమేతద్బలీశుంభో నిశుంభశ్చాతివీర్యవాన్ - కింక

తాత్పర్యము.

అంనుచేత యిక్కడికి శుంభుడుగాని- మహాసురుడయిన నిశుంభుడు గాని-నచ్చుగాక- నన్నుజయించి శీఘ్రముగా వివాహమాడుగాక - ఆలస్యమేల ॥ ౭౧ ॥ దూతపలికెను ॥ ౭౨ ॥ హేదేవి నీవు గర్విష్ఠురాలవయి నాయెదుట యీప్రకారము పలుకకుము - మూడులోకములయందును శుంభనిశుంభుల యెదుట యేపురుషుడు నిలుచును ॥ ౭౩ ॥ హేదేవి - యితర రాక్షసులయెదుట సమస్తదేవతలున్ను యుద్ధమున నిలువలేరు - నీవు స్త్రీవి - యింతేగాక వంటరిదానవు - ౭౪ ॥ ఇంద్రుడు మొదలయిన సకలదేవతలున్ను - యెవరి యుద్ధమున నిలువలేక పోయిరో ఆశుంభుడు మొదలయిన వారియెదుటకు స్త్రీవైన నీవు యెట్లుబోయెదవు ॥ ౭౫ ॥ అట్లు నీవు నామాటలు వినిశుంభనిశుంభుల వద్దికిపొమ్ము-(లేదా) వెంట్రుకలుపట్టుకుని యీడ్వబడి మర్యాద పోగొట్టుకుని వెళ్ళెదవు ॥౭౬॥ దేవి పలికెను ॥ ౭౭ ॥ యీప్రకారము శుంభుండు బలవంతుడే - నిశుంభుడతి పరాక్రమవంతుడే - పూర్వముఆలోచనలేకచేసిన ప్రతిజ్ఞను యేమిచేయుదును ॥ ౭౮ ॥ నీవు నాకు చెప్పినసంగతి యావత్తుసాదరముగా వైత్యేం




మూలమ్.

శ్రోష్మి ప్రతిజ్ఞాతమే యదనాలోచితా పురా - ఓం.........॥ ౨౭ ॥ ఓం.........సత్వంగచ్ఛ మయైవోక్తం యదేతత్సర్వమాదృతః - తదాచక్ష్వాసురేంద్రాయ సచయుక్తంకరోతుయత్ - ఓం......... ॥౨౮॥ ఇతి శ్రీ.........పంచమోఽధ్యాయః ఉవాచ ॥ ౯ ॥ అర్ధ ॥ ౬౬ ॥ శ్లో । ౫౪ ॥ ఏవం ౧౨౯ ॥ ఆదితః ॥ ౩౮౮ ॥

తాత్పర్యము.

గ్రుడయిన శుంభునకు చెప్పుము - పిమ్మట అతనికి యేదియుక్తమని తోచునో నదిచేయును ॥ ౨౮ ॥



ఓం.........ఋషి రువాచ - ఓం.........॥ ౧ ॥ ఓం...... ఇత్యాకర్ణ్యవచో దేవ్యాః సదూతోఽమర్షపూరితః - సమాచష్ట సమాగమ్యదైత్యరాజాయవిస్తరాత్ - ఓం.........॥ ౨ ॥ ఓం.........తస్యదూతస్య తద్వాక్య మాకర్ణ్యాసురరాట్ తతః - సక్రోధః ప్రాహదైత్యానామధిపం - ధూమ్రలోచనం - ఓం...... ॥ ౩ ॥ ఓం...... ..హేధూమ్రలోచనాశుత్వం స్వసైన్యపరివారితః - తామానయబలాద్దుష్టాం కేశాకర్షణవిహ్వలాం - ఓం...... ॥ ౪ ॥ ఓం.........తత్పరిత్రాణదఃకశ్చిద్యది వోత్తిష్ఠతేఽపరః - సహంతవ్యోఽమరోవాపియక్షోగన్ధర్వఏవవా - ఓం.........॥ ౫ ॥

ఋషి పలికెను ॥ ౧ ॥ ఆదూత దేవీవచనములీప్రకారముగావిని కోపయుక్తుడయి దైత్యరాజైన శుంభునివద్దికివచ్చి - సవిస్తరముగా చెప్పెను ॥ ౨ ॥ ఆదూతవాక్యము - నసురరాజువిని - పిమ్మటక్రోధముతో రాక్షసాధిపతియైన ధూమ్రలోచనుని గూర్చిపలికెను ॥ ౩ ॥ హేధూమ్రలోచన నీసైన్యముతోకూడుకొని (వెళ్ళి) ఆదుష్టురాలిని బలాత్కారముగా వెంట్రుకలుబట్టియీడ్చుకునిరమ్ము ॥ ౪ ॥ ఆమెను రక్షించుటకు అన్యుడెవడైననువచ్చినయెడల వాడుదేవతగాని యక్షుడుగాని - గంధర్వుడుగాని - చంపదగినవాడు ॥ ౫ ॥ ఋషి పలికెను ॥ ౬ ॥ ఆశుంభునిచే శీఘ్రముగావెళ్ళుమని యాజ్ఞాపించబడిధూమ్రలో




మూలమ్.	తాత్పర్యము.
ఓం........ఋషి రువాచ - ఓం........॥ ౬ ॥ ఓం........ తేనాజ్ఞప్తస్తతః శీఘ్రం సదైత్యోధూమ్రలోచనః - వృతః షష్ట్యాసహ స్రాణా మసురాణాం ద్రుతంయయౌ - ఓం........॥ ౭ ॥ ఓం........సదృష్ట్వా తాంతతో దేవీంతుహినాచలసంస్థితాం - జగా దోచ్చైః ప్రయాహీతిమూలంశుంభనిశుంభయోః - ఓం........ ॥ ౮ ॥ ఓం........నచేత్ప్రీత్యాఽద్యభవతీమద్భర్తారముపైష్యతి - తతోబలాన్నయామ్యేష కేశాకర్షణవిహ్వలాం - ఓం........॥౯॥ ఓం........దేవ్యువాచ - ఓం........॥ ౧౦ ॥ ఓం........ దైత్యేశ్వరేణ ప్రహితోబలవాన్బలసంవృతః - బలాన్నయసిమామే వం తతః కింతేకరోమ్యహం - ఓం........॥ ౧౧ ॥ ఓం...... ఋషి రువాచ - ఓం........॥ ౧౨ ॥ ఓం........ఇత్యుక్తః సోఽభ్యధావత్తామసురోధూమ్రలోచనః - హుంకారేణైవతంభస్మ సా చకారాంబికాతతః - ఓం........॥ ౧౩ ॥ ఓం........ అథక్రుద్ధంమహాసైన్యమసురాణాంతథాంబికా - వవర్ష సాయకైస్తీక్ష్ణై స్తథాశక్తిపరశ్వధైః - ఓం........॥ ౧౪ ॥ ఓం........తతో	చను (డను రాక్షసు)డు ౬౦ వేలరాక్షసులను వెంబడించుకొని త్వరగా వెళ్ళెను ॥౭॥ ధూమ్రలోచనుడు హిమవత్పర్వతముపైనున్న దేవినిచూచి- శుంభనిశుంభులవద్దికి నడువుమని బిగ్గరగాపలికెను ॥౮॥ నేడు ప్రీతిపూ ర్వకముగా నాయజమానునికడకురావేని - పిమ్మట నేను - నీవెంట్రు కలుబట్టి బలాత్కారముగా యీడ్చుకొనివివశురాలవుగాతీసుకవెళ్ళె చున్నాను ॥౯॥ దేవి పలికెను ॥ ౧౦ ॥ దైత్యరాజుచే పంపబడిన వాడవు సామర్థ్యముగలవాడవు - సేనాయుక్తుడవు - నన్ను యీప్రకారముబలత్కారముగా తీసికొనివెళ్ళితేనిన్ను - నేనేమి చేయగలదానను ॥ ౧౧ ॥ ఋషి పలికెను ॥ ౧౨ ॥ ఇట్లు (దేవి) పలికినందున - ధూమ్రలోచనుడా దేవినిగూర్చి (పట్టుకొనుటకు) పరువిడెనుపిమ్మట అంబికహుంకారముచేతనే ధూమ్రలోచనుని భస్మ ముగావించెను ॥ ౧౩ ॥ అటుపిమ్మట కోపయుక్తమైన రాక్షస సైన్యముపై అంబిక తీక్ష్ణబాణములను - శక్తి పరశ్వధములను కురి పించెను ॥ ౧౪ ॥ పిమ్మట దేవీవాహనమైన సింహము కోపముసల్ల సటలెత్తుకొని భీకరమైననాదముచేసి రాక్షససేనయందు విడిబడెను




మూలమ్.

ధూతసటఃకోపాత్కృత్వానాదం సుభైరవం - పపాతాసురసేనా
యాం సింహోదేవ్యాఃస్వవాహనః - ఓం.........॥ ౧౪ ॥
ఓం.........కాంశ్చిత్కరప్రహారేణ దైత్యానాస్యేనచాపరాన్ -
ఆక్రాంత్యాచాధరేణాన్యాన్ జఘానసమహాసురాన్ - ఓం.........
॥ ౧౫ ॥ ఓం.........కేషాంచిత్పాటయామాసనఖైఃకోష్ఠానికేసరీ-
తథాతలప్రహారేణ శిరాంసి కృతవాన్పృథక్ - ఓం.........॥ ౧౬ ॥
ఓం.........విచ్ఛిన్నబాహుశిరసః కృతాస్తేనతథాఽపరే - పపౌచ
రుధిరంకోష్ఠా దన్యేషాంధుతకేసరః - ఓం.........॥ ౧౭ ॥
ఓం.........క్షణేనతద్బలంసర్వం క్షయంనీతంమహాత్మనా - తేన
కేసరిణాదేవ్యా వాహనేనాతికోపినా - ఓం.........॥ ౧౮ ॥
ఓం.........శ్రుత్వాతమసురందేవ్యా నిహతంధూమ్రలోచనం -
బలంచక్షయితంకృత్స్నం దేవీకేసరిణాతతః - ఓం.........॥ ౨౦ ॥
ఓం.........చుకోపదైత్యాధిపతిః శుంభఃప్రస్ఫురితాధరః - ఆజ్ఞాప
యామాసచతౌచణ్డముణ్డౌ మహాసురౌ - ఓం.........॥ ౨౧ ॥
ఓం.........హేచణ్డహేముణ్డబలైర్బహుభిఃపరివారితౌ - తత్ర

తాత్పర్యము.

॥ ౧౪ ॥ కొందరిని చేచరుపుచేతను - కొందరిరాక్షసులనునోటిచేతను
మరికొందరి రాక్షసులను యధరముచేత (అనగా పెదవులతో) పట్టు
కొని చంపెను ॥ ౧౫ ॥ సింహము - కొందరి (రాక్షసుల)
రొమ్ములను నఖములచే చించివేసెను - అప్రకారమే కొంద
రు చేదరులపుచే శిరస్సులువేరుగా చేయబడిరి ॥ ౧౬ ॥
ఆసింహము మరికొందరి బాహువులు శిరస్సులు ఖండించెను - సట
లెత్తుకొని మరికొందరి పక్షములనుండి రక్తముత్రాగెను ॥ ౧౭ ॥
మహాత్ముడయి మిక్కిలి కోపవంతమయి దేవీవాహనమైన సింహము
చేత యాబలముసర్వము క్షణకాలమున క్షయింపబడెను ॥ ౧౮ ॥
దేవిచే ధూమ్రలోచను (డను రాక్షసు)డు చంపబడుటయును -
పిమ్మట ఆమె సింహముచేత సర్వబలము నశించుటయును (శుంభుడు)
విని ॥ ౨౦ ॥ దైత్యాధిపతియైన శుంభుడుకోపగించుకొని యధరో
ష్ఠమును గొరికికొని - చండముండులను మహారాక్షసులను యాజ్ఞాపిం
చెను ॥ ౨౧ । హేచండ హేముండ బహుసేనాయుక్తులయి
అక్కడికిమీరుయిద్దరు వెళ్ళండి - వెళ్ళి ఆదేవిని శీఘ్రముగాతీసికొని




మూలమ్.

గచ్ఛతగత్వాచ సాసమానీయతాంలఘు- ఓం.......... ||౨౨||
ఓం.......... కేశేష్వాకృష్యబద్ధ్వావా యది వః సంశయోయుధి -
తదాఽశేషాయుధైః సర్వైరసురైర్వినిహన్యతాం - ఓం..........
||౨౩|| ఓం..........తస్యాంహతాయాందుష్టాయాం సింహేచవిని
పాతితే - శీఘ్రమాగమ్యతాంబద్ధ్వా గృహీత్వాతామథాంబికాం -
ఓం..........||౨౪|| ఇతి శ్రీ......షష్ఠోఽధ్యాయః ఉవాచ ||౪||
శ్లోకాః ||౨౦|| ఏవం ||౨౪|| ఏవమాదితః ||౪౧౨||

తాత్పర్యము.

రండు ||౨౨|| వెంట్రుకలుబట్టుకొనిగాని - (తాటిచే) కట్టికొని
గాని - (తీసుకరండు) యుద్ధమునమీకుసంశయముగలిగినయెడల
సమస్తమైనరాక్షసులచే ఆయుధములతో చంపబడుగాక|| ఆదుష్టు
రాలు చంపబడినపిమ్మట - సింహముపడిపోవడముతోడనే - అంబి
కను (శవమైనను) శీఘ్రముగా కట్టితీసికొని రావలయును ||౨౪||

ఓం..........ఋషిరువాచ- ఓం..........||౧|| ఓం..........
ఆజ్ఞప్తాస్తతతో దైత్యాశ్చణ్డముణ్డపురోగమాః - చతురంగ
బలోపేతా యయు రభ్యుద్యతాయుధాః - ఓం.......... ||౨||
ఓం..........దదృశుస్తేతతోదేవీ మీషద్ధాసాం వ్యవస్థితాం - సింహ
స్యోపరి శైలేంద్రశృంగే మహతికాంచనే - ఓం.......... ||౩||
ఓం..........తేదృష్ట్వాతాంసమాదాతుముద్యమంచక్రురుద్యతాః -
ఆకృష్టచాపాసిధరాస్తథాన్యేతత్సమీపగాః - ఓం.......... ||౪||

ఋషిపలికెను ||౧|| చండముండులు మొదలయినరాక్షసులాజ్ఞాపించ
బడినవారలయి చతురంగబలసహితులయి ఆయుధములుతీసికొనివెళ్ళిరి|| ౨
హిమాచలపు - స్వర్ణమయమైన శృంగమునందు సింహవాహనా
రూఢురాలయిచిరునగవుతోనున్న దేవిని వారుచూచిరి ||౩|| వారాపె
నుచూచి ధనస్సులెక్కించి ఖడ్గములుధరించి సమీపమునకువెళ్ళిసం
తోషముతో పట్టుకొనుటకు యత్నించిరి ||౪|| అంబిక నాశత్రువు
లనుగూర్చి యత్యంతకోపముజేసెను - ఆసమయమున కోపముచేత

మూలమ్.

ఓం.........తతఃకోపంచకారోచ్చైరంబికాతానరీన్ప్రతి - కోపేన
చాస్యావదనం మషీవర్ణమభూత్తదా - ఓం......... ॥ ౫ ॥
ఓం.........భ్రుకుటీకుటిలాత్తస్యా లలాటఫలకాద్ద్రుతం - కాళీక
రాళవదనా వినిష్క్రాంతాసిపాశినీ - ఓం......... ॥ ౬ ॥
ఓం.........విచిత్రఖట్వాంగధరా నరమాలావిభూషణా - ద్వీపిచ
ర్మపరీధానా శుష్కమాంసాతిభైరవా - ఓం.........॥ ౭ ॥
ఓం.........అతివిస్తారవదనా జిహ్వాలలనభీషణా - నిమగ్నారక్తన
యనా నాదాపూరితదింగ్ముఖా - ఓం.........॥౮॥ఓం.........
సావేగేనాభిపతితా ఘాతయంతీమహాసురాన్ - సైన్యేతత్రసురారీణా
మభక్షయతతద్బలం - ఓం.........॥ ౯ ॥ ఓం.........పార్ష్ణి
గ్రాహాంకుశగ్రాహి యోధఘంటాసమన్వితాన్ - సమాదాయైకహ
స్తేనముఖేచిక్షేపవారణాన్ -ఓం.........॥ ౧౦ ॥ఓం.........
తథైవయోధంతురగై రథంసారథినాసహ - నిక్షిప్యవక్త్రేదశనైశ్చర్వ
యంత్యతిభైరవం - ఓం.........॥ ౧౧ ॥ ఓం.........ఏకంజ
గ్రాహకేశేషుగ్రీవాయామథచాపరం - పాదేనాక్రమ్యచైవాన్యముర

తాత్పర్యము.

నాపై ముఖము నలుపువర్ణమును పొందెను ॥ ౫ ॥ దేవియొక్క కను
బొమలుముడివేసిన(౦దున) నొసటినుండి శీఘ్రముగా భీకరముఖముగల
దియు - ఖడ్గపాశములను ధరించియు కాళికాదేవిపుట్టినదయి ॥౬॥
చిత్రమైన ఖట్వాంగమునుధరించినదియు - కపాలమాలికచేభూషితు
రాలును పులిచర్మముధరించినదియును యెండిన (అస్థిగత)మాంసము
గలదియు - అతిభయంకరమైనదియు మిక్కిలి పెద్దనోరుగలదియు -
నాలుకనాడించుటచే భయంకరమైనదియు - లోపలికిపోయిన- నేత్ర
ములుగలదియు - దిక్కులను నాదముచేనిండించినదియు ॥౮॥ మహా
సురులను చంపుచు (కాళికాదేవి) రాక్షసులసైన్యమునందు శీఘ్రము
గాధుముకి యాబలమును (చంపి) భక్షించెను ॥౯॥ వెంబడించువారల
నున్న - ఘంటాసమన్వితమైనగజములను ఒకహస్తముచేత నేపట్టుకొని
నోటిలోవేసికొనెను (అనగానమిలిమింగెను ॥ ౧౦ ॥ ఆప్రకారమే
గుర్రములతోసహా యోధులను - సారథియుక్తమయినరథమును- నోటి
లోనుంచుకొని భయంకరముగా దంతములచేతనమలెను ॥ ౧౧ ॥ ఒక
రాక్షసుని జుట్టుపట్టుకొని (హింసించెను) - మరియొకనిని గొంతు




మూలమ్.

సాన్యమపోథయత్ - ఓం .... ॥ ౧౨ ॥
ఓం.........త్రైముక్తాని చశస్త్రాణి మహాస్త్రాణి తథాసురైః -
ముఖేనజగ్రాహరుషా దశనైర్మథి తాన్యపి - ఓం.........॥౧౩॥
ఓం.........బలినాంతద్బలం సర్వమసురాణాం మహాత్మనాం -
మమర్దాభక్షయచ్చాన్యానన్యాం శ్చాతాడయత్తదా - ఓం
.........॥ ౧౪ ॥ ఓం.........అసినానిహతాః కేచిత్కేచిత్
ఖట్వాంగతాడితాః - జగ్మర్వినాశ మసురా దంతాగ్రాభి హతా
స్తథా - ఓం.........॥ ౧౫ ॥ ఓం.........క్షణేన తద్బలం
సర్వమసురాణాం నిపాతితం - దృష్ట్వాచణ్డో భిదుద్రావ తాంకా
ళీ మతిభీషణాం - ఓం.........॥ ౧౬ ॥ ఓం.........శరవర్షై
ర్మహాభీమైః భీమాక్షీంతాం మహాసురః - ఛాదయామాస చ
క్రైశ్చముండక్షిప్తైః సహస్రశః - ఓం......... ॥౧౭॥ ఓం
.........తానిచక్రాణ్యనేకాని విశమానాని తన్ముఖం - బభు
ర్యథార్క బింబాని సుబహూనిఘనోదరం-ఓం.........॥౧౮॥
ఓం.........తతోజహాసాఽ తిరుషాభీమం భైరవనాదినీ - కాళీ

తాత్పర్యము.

బట్టుకొని (హింసించెను) మరియొకని పాదముచేత్రొక్కిపట్టి -
(హింసించెను) - మరియొకని వక్షముచే (హింసించెను) ॥ ౧౨ ॥
ఆరాక్షసుల (చండముండాదుల)చే వేయబడిన మహాస్త్రశస్త్రములను
కోపముచే నోటితోపట్టుకొని దంతములతో నమలి చూర్ణముచేసెను
॥ ౧౩ ॥ మహాత్ములయిన రాక్షసులయొక్క బలిష్టమైన సర్వసైన్య
మును - మర్దించెను కొందరిని తినివేశెను మరికొందరిని తాడనచేసెను
॥ ౧౪ ॥ ఖడ్గముచేత కొందరు హతముచేయబడిరి . కొందరు
ఖట్వాంగముచే కొట్టబడి (చచ్చి)రి - మరికొందరసురులు దంతాగ్ర
ములచే కొరకబడి. నాశమును పొందిరి ॥ ౧౫ ॥ సమస్తరాక్షస
బలను క్షణకాలమున పడిపోవుటచూచి భయంకరమైన కాళికాదేవికి
చండుడభిముఖు డయ్యెను ॥ ౧౬ ॥ చండాసురుడు భీకరనేత్రి
యయిన కాళికాదేవిని భయంకరమైన శరవర్షము చేతనున్న సహస్ర
ములైన కపాలముల చేతనున్న - చక్రముల చేతనున్న కప్పెను
(ముండాసురుడు చక్రములచే దేవినికప్పివేసెనను అభిప్రాయమున -
పూర్వశ్లోకమున చండోభి దుద్రావ యనిదానికి నిరుద్ధము సంభ




మూలమ్.

కరాళ వక్త్రాంత దుర్దర్శ దశనోజ్జ్వలా - ఓం......... ॥ ౧౯ ॥
ఓం .... ఉత్థాయచ మహాసింహం దేవీచణ్డమధావత -
గృహీత్వాచాస్యకేశేషుశిరస్తేనాసినాఽచ్ఛినత్ - ఓం...... ॥ ౨౦ ॥
ఓం.........అథముణ్డో ఽభ్యధావత్తాం దృష్ట్వాచణ్డం నిపాతితం -
తమప్యపాతయద్భూమౌ సాఖడ్గాభిహతంరుషా - ఓం......॥ ౨౧
ఓం......... హతశేషంతతః సైన్యం దృష్ట్వాచణ్డంనిపాతితం -
ముణ్డంచసుమహావీర్యం దిశోభేజేభయాతురం - ఓం......॥ ౨౨ ॥
ఓం.........శిరశ్చండస్యకాళీచ గృహీత్వాముణ్డమేవచ - ప్రాహ
ప్రచండాట్టహాసమిశ్ర మభ్యేత్యచణ్డికాం - ఓం .... ॥ ౨౩ ॥
ఓం.........మయాతవాత్రోపహృతౌ చణ్డముణ్డౌ మహాపశూ -
యుద్ధయజ్ఞేస్వయంశుంభం నిశుంభంచహనిష్యసి - ......॥ ౨౪ ॥
ఓం...............ఋషిరువాచ - ఓం .... ॥ ౨౫ ॥
ఓం......... తావానీతౌ తతోదృష్ట్వా చణ్డముణ్డౌ మహాసురౌ -

తాత్పర్యము.

వించెను-అథముండోఽభ్య ధావత్తామని ముందు వచ్చుచున్నది ముండ శబ్దము కపాలపరము)॥౧౮॥ అనేకములైన యాచక్రములు (కాళికాదేవి)ముఖమునుపొందగా (అనగాక్రమింగగా) మబ్బుచాటునకుబోయెడు ననేక సూర్యబింబములవలె ప్రవేసించిన వాయెను॥ అతికోపముచే భయంకరమైన నాదము చేయుచు నవ్వినప్పుడు కాళికాదేవియొక్క భీకరమైన వక్త్రమునందలి దంతముల కాంతిచే చూడశక్యముగాని ప్రకాశమానమైన దయ్యెను ॥ ౧౯ ॥ శ్రేష్ఠమయిన ఖడ్గమును పైకియెత్తిపట్టి చండునిగూర్చి పరుగెత్తి జుట్టుపట్టుకొని ఖడ్గముచేత వానిశిరస్సును ఖండించెను - (మహా- అసిం - హం - అనిపదచ్ఛేదముగాని సింహపరముగా నేరదు) ॥ ౨౦ ॥ చండుడుపడిపోవుటచూచి పిమ్మట ముండుడు దేవినిగూర్చి పరుగిడ వానిని కూడా కోపమున ఖడ్గముచేత చంపిభూమిమీద పడవేసెను ॥ ౨౧ ॥ అటుపిమ్మట చంపగామిగిలినసైన్యము - చండుడును మహాబలవంతుడయిన ముండుడును పడిపోవుటచూచి - భయముచే దిగులొంగి నలుదిక్కుల పరువిడిరి ॥ ౨౨ ॥ కాళికాదేవి చండముండుల శిరస్సులను




మూలమ్.

ఉవాచకాళీం కళ్యాణి లలితంచండికావచః-ఓం.........॥ ౨౬ ॥
ఓం.........యస్మాచ్చణ్డంచ ముణ్డంచగృహీత్వాత్వముపాగత -
చాముణ్డేతి తథాలోకే ఖ్యాతాదేవీభవిష్యసి - ఓం.........॥ ౨౭॥
ఇతి శ్రీ..సప్తమోఽధ్యాయః.ఉవాచ॥౨॥ శ్లో॥ ౨౫॥ ఏవం॥౨౭॥ ఆదితః
॥ ౪౩౯ ॥

తాత్పర్యము.

(ముండునియని కొందరభిప్రాయము)- తీసికొని చండికవద్దకి మిక్కి-లిగొప్పనవ్వుతో గూడిన ప్రగల్భముతో వచ్చిపలికెను ॥ ౨౩ ॥ నీయుద్ధయజ్ఞమున నేను చండముండులను మహాపశువులను సంహరించి సమర్పించితిని - శుంభనిశుంభులను (పశువులను) నీవుస్వయముగా చంపగలదానవు ॥ ౨౪ ॥ ఋషిపలికెను ॥ ౨౫ ॥ మహాసురులయిన చండముండులయిద్దరిని తీసుకవచ్చిన కాళీకాదేవినిచూచి కల్యాణియైన చండిక మనోహరమైనవాక్యములనుపలికెను॥౨౬॥చండముండులనుతీసికొని వచ్చినందున హేదేవీచాముండాయనిలోకమునఖ్యాతిగలదానవయ్యెదవు ॥ ౨౭ ॥

ఓం.........ఋషి రువాచ-ఓం.........॥ ౧ ॥ ఓం......
చణ్డేచనిహతేదైత్యే ముణ్డేచవినిపాతితే - బహులేషుచసైన్యేషు
క్షయితేష్వసురేశ్వరః - ఓం.........॥ ౨ ॥ ఓం.........తతః
కోపపరాధీనచేతాః శుంభప్రతాపవాన్ - ఉద్యోగంసర్వసైన్యానాం
దైత్యానామాదిదేశహ - ఓం.........॥ ౩ ॥ ఓం.........

ఋషి పలికెను ॥ ౧ ॥ దైత్యుడైన చండుడు సంహరించబడుటయు ముండుడుపడిపోవుటయును - సమస్తమైన సైన్యముక్షయించుటయును - అసురేశ్వరుడు (శుంభుడు చూచి) ॥ ౨ ॥ పిమ్మట ప్రతాపవంతుడైన శుంభుడు కోపముచేత పరాధీనమనస్కుడయి - సమస్తమైనరాక్షససైన్యమును యుద్ధమున కాజ్ఞాపించెను ॥ ౩ ॥ నేడు




మూలమ్.

అద్యసర్వబలైర్దైత్యాః షడశీతిరుదాయుధాః - కంబూనాం చతు
రశీతిర్నిర్యాంతుస్వబలైర్వృతాః-ఓం........ ॥౪॥ ఓం......
కోటివీర్యాణిపంచాశదసురాణాంకులానివై - శతంకులానిధూమ్రా
ణాంనిర్గచ్ఛంతుమమాజ్ఞయా - ఓం........॥ ౫ ॥ ఓం......
కాలకాదౌర్హృదామౌర్యాః కాలకేయాస్తథాఽసురాః - యు
ద్ధాయ సజ్జానిర్యాంతు ఆజ్ఞయాత్వరితామమ-ఓం........॥ ౬ ॥
ఓం........ఇత్యాజ్ఞాప్యాసురపతిః శుంభోభైరవశాసనః - నిర్జ
గామమహాసైన్య సహస్రైర్బహుభిర్వృతః-ఓం........॥ ౭ ॥
ఓం........ఆయాంతంచండికాదృష్ట్వాతత్సైన్యమతిభీషణం - జ్యా
స్వనైఃపూరయామాసధరణీగగనాంతరం - ఓం........॥ ౮ ॥
ఓం........తతఃసింహోమహానాద మతీవకృతవాన్నృప - ఘంటా
స్వనేనతన్నాదమంబికాచోపబృంహయత్ - ఓం........॥ ౯ ॥
ఓం........ధనుర్జ్యాసింహఘంటానాం నాదాపూరితదిఙ్ముఖా
వినాదైర్భీషణైఃకాళీ జిగ్యేవిస్తారితాననా - ఓం........॥ ౧౦ ॥
ఓం........తన్నినాదముపశ్రుత్యదైత్యసైన్యైశ్చతుర్దిశం - దేవీ

తాత్పర్యము.

౮౬ ఉదాయుధాఖ్యులును - ౮౪ కంబ్వాఖ్యులును తమతమ సర్వ
రాక్షసబలముతో కూడుకొని (దేవితో యుద్ధమునకై) బైలుదేరవల
యును ॥ ౪ ॥ కోటివీర్యనామకులయిన రాక్షసులు అయిదుకోట్లు
న్ను - ధూమ్రులను రాక్షసకులములు ౧౦౦ న్ను - నాయాజ్ఞతో
బైలువెడలవలయును ॥ ౫ ॥ కాలక - దౌర్హృద - మౌర్యనామక
రాక్షసులును కాలకేయాది సంఘస్థులును నాయాజ్ఞచేశీఘ్రముగాయు
ద్ధముకొరకు బైలువెడలవలయును ॥ ౬ ॥ యీప్రకారమసురపతియై
భయంకరాజ్ఞగల శుంభుడాజ్ఞాపించి వేలకొలదియైన మహాసైన్యము
తోకూడుకొని బైలుదేరెను ॥ ౭ ॥ అతిభయంకరమైన సేనవచ్చుటను
చండికాదేవిచూచి భూమ్యాకాశాంతరాళమును అల్లెత్రాటి ధ్వని
చేత నిండింపచేసెను ॥ ౮ ॥ హేరాజ - పిమ్మట సింహము మిక్కి-
లి గొప్పగర్జనచేయగా - యానాదమునంబికాదేవి ఘంటానాదము
చే హెచ్చింపచేసెను ॥ ౯ ॥ ఆ అల్లెత్రాటినాదముచేతనున్ను -
ఘంటానాదముచేతనున్ను - సింహనాదముచేతనున్ను - దిక్కులు
నిండింపబడినవై యుండగా కాళికాదేవి భయంకరమైన నాద




మూలమ్.

సింహస్తదాకాళీసర్వైఃపరివారితాః – ఓం ....॥ ౧౧ ॥
ఓం.........ఏతస్మిన్నంతరేభూప వినాశాయసురద్విషాం – భవా
యామరసింహానా మతివీర్యబలాన్వితాః – ఓం.........॥ ౧౨ ॥
ఓం.......... బ్రహ్మేశగుహవిష్ణూనాం తథేంద్రస్యచశక్తయః –
శరీరేభ్యోవినిష్క్రమ్యతద్రూపైశ్చండికాంయయుః – ఓం.........
॥ ౧౩ ॥ ఓం.........యస్యదేవస్యయద్రూపం యథాభూషణవా
హనం – తద్వదేవహితచ్ఛక్తిరసురాన్యోద్ధుమాయయౌ–ఓం......
॥ ౧౪ ॥ ఓం.........హంసయుక్తవిమానాగ్రే సాక్షసూత్రక
మండలుః – ఆయాతాబ్రహ్మణఃశక్తి బ్రహ్మాణీసాభిధీయతే –
ఓం.......... ॥ ౧౫ ॥ ఓం.........మాహేశ్వరీవృషారూఢా
త్రిశూలవరధారిణీ – మహాహివలయాప్రాప్తా చంద్రరేఖావిభూషణా–
ఓం.........॥ ౧౬ ॥ ఓం.........కౌమారీశక్తిహస్తాచమయూ
రవరవాహనా – యోద్ధుమభ్యాయయౌదైత్యానంబికాగుహరూపిణీ –
ఓం.........॥ ౧౭ ॥ ఓం.........తథైవవైష్ణవీశక్తిర్గరుడోపరి
సంస్థితా – శంఖచక్రగదాశార్ఙ్గఖడ్గహస్తా భ్యుపాయయౌ –

తాత్పర్యము.

ములచేత ముఖము తెరచి జయజయయని పలికెను. ॥ ౧౦ ॥
రాక్షససైన్యమానాదమువిని రోషయుక్తులయి దేవిని సింహమును –
కాళికాదేవిని నలుదిక్కులను – చుట్టుకొనిరి ॥ ౧౧ ॥ హేరాజ –
అటుపిమ్మట రాక్షససంహారమునకును – దేవతాశ్రేష్ఠుల శుభముకొర
కును – అతిశౌర్యబలయుక్తులయి ॥ ౧౨ ॥ బ్రహ్మవిష్ణుకుమారస్వా
ములయొక్కయు – ఇంద్రునియొక్కయుశక్తులు(వారివారి) శరీరముల
నుండి బైలువెడలి – ఆయారూపములచేత – చండికాదేవిని గూర్చి
వెళ్ళిరి॥ ఏదేవతకేయేరూప – భూషణ – వాహనములుండునో ఆ
ప్రకారమూర్తులు (ధరించి) రాక్షసులతోయుద్ధముచేయుటకువచ్చిరి
॥౧౪॥ హంసలతోకూడిన విమానపుయెదుట (కూర్చుండి) జపమా
లకమండలు (ధరించి) బ్రహ్మశక్తివచ్చినందున బ్రహ్మాణీయని పలుక
బడుచున్నది ॥ ౧౫ ॥ మాహేశ్వరీ – శ్రేష్ఠమయిన త్రిశూలమును
ధరించి – గొప్పసర్పములను కంకణములుగావేసికొని చంద్రవంకనలం
కరించుకొని వృషభారూఢయయివచ్చెను॥ ౧౬ ॥ హస్తమునశక్త్యా
యుధమునుదాల్చికొని శ్రేష్ఠమయినమయూరారూఢురాలయి కుమార

మూలమ్.

ఓం........॥ ౧౭ ॥ ఓం........యజ్ఞవారాహమతులం రూపం
యాబిభ్రతోహరేః -శక్తిఃసాప్యాయయా తత్రవారాహీంబిభ్రతీతనుం-
ఓం......॥౧౮॥ఓం........నారసింహీనృసింహస్యబిభ్రతీసదృశం
వపుః-ప్రాప్తాతత్రసటాక్షేపక్షిప్తనక్షత్రసంహతిః-ఓం......॥ ౨౦॥
ఓం........వజ్రహస్తాతథైవేంద్రీగజరాజోపరిస్థితా - ప్రాప్తా
సహస్రనయనా యథాశక్రస్తథైవసా - ఓం........ ॥ ౨౧ ॥
ఓం........తతఃపరివృతస్తాభిరీశానోదేవశక్తిభిః - హన్యన్తామసు
రాఃశీఘ్రం మమప్రీత్యాహచండికాం - ఓం........ ॥ ౨౨ ॥
ఓం........తతోదేవీశరీరాత్తు వినిష్క్రాంతాతిభీషణా - చండి
కాశక్తిరత్యుగ్రా శివాశతనినాదినీ - ఓం........ ॥ ౨౩ ॥
ఓం........సాచాహధూమ్రజటిలమీశానమపరాజితా - దూత
త్వంగచ్ఛభగవన్పార్శ్వం శుంభనిశుంభయోః - ఓం........॥౨౪॥
ఓం........బ్రూహిశుంభం నిశుంభంచ దానవావతిగర్వితౌ - యే
చాన్యేదానవాస్తత్రయుద్ధాయసముపస్థితాః - ఓం........॥౨౫॥
ఓం........ త్రైలోక్యమింద్రోలభతాందేవాః సన్తుహవిర్భుజః-

తాత్పర్యము.

స్వామిరూపమునుధరించిన కామాదిరాక్షసులతో యుద్ధముచేయుట
కువచ్చెను ॥ ౧౬ ॥ ఆప్రకారముననే వైష్ణవిశక్తిగరుడవాహనా
రూఢయై శంఖచక్రగదాశార్ఙ్గ ఖడ్గపాణియైవచ్చెను ॥౧౭॥ సమా
నరహితమైన యజ్ఞవరాహరూపము ధరించెడు - విష్ణుశక్తి (భయంకర
మైన) వరాహరూపముతో వచ్చెను ॥౧౮॥ నృసింహశక్తి(యైన) నార
సింహీ (భయంకరమైన) శరీరమునుధరించి సటలచేనక్షత్రసమూహ
మును తాకుచువచ్చెను ॥ ౨౦ ॥ ఆప్రకారముగానే ఇంద్రశక్తియు
గజరాజుపై (ఐరావతము) నెక్కి- వజ్రపాణియై సహస్రనయనముల
తో యింద్రునివలె వచ్చెను ॥౨౧॥ పిమ్మట యాదేవశక్తులచేకూడుకొని
శీఘ్రముగా నాప్రీతికొరకు రాక్షసులను సంహరించుమని చండికనుగూ
ర్చిశివుడు పలికెను ॥౨౨॥ అటుపిమ్మట (చండీ) దేవీ శరీరమునుండియ
త్యుగ్రమై - నూరుధ్వనులనుజేయుచున్నట్టి - అతిభయంకరమైన శివ
యను చండికాశక్తి బైలువెడలెను ॥౨౩॥ యితరులచే జయించబడని
యాచండికాశక్తి నల్లని జడలుగల యీశ్వరునిగూర్చి - హేభగవన్ -
శుంభనిశుంభుల వద్దికి దూతవుగావెళ్ళుమని పలికెను ॥ ౨౪ ॥ అతిగర్వి

మూలమ్.

యూయంప్రయాత పాతాళంయదిజీవితుమిచ్ఛథఓం........||౨౬||
ఓం........బలావలేపాదథచేద్భవన్తోయుద్ధకాంక్షిణః - తదాగ
చ్ఛతతృప్యంతు మచ్ఛివాఃపిశితేనవః - ఓం........ ||౨౭||
ఓం........యతోనియుక్తోదౌత్యేన తయాదేవ్యాశివః స్వయం -
శివదూతీతిలోకేస్మిన్ స్తతఃసాఖ్యాతిమాగతా-ఓం........||౨౮||
ఓం........తేఽపిశ్రుత్వావచోదేవ్యాః శర్వాఖ్యాతంమహాసురాః-
అమర్షాపూరితాజగ్ముర్యతః కాత్యాయనీస్థితా-ఓం........||౨౯||
ఓం........ తతః ప్రథమమేవాగ్రే శరశక్త్యృష్టివృష్టిభిః -
వవర్షురుద్ధతామర్షాస్తాం దేవీమమరారయః - ఓం........|| ౩౦ ||
ఓం........సాచతాంప్రహితాన్బాణాన్ ఛూలశక్తిపరశ్వధాన్-
చిచ్ఛేదలీలయాధ్మాతధనుర్ముక్తైర్మహేషుభిః-ఓం...... || ౩౧ ||
ఓం..........తస్యాగ్రతస్తథాకాళీ శూలపాతవిదారితాన్ -
ఖట్వాంగపోథితాంశ్చారీన్ కుర్వంతీవ్యచరత్తదా-ఓం.....|| ౩౨||
ఓం........కమండలుజలాక్షేపహత వీర్యాన్హతౌజసః - బహ్మణీ
చాకరోచ్ఛత్రూ న్యేనయేనస్మధావతి - ఓం...........|| ౩౩ ||

తాత్పర్యము.

ష్టులయిన శుంభనిశుంభులయిన యిద్దరురాక్షసులనుగూర్చిన్ని - అక్క
డయుద్ధముకొరకు వచ్చియున్న యితరరాక్షసులనుగూర్చిన్ని యీప్రకా
రము పలుకుము|| మీరు బ్రతుకగోరితిరేని - ఇంద్రుడుత్రిలోకములను
పొందవలయును - దేవతలుయజ్ఞభాగులుగావలయును - మీరు
పాతాళలోకమునకు వెళ్లవలయును || ౨౬ || మీరు బలగర్వములచే
యుద్ధముచేయగోరితిరేని రావచ్చును - మీమాంసములచే నాయోగిని
గణములు తృప్తిజెందునుగాక || ౨౭ || శివునిస్వంతముగా దూత
కార్యమునకు దేవి నేమించినందున లోకమున శివదూతీయనిఖ్యాతినిగాం
చెను || ౨౮ || శివునిచే చెప్పబడిన దేవివాక్యములను మహాసురులు
విని క్రోధపూరితులయి కాత్యాయనియుండు స్థలమున కరిగిరి || ౨౯||
పిమ్మట రాక్షసులతిక్రోధముచే మొదట - బాణ - శక్తి -
ఋష్టి - వర్షములను దేవి యురముపై కురిపించిరి || ౩౦ ||
రాక్షసులువేసిన - బాణ - శూల - శక్తి - పరశ్వధములను -
మ్రోయుచున్న ధనస్సుచేవిడువబడిన ప్రశస్తబాణములచేత అనాయా
సముగా ఖండించివేసెను|| ౩౧|| ఆసమయమున - దేవీ యగ్రభాగ

మూలమ్.

ఓం.........మాహేశ్వరీ త్రిశూలేన తథాచక్రేణవైష్ణవీ - దైత్యాన్
జఘానకౌమారీతథాశక్త్యాతికోపనా - ఓం.............॥ ౩౪ ॥
ఓం.........ఐంద్రీకులిశపాతేన శతశోదైత్యదానవాః - పేతుర్వి
దారితాఃపృథ్వ్యాం రుధిరౌఘప్రవర్షిణః - ఓం.........॥ ౩౫ ॥
ఓం.........తుండప్రహారవిధ్వస్తా దంష్ట్రాగ్రక్షతవక్షసః - వారా
హమూర్త్యాన్యపతంశ్చక్రేణచవిదారితాః - ఓం.............॥ ౩౬॥
ఓం.........నఖైర్విదారితాంశ్చాన్యాన్ భక్షయంతీమహాసురాన్ -
నారసింహీచచారాజౌ నాదాపూర్ణదిగంతరా - ఓం.........౩౭॥
ఓం.........చండాట్టహాసైరసురాః శివదూత్యభిదూషితాః- పేతుః
పృథివ్యాంపతితాం స్తాంశ్చఖాదాత్రసాతదా - ఓం...... ..॥౩౮॥
ఓం.........ఇతిమాతృగణంక్రుద్ధం మర్దయంతంమహాసురాన్ -
దృష్ట్వాభ్యుపాయైర్వివిధై ర్నేశుర్దేవారిసైనికాః - ఓం.....॥౩౯॥
ఓం.........పలాయనపరాన్దృష్ట్వా దైత్యాన్మాతృగణార్దితాన్ -
యోద్ధుమభ్యాయయౌక్రుద్ధోరక్తబీజోమహాసురః-ఓం.........౪౦॥
ఓం.........రక్తబిందుర్యదాభూమౌ పతత్యస్యశరీరతః - సముత్పత

తాత్పర్యము.

మున - కాళికశత్రువులను శూలముచె - చీల్చుచు - మరికొందరిని
ఖట్వాంగముచే సంహరించుచు సంచరించెను ॥ ౩౨ ॥ బ్రహ్మణీశక్తి
పరుగెత్తినచోటునను - శత్రువులను - కమండలములోని జలముచ
ల్లుచు తేజోవిహీనులుగాను బలవిహీనులుగాను చేసెను॥ ౩౩॥ మహే
శ్వరీ శక్తిత్రిశూలను చేతనున్న - ఆప్రకారమే వైష్ణవీశక్తిచక్రము
చేతనున్న మిక్కిలికోపవంతురాలయిన కౌమారీశక్తి - శక్తియను
యాయుధము చేతనున్న - రాక్షసులచంపిరి ॥ ౩౪ ॥ ఇంద్రశక్తివజ్రా
యుధముచే నూర్లకొలది రాక్షసులను రక్తప్రవాహమగునటులచించి
పృథివిపైబడవేసెను ॥౩౫॥ వారాహశక్తిచే రాక్షసులు- ముట్టెపాడు
పులచేధ్వంసించబడుచు కోరలవల్లవక్షములనుచీల్చబడుచు చక్రముచేత
సంహరించబడుచుండిరి ॥ ౩౬ ॥ నారసింహశక్తి - దిక్కులయందు
నిండెడు నాదమును జేయుచు యుద్ధమున రాక్షసులనుగోళ్ళతోఛేదిం
చుచు మరికొందరిని భక్షించుచ సంచరించెను॥ ౩౭॥ శివదూతీశక్తిచే-
చేయబడిన యట్టహాసమువల్ల రాక్షసులు తిరస్కరించబడినవారయి -
పడిపోయిరి-అటులపృథ్విపైబడినరాక్షసులనాశివదూతీతినివేశెను॥౩౮॥




మూలమ్.

తిమేదిన్యా స్తత్ప్రమాణ స్తదాసురః - ఓం......... ॥ ౪౧॥
ఓం.........యుయుధేసగదాపాణిరిన్ద్రశక్త్యామహాసురః - తతశ్చైం
ద్రీస్వవజ్రేణ రక్తబీజమతాడయత్ - ఓం.........॥ ౪౨ ॥
ఓం.........కులిశేనాహతస్యాశు బహుసుస్రావశోణితం - సముత్త
స్థుస్తతో యోధా స్తద్రూపా స్తత్పరాక్రమాః - ఓం.........॥౪౩॥
ఓం.........యావంతః పతితా స్తస్యశరీరాద్రక్తబిందవః - తావంతః
పురుషా జాతా స్తద్వీర్యబలవిక్రమాః - ఓం.........॥ ౪౪ ॥
ఓం.........తేచాపియుయుధు స్తత్రపురుషారక్తసంభవాః - సమం
మాతృభిరత్యుగ్ర శస్త్రపాతాతిభీషణం - ఓం.........॥ ౪౫ ॥
ఓం.........పునశ్చవజ్రపాతేనక్షతమస్య శిరోయదా - వవాహ
రక్తంపురుషా స్తతో జాతాఃసహస్రశః - ఓం.........॥ ౪౬ ॥
ఓం.........వైష్ణవీసమరేచైనం చక్రేణాభిజఘానహ - గదయా
తాడయామాస ఐంద్రీతమసురేశ్వరం - ఓం.........॥ ౪౭ ॥
ఓం.........వైష్ణవీచక్రభిన్నస్యరుధిరస్రావసంభవైః - సహస్రశో
జగద్వ్యాప్తం తత్ప్రమాణైర్మహాసురైః - ఓం[illegible] ॥౪౮॥

తాత్పర్యము.

యీప్రకారము మాతృగణములుకోపముచే రాక్షసులనుబహువిధము
లుగా మర్దించుటచూచి-రాక్షససేనాధిపతులు పలాయితులయిరి॥౩౯॥
మాతృగణముచే పీడించబడినరాక్షసులు - పారిపోవుటనుచూచి -
రక్తబీజుడనుమహారాక్షసుడు కోపమునయుద్ధముచేయుటకు వచ్చెను
॥౪౦॥ యీరాక్షసుని శరీరమునుంచి రక్తబిందువు యెప్పుడుభూమిపై
బడునో - అప్పుడుభూమిపై నటువంటిరాక్షసుడు పుట్టుచున్నాడు
॥౪౧॥ ఆరక్తబీజుడు గదాపాణియయి యైంద్రశక్తితోయుద్ధముచే
సెను - ఆసమయమున- ఇంద్రశక్తి స్వకీయవజ్రాయుధముచే రక్త
బీజునికొట్టెను ॥౪౨॥ వజ్రాయుధముతో కొట్టినవెంటనేబహురక్తము
ప్రవహించెను - దానియందు (రక్తబీజుని) రూపపరాక్రమములతో
సమానమైన యోధులుపుట్టిరి ॥౪౩॥ వానిశరీరమునుండి యెన్నిరక్త
బిందువులు పడుచుండెనో అందరుపురుషులటువంటి బలపరాక్రమముగల
వారలు పుట్టిరి ॥౪౪॥ రక్తమునపుట్టిన పురుషులును మాతృగణము
తో సమానముగా తీక్ష్ణమైన శస్త్రములతో భయంకరముగా యుద్ధ
ముచేసిరి ॥౪౫॥ [illegible] తలపై వజ్రాయుధమునుచే కొట్టినప్పుడు రక్తము




మూలమ్.

ఓం.........శక్త్యాజఘానకౌమారీవారాహీచతథాసినా - మాహేశ్వరీత్రిశూలేన రక్తబీజంమహాసురం - ఓం.........॥ ౪౯ ॥ ఓం.........సచాపిగదయాదైత్యః సర్వ ఏవాహనత్పృథక్ - మాతౄఃకోపసమావిష్టో రక్తబీజోమహాసురః - ఓం......... ॥౫౦॥ ఓం.........తస్యాహతస్యబహుధా శక్తిశూలాదిభిర్భువి - పపాతయోవై రక్తౌఘస్తేనాసంఛతశోఽసురాః - ఓం......... ॥ ౫౧ ॥ ఓం.........తైశ్చాసురాసృక్సంభూతైరసురైఃసకలంజగత్ - వ్యాప్తమాసీత్తతోదేవా భయ మాజగ్ముర రుత్తమం - ఓం.........॥౫౨॥ ఓం.........తాన్విషణ్ణాన్సురాన్దృష్ట్వాచణ్డికా ప్రాహసత్వరా - ఉవాచకాళీం చాముణ్డే విస్తీర్ణంవదనంకురు- ఓం.........॥౫౩॥ ఓం.........మచ్ఛస్త్రపాతసంభూతాన్ రక్తబిందూన్మహాసురాన్ - రక్తబిందోఃప్రతీచ్ఛత్వం వక్త్రేణానేనవేగినా - ఓం.........॥ ౫౪ ॥ ఓం.........భక్షయంతీ-

తాత్పర్యము.

ప్రవహించెను - దానిగుండా వేలకొలది పురుషులుపుట్టిరి ॥ ౪౬ ॥ వైష్ణవీశక్తియుద్ధమునవీనిని (రక్తబీజుని) చక్రముచేతకొట్టెను ॥౪౬॥ వైష్ణవీశక్తి చక్రముచేఖండించబడిన (రాక్షసుని) రక్తప్రవాహమున వేలకొలది - వానితోసమానమైన మహారాక్షసులు - పుట్టి జగత్తునవ్యాపించిరి ॥ ౪౮ ॥ కౌమారీశక్తి - శక్తియను యాయుధముచేతనున్న - వారాహిశక్తి - ఖడ్గముచేతనున్న - మాహేశ్వరీశక్తి - త్రిశూలముచేతనున్న - రక్తబీజుని ఖండించిరి ॥ ౪౯ ॥ మహావీర్యవంతుడయి యసురుడయిన రక్తబీజుడున్ను కోపయుక్తుడయి - గదతోసమస్తమాతృగణములను వేర్వేరుగాకొట్టెను ॥౫౦॥ రక్తబీజుడుమాతృగణములచే - శక్తిశూలముచే మొదలయినవాటితో పలువిధములుగా ఛేదించబడినందున భూమిపైబడిన రక్తప్రవాహమందు నూర్లకొలదిరాక్షసులు పుట్టిరి ॥౫౧॥ రక్తబీజుని రక్తమునుండి పుట్టినరాక్షసులు సకలజగత్తునువ్యాపించినందున - దేవతలు మిక్కిలి భయమును పొందిరి ॥౫౨॥ శోకయుక్తులయిన దేవతలనుచూచి శీఘ్రముగా (నవ్వివ్యసనముజెందవద్దని) పలికెను (తిరిగి) - హే




మూలమ్.

చర-రణేతదుత్పన్నాన్మహాసురాన్ - ఏవమేష క్షయం దైత్యః క్షీణ రక్తోగమిష్యతి-ఓం........||౫౫|| ఓం........భక్ష్యమాణా స్త్వయాచోగ్రానచోత్పత్స్యంతిచాపరే - ఇత్యుక్త్వాతాంతతోదేవీ శూలేనాభిజఘానతం-ఓం........||౫౬|| ఓం........ముఖేన కాళీజగృహేరక్తబీజస్యశోణితం - తతోఽసావాజఘానాథ గదయాత్రతచణ్డికాం - ఓం........||౫౭|| ఓం........ నచాస్యావేదనాంచక్రే గదపాతోల్పికామపి - తస్యాహతస్య దేహాత్తు బహు సుస్రావ శోణితం - ఓం........||౫౮|| ఓం........యతస్తతస్తద్వక్త్రేణచాముణ్డాసంప్రతీచ్ఛతి - ముఖే సముద్గతాయేఽస్యరక్తపాతాన్మహాసురాః ఓం........||౫౯|| ఓం........తాంశ్చఖాదాథచాముణ్డా పపౌతస్యచశోణితం - దేవీ శూలేన వజ్రేణ బాణైరసిభి ఋష్టిభిః - ఓం........ ||౬౦|| ఓం........జఘానరక్తబీజంతం చాముణ్డాపీతశోణితం- సపపాత

తాత్పర్యము.

చాముండే నోరుగొప్పదిగా చేయుమని కాళికనుగూర్చి పలికెను||౫౩|| నాశస్త్రపుదెబ్బచే స్రవించెడురక్తబీజుని రక్తమునున్న - రక్తబిందువులవల్ల నుత్పన్నమయ్యెడురాక్షసులనున్ను - (పోనివ్వక)చూస్తూ - యీవక్త్రముచేత శీఘ్రము (గ్రహణచేయుము) || ౫౪ || రక్తబిందువులవల్లనుత్పన్నమయ్యెడు మహారాక్షసులను భక్షించుచు యుద్ధమునసంచరించుము - యీప్రకారమీరాక్షసుడు క్షీణరక్తముగలవాడగును || ౫౫ || ఉగ్ర (రాక్షసులు) భక్షించబడి యితరులు పుట్టరని కాళికనుగూర్చి యిటులపలికి రక్తబీజుని శూలముతో కొట్టెను || ౫౬|| రక్తబీజుని రక్తము కాళికాదేవి నోటితోపీల్చెను - అరక్తబీజుడును చండికనుగదచే తాడనముచేసెను ||౫౭|| గదాపాతమునాపెకు కొంచెమైనను వేదనచేయలేకపోయెను - గాని యాపెచే కొట్టబడినవాడయి దేహమునుండి బహురక్తము ప్రవహించెను ||౫౮|| యెట్లెట్లుచాముండా - నోటితోరక్తముపీల్చుచుండెనో అట్లట్లు నోటియందే రాక్షసులుత్పన్నమగుచుండిరి । ౫౯ || వారినిచాముండా తిని రక్తపానముచేసెను - దేవి - శూలముచేతను - వజ్రముచేతను -




మూలమ్.	తాత్పర్యము.
మహీపృష్ఠే శస్త్రసంఘసమాహతః - ఓం.........॥ ౭౧ ॥ ఓం.........సరక్తశ్చమహీపాల రక్తబీజో మహాసురః - తత స్తేహ షటమతుల మవాపు స్త్రీదశానృప - ఓం.........॥ ౭౨ ॥ ఓం......... తేషాంమాతృగణో జాతో ననర్తాసృంగ్మదోద్ధతః - ఓం.........॥ ౭౩ ॥ ఇతిశ్రీ......రక్తబీజవధో నామ అష్టమోఽధ్యాయః ఉవాచ ॥ ౧ ॥ అర్ధ ॥ ౧ ॥ శ్లోకాని ॥ ౭౧ ॥ ఏవం ॥ ౭౩ ॥ ఏవమాదితః ॥ ౫౦౨ ॥	బాణములచేతను - ఖడ్గములచేతను - కత్తులచేతను ॥ ౭౦॥ రక్తబీజుని సంహరించుచుండ చాముండా రక్త పానముచేయుచుండెను - (పిమ్మటవాడు) శస్త్రసమూహముచే సంహరించబడి - హేరాజ - మహాసురుడయిన రక్తబీజుడు - రక్తక్షీణుడయి భూమిపైపడెను - పిమ్మట - హేరాజ - దేవతులు మిక్కిలి సంతోషమును పొందిరి ॥ ౭౧ ॥ ౭౨ ॥ దేవతులవల్ల పుట్టినమాతృగణములున్ను - రక్తపానముచేతమదించి నృత్యముచేసిరి ॥ ౭౩ ॥



ఓం.........రాజోవాచ - ఓం.........॥౧॥ ఓం......... విచిత్రమిదమాఖ్యాతం భగవన్భవతామమ- దేవ్యాశ్చరితమాహాత్మ్యం రక్తబీజవధాశ్రితం - ఓం.........॥ ౨ ॥ ఓం.........భూయశ్చేచ్ఛామ్యహం శ్రోతుంరక్తబీజేనిపాతితే - చకారశుంభోయత్కర్మ నిశుంభశ్చాతికోపనః - ఓం.........॥ ౩ ॥ ఓం......... ఋషిరువాచ - ఓం.........॥ ౪ ॥ ఓం......... చకారకోపమతులం రక్తబీజేనిపాతితే - శుంభాసురో నిశుంభశ్చ హతే	రాజు పలికెను ॥ ౧ ॥ హేభగవన్ - రక్తబీజవధసంబంధమైన దేవిచరిత్రమహాత్మ్యము విచిత్రముగా నాకు - చెప్పితివి ॥ ౨ ॥ రక్తబీజుడు పోయినపిమ్మట శుంభుడును - అతికోపవంతుడయిన నిశుంభుడును యేమిచేసినదిన్ని యింకను నేను వినగోరుచున్నాను ॥౩॥ ఋషి పలికెను ॥౪॥ యుద్ధమున రక్తబీజుడుపడుటచేతనున్ను - యితర (రాక్షసులు) సంహరించబడుటచేతనున్ను ॥ శుంభాసురుడు - నిశుంభుడును మిక్కిలి కోపముచేసికొనిరి ॥ ౫ ॥ చచ్చిపోయిన మహాసైన్య

మూలమ్.

ష్వ న్యేషుచాహవే - ఓం.........||౫|| ఓం.........హన్య
మానంమహాసైన్యం విలోక్యామర్షముద్వహన్ - అభ్యధావన్ని
శుంభో౽థముఖ్యయా౽సురసేనయా - ఓం ....||౬||
ఓం.........తస్యాగ్రతస్తథాపృష్ఠేపార్శ్వయోశ్చమహాసురాః -
సందష్టౌష్ఠపుటాః క్రుద్ధా హంతుందేవీముపాయయుః-ఓం......||౭||
ఓం.........ఆజగామ మహావీర్యః శుంభో౽పిస్వబలైర్వృతః -
నిహంతుంచణ్డికాంకోపాత్కృత్వాయుద్ధంతు మాతృభిః ఓం.....
||౮||ఓం.........తతోయుద్ధమతీవాసీద్దేవ్యాః శుంభనిశుంభయోః-శర
వర్షమతీవోగ్రం మేఘయోరివవర్షతోః - ఓం.........||౯||
ఓం.........చిచ్ఛేదతాంఛరాంస్తాభ్యాం చండికాస్వశరోత్కరైః
తాడయామాసచాంగేషు శస్త్రౌఘైరసురేశ్వరౌ-ఓం......||౧౦||
ఓం.........నిశుంభోనిశితంఖడ్గం చర్మచాదాయసుప్రభం-అతా
డయన్మూర్ధ్నిసింహం దేవ్యావాహనముత్తమం-ఓం.........||౧౧||
ఓం.........తాడితేవాహనేదేవీ క్షురప్రేణాసిముత్తమం - నిశు
భస్యాశుచిచ్ఛేద చర్మచాష్టచంద్రకం - ఓం.........||౧౨||

తాత్పర్యము.

మునుచూచి - యీర్ష్యను పుట్టి - నిశుంభుడుముఖ్యమయిన రాక్ష
ససేనతో పరువిడెను||౬|| అతనికి (శుంభుని) ముందు వెనుకయును -
యిరుపార్శ్వములయందును - మహాసురులు కోపముతో తమ పెది
వులు గొరకికొనుచు దేవినిచంపుటకు సమీపమునకువచ్చిరి ||౭|| మహా
బలవంతుడయిన శుంభుడును - తనబలముగొలువ మాతృగణములతో
యుద్ధముచేసి (పిమ్మట) కోపమువల్ల - చండికను - చంపుటకు
వచ్చెను||౮|| పిమ్మట వర్షయుక్తమైన మేఘములవలె తీక్ష్ణబాణవర్ష
ముచేత దేవికి శుంభనిశుంభులకు మిక్కిలి యుద్ధము జరిగెను ||౯||
వారిద్దరివలన వేయబడిన బాణములను చణ్డికాదేవి తనతీక్ష్ణబాణముల
చేత ఛేదించి యాయిద్దరి రాక్షసుల (శుంభనిశుంభుల) యవయవ
ములయందు ఘోరశస్త్రములచేత తాడనచేసెను ||౧౦|| శుంభుడు
తీక్ష్ణమైనఖడ్గమును - ప్రకాశించెడు డాలునుతీసుకొని - దేవి
యుత్తమవాహనమైన సింహమును కపాలమున కొట్టెను ||౧౧||
వాహనమును కొట్టిన (వెంటనే) క్షురప్రేణ యను మంగలికత్తివంటి
ముఖముగల బాణవిశేషముతో శుంభునియొక్క - యుత్తమఖడ్గము

మూలమ్.

ఓం........భిన్నే చర్మణి ఖడ్గే చశక్తించిక్షేపసోఽసురః - తామ
ప్యస్యద్విధాచక్రే చక్రేణాభిముఖాగతాం - ఓం........॥ ౧౩ ॥
ఓం........కోపాధ్మాతోనిశుంభోఽథశూలం జగ్రాహ దానవః -
ఆయాంతంముష్టిపాతేన దేవీతచ్చాప్యచూర్ణయత్ -ఓం......॥ ౧౪ ॥
ఓం........ఆవిధ్యాథగదాంసోఽపి చిక్షేప చణ్డికాంప్రతి - సాపి
దేవ్యాత్రిశూలేన భిన్నాభస్మత్వమాగతా - ఓం........॥ ౧౫ ॥
ఓం........తతఃపరశుహస్తంతమాయాంతం దైత్యపుంగవం-ఆహ
త్యదేవీబాణౌఘైరపాతయత భూతలే - ఓం........॥ ౧౬ ॥
ఓం........తస్మిన్నిపతితేభూమౌనిశుంభేభీమవిక్రమే - భ్రాతర్య
తీవసంక్రుద్ధః ప్రయయౌహంతుమంబికాం - ఓం........॥ ౧౭ ॥
ఓం........సరథస్థస్తథాఽత్యుచ్చైర్గృహీత పరమాయుధైః -
భుజైరష్టాభిరతులైర్వ్యాప్యాశేషంబభౌనభః - ఓం........॥ ౧౮ ॥
ఓం........తమాయాన్తంసమాలోక్య దేవీశంఖమవాదయత్ -
జ్యాశబ్దంచాపిధనుషశ్చకారాతీవదుస్సహం - ఓం........॥ ౧౯ ॥
ఓం........పూరయామాస కకుభోనిజఘంటాస్వనేనచ -సమస్త

తాత్పర్యము.

నున్న యష్టచంద్రకమును డాలునున్న దేవి ఛేదించెను॥౧౨॥ డాలుఖడ్గములు విరిగిపోయి(నందున)యారాక్షసుడుశక్తినివేశెను. ఎదురుగవచ్చుచున్న శక్తినికూడ చక్రముచేత రెండుగాచేసెను॥ ౧౩ ॥ కోపమువల్ల బిగ్గరగాయరచినిశుంభ రాక్షసుడు శూలమునుతీసికొని (వేసెను) ఆవచ్చుచున్నశూలమును గూడా పిడిగ్రుద్దుచే దేవి చూర్ణముచేసెను ॥ ౧౪ ॥ నిశుంభుడు గదను త్రిప్పి చండికపై వేసెను (గాని) అదియును - దేవిత్రిశూలముచేత విరిగిభస్మమాయెను ॥ ౧౫ ॥ పిమ్మట గండ్రగొడ్డలిధరించివచ్చెడు దైత్యశ్రేష్టుని బాణసమూహము చేతకొట్టి భూమిపైపడవేశెను (మూర్ఛజెందెను) ॥ ౧౬ ॥ భయంకర పరాక్రమవంతుడైన నిశుంభుడు భూమిపైపడిపోవడముతో నే తోబుట్టి వయిన (శుంభుడు) మిక్కిలి కోపవంతుడయి యంబికను చంపుటకు వెళ్ళెను ॥౧౭॥ శుంభుడు మిక్కిలిఔన్నత్యమయిన రథాధిరూఢుడయి - సమానరహితమైన యెనిమదిహస్తములచేతను - ధరించబడిన శ్రేష్టాయుధములతో సమస్త యాకాశమండలమును ప్రకాశించెను ॥౧౮॥ శుంభుడు వచ్చుటను చూచి దేవి శంఖముపూరించినింటి అల్లె

మూలమ్.

నైశ్య సైన్యానాం తేజోవధవిధాయినా - ఓం.........॥ ౨౦ ॥
ఓం.........తతస్సింహో మహానాదైస్త్యజితేభమహామదైః - పూర
యామాసగగనంగాం తథైవదిశోదశ - ఓం.........॥ ౨౧ ॥
ఓం.........తతః కాళీసముత్పత్యగగనం క్ష్మామతాడయత్ - కరా
భ్యాంతన్నినాదేన ప్రాక్స్వనాస్తే తిరోహితాః - ఓం.........॥ ౨౨ ॥
ఓం.........అట్టాట్టహాసమశివం శివదూతీచకారహ - తైశ్శబ్దైరసు
రాస్త్రేసుః శుంభః కోపం పరం యయౌ - ఓం.........॥ ౨౩ ॥
ఓం.........దురాత్మంస్తిష్ఠతిష్ఠేతివ్యాజహారాంబికాయదా - తదా
జయేత్యభిహితం దేవైరాకాశసంస్థితైః - ఓం.........॥ ౨౪ ॥
ఓం.........శుంభేనాగత్యయాశక్తిర్ముక్తాజ్వాలాఽతిభీషణా -
ఆయాంతీవహ్నికూటాభాసానిరస్తామహోల్కయా - ఓం.........॥ ౨౫ ॥
ఓం.........సింహనాదేనశుంభస్య వ్యాప్తం లోకత్రయాంతరం -
నిర్ఘాతనిస్స్వనోఘోరో జితవానవనీపతే - ఓం.........॥ ౨౬ ॥
ఓం......... శుంభముక్తాన్ఛరాన్దేవీ శుంభస్తత్ప్రహితాన్ఛరాన్ -
చిచ్ఛేదస్వశరైరుగ్రైః శతశోఽథసహస్రశః - ఓం.........॥ ౨౭ ॥

తాత్పర్యము.

ట్టాటినాదమును మిక్కిలి భరించశక్యముగానిదిగా చేసెను ॥ ౧౯ ॥ సమస్తరాక్షస సేనయొక్క తేజస్సును విహీనపరచెడు ఆ ఘంటానాదము చేత (దేవి) దిశలను నిండింపజేసెను ॥ ౨౦ ॥ పిమ్మట సింహము గజములమహామదమును పోగొట్టెడునాదముచేత భూమ్యంతరిక్షరాశులున్ను - దశదిశలున్ను నిండింపజేసెను ॥ ౨౧ ॥ పిమ్మట కాళియాకాశమున కెగిరిదుమికి భూమ్యాకాశములను హస్తములచేత కొట్టగా యాధ్వనిచేత పూర్వపు (శంఖజ్యా) ధ్వనులు వినబడకపోయెను ॥ ౨౨ ॥ శివదూతిశక్తి అమంగళకరమైన (అనగా శత్రువులను భయపెట్టెడు) కెట్టచనవ్వులు వేయగా నాశబ్దములచే రాక్షసులు నణకిరి - శుంభుడు మిక్కిలి కోపవంతుడయ్యెను ॥ ౨౩ ॥ హేదురాత్మ - వుండువుండుమని యంబికపలికినసమయమున - ఆకాశమండలముననున్న దేవతలు జయజయయని పలికిరి ॥ ౨౪ ॥ శుంభుడువచ్చి యతిభయంకరమైన జ్వాలలచేత - వెలిగెడుశక్తిని విడువనయగ్ని పుంజము కాంతితో సమముగానది వచ్చుచుండ యా దేవిమహోల్కా నామకశక్తి చేతదానిని - సంహరించెను శుంభుని కంఠగర్జనచే మూడులోకములను వ్యాపించి భయంకరమైన

మూలమ్.

ఓం.........తతః సాచణ్డికా క్రుద్ధా శూలేనాభిజఘానతం - సతదాభి హతో భూమౌ మూర్ఛితో నిపపాతహ - ఓం......... ॥ ౨౮ ॥

ఓం.........తతో నిశుంభః సంప్రాప్యచేతనామాత్తకార్ముకః - ఆజఘాన శరైర్దేవీం కాళీం కేసరిణంతథా - ఓం......... ॥ ౨౯ ॥

ఓం.........పునశ్చకృత్వా బాహూనామయుతం దనుజేశ్వరః - చక్రాయుధైశ్చదితిజశ్ఛాదయామాసచణ్డికాం-ఓం.........॥ ౩౦ ॥

ఓం.........తతో భగవతీ క్రుద్ధా దుర్గాదుర్గార్తినాశినీ - చిచ్ఛేదతానిచక్రాణి స్వశరైః సాయకాంశ్చతాన్ - ఓం......... ॥ ౩౧ ॥

ఓం.........తతో నిశుంభోవేగేనగదా మాదాయచణ్డికాం - అభ్యధావతవై హంతుం దైత్యసేనాసమావృతః - ఓం.........॥ ౩౨ ॥

ఓం.........తస్యాపతతఏవాశుగదాం చిచ్ఛేదచణ్డికా - ఖడ్గేనశితధారేణ సచశూలంసమాదదే - ఓం.........॥ ౩౩ ॥ఓం.........

శూలహస్తంసమాయాంతం నిశుంభమమరార్దనం - హృదివివ్యాధ

తాత్పర్యము.

ప్రతిధ్వనిప్రట్టి - హేరాజ - పిడుగుస్వనినికూడాజయించెను ॥౨౭॥ శుంభునిచే వేయబడినబాణములు దేవి యొక్క - యుగ్రబాణములచేత నున్న - దేవిచేవేయబడిన బాణములు శుంభుని యుగ్రబాణములచేత నున్న - పరస్పరము నూరువిధములుగా వేయువిధములుగా ఛేదించబడెను॥ పిమ్మట చండికకోపవంతురాలయి వానిని శూలముచేతపొడిచినంనున శుంభుడు దెబ్బదిని మూర్ఛపోయి భూమిపైబడెను ॥ ౨౮ ॥ నిశుంభుడు (మూర్ఛదేలి) తిరిగిచేతనముపొంది - ధనస్సునుధరించిబాణములచేత దేవినిన్ని - కాళికనున్న -సింహమునున్న -కొట్టెను॥ ౨౯॥ యింకను దితిజపుత్రుడయిన రాక్షసరాజు (మాయావిగనుక) పదివేల హస్తములను ధరించిపదివేలచక్రాయుధములతో చండికను - కప్పివేశెను ॥ ౩౦ ॥ పిమ్మట - దుస్సహమైన క్రమములనుపోగొట్టెడు దుర్గాదేవి కోపముచేసికొని తనబాణములచేత యాచక్రములనున్న - వానిబాణములనున్న ఛేదించెను ॥ ౩౧ ॥ ఆసమయమున నిశుంభుడు శీఘ్రముగా గదనుతీసుకొని రాక్షససేనతోకూడుకొని చండికను చంపుటకు యెదురుగ పరుగిడెను ॥ ౩౨ ॥ వాడు వేసినగద వచ్చుచుండ చండికా

మూలమ్.

శూలేన వేగావిద్ధేనచణ్డికా - ఓం......... ॥ ౩౪ ॥ ఓం.........
భిన్నస్య తస్యశూలేన హృదయాన్నిస్సృతో౽పరః - మహాబలో
మహావీర్య స్తిష్ఠేతిపురుషో వదన్ - ఓం......... ॥ ౩౫ ॥
ఓం.........తస్యనిష్క్రామతో దేవీప్రహస్య స్వనవత్తతః -
శిరశ్చిచ్ఛేద ఖడ్గేన తతో౽సావపతద్భువి - ఓం.........॥౩౬॥
ఓం.........తతః సింహశ్చఖాదోగ్రదంష్ట్రాక్షుణ్ణశిరోధరాన్ -
అసురాంస్తాం స్తథా కాళీశివదూతీతథాపరాన్ - ఓం.........
॥ ౩౭ ॥ ఓం.........కౌమారీశక్తినిర్భిన్నాః కేచిన్నే శుర్మహా
సురాః - బ్రహ్మాణీమంత్రపూతేన తోయేనాన్యేనిరాకృతాః -
ఓం.........॥౩౮॥ ఓం.........మాహేశ్వరీత్రిశూలేన భిన్నాః
పేతు స్తథాపరే - వారాహీతుండఘాతేన కేచిచ్చూర్ణీకృతాభువి
ఓం.........॥ ౩౯ ॥ ఓం.........ఖండంఖండంచచక్రేణ వైష్ణ
వ్యాదానవాకృతాః - వజ్రేణచైంద్రీహస్తాగ్రవిముక్తేనతథాపరే -

తాత్పర్యము.

దేవి తీక్ష్ణధారగల ఖడ్గముచేత శీఘ్రముగాదానిని ఛేదించెను - వాడు
(తిరిగి) శూలమును దీసికొనెను ॥౩౩॥ శూలపాణియైవచ్చెడు నిశుంభ
దైత్యుని చండికాదేవి (తన) శూలముచేత యతిశీఘ్రముగా హృదయ
మున పొడిచి (చంపెను) ॥ ౩౪ ॥ శూలముచేత హతుడైన
నిశుంభుని వక్షమునుండి మరి యొక పురుషుడు మహాబలశాలియు
పరాక్రమవంతుడును పుట్టి (దేవిని) వుండువుండని పలికెను ॥ ౩౫ ॥
వాడుపుట్టుటతోనే దేవినాదపూర్వకముగా నవ్వి - పిమ్మట ఖడ్గము
చేత (వాని) శిరస్సును ఖండించెను - వాడును భూమిపైపడెను ॥౩౬॥
పిమ్మట సింహము తీక్ష్ణదంతములచేత రాక్షసుల శిరస్సులు నమలు
చున్న - కాళీశివదూతీ శక్తులు - యితర రాక్షసులనున్న - తినిరి
॥ ౩౭ ॥ కొందరురాక్షసులు కౌమారీశక్త్యాయుధముచేకొట్టబడి
మృతులయిరి - బ్రహ్మాణీశక్తిమంత్రోదకముచే కొందరు (రాక్షసులు)
